అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 22-12-2023
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 351 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

గవర్నర్‌ను తక్షణమే వెనక్కి పిలవండి

రాష్ట్రపతికి కేరళ ముఖ్యమంత్రి లేఖ



తిరువనంతపురం : కేరళ గవర్నరు అరిఫ్ మహ్మద్ ఖాన్‌ను తక్షణమే వెనక్కి పిలవాలని (రీకాల్ చేయాలని) ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రపతికి గురువారం ఆయన లేఖ రాశారు. యూనివర్సిటీ సెనేట్‌లను సంఘీయులతో నింపేయడం, శాసనసభ ఆమోదించిన బిల్లులపై సంతకం చేయకుండా తొక్కిపట్టడం వంటి చర్యల ద్వారా గవర్నరు కేరళ పాలిట విలన్ మాదిరి వ్యవహరిస్తున్నారు. ఇది కేరళ ప్రభుత్వానికి-రాజ్ భవన్‌కు మధ్య ...13లో



విద్యుత్ విధ్వంసం

పదేండ్లలో నిర్మించింది ఒక్క ప్రాజెక్టే

- దానికీ అంచనాలు పెంచి ఆలస్యంగా పూర్తిచేశారు
- వడ్డీలు చెల్లించేందుకూ అప్పులు చేశారు
- క్రమశిక్షణ లేకుండా భవిష్యత్‌ను పణంగా పెట్టారు
- 'విద్యుత్ శాఖ శ్వేతపత్రం'పై చర్చను ప్రారంభిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పదేండ్లలో రాష్ట్రంలో విద్యుత్ విధ్వంసం జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంపై శ్వేత పత్రం విడుదల చేసి, లఘు చర్చను ప్రారంభించారు. ప్రజల నాణ్యమైన జీవన శైలిని విద్యుత్ సూచిస్తుందనీ, ఆర్థికంగా, నిర్వహణా పరంగా విద్యుత్ రంగం పరిపుష్టంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి టీఎస్ జెన్‌కోలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 4,365.26 మెగావాట్లు కాగా, రాష్ట్ర ఏర్పాటుకంటే ముందే తెలంగాణలో 2,960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన ప్రణాళికలు, పనులు అప్పటి తమ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఈ కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలే తరువాతి కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్తును అందించడంలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం రూపకల్పన సమయంలోనే తెలంగాణ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఇక్కడి స్థాపిత ఉత్పత్తి సామర్థ్యానికి అదనంగా 1,800 మెగావాట్ల విద్యుత్ వచ్చే విధంగా అప్పటి తమ ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు చట్టంలో రూపొందించిందని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం మొదలుపెట్టి పూర్తి చేసింది కేవలం 1,080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు మాత్రమేనని తెలిపారు, ఇది కూడా ...3లో

విద్యుత్ ఒప్పందాలపై

న్యాయవిచారణ

ఛత్తీస్‌గఢ్ ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్ల నిర్మాణాలపై...

- 24 గంటల కరెంటు సరఫరాపై అఖిలపక్షం
- కరెంట్ సెంటిమెంట్‌ను ఆర్థిక అవసరాలకు వాడుకున్నారు
- ప్రతిపక్షం కోరినందుకే విచారణ : అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి

గడచిన పదేండ్లలో విద్యుత్ వ్యవస్థల నిర్వహణలో జరిగిన అవకతవకలు, ఒప్పందాలు, ప్రభుత్వ పనితీరుపై న్యాయ విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రకటించారు. మూడు అంశాల ప్రాతిపదికగా ఈ విచారణ జరిపిస్తామన్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్ల నిర్మాణాలు, ఒప్పందాలపై విచారణ జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా తీరుతెన్నుల సమీక్ష కోసం అఖిలపక్షంతో నిజనిర్ధారణ కమిటీ నియమిస్తామన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ సభ్యులు, మాజీ విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ శాఖ 'శ్వేతపత్రం'పై మాట్లాడుతూ అప్పుల గురించే మాట్లాడుతున్నారనీ, కూడబెట్టిన ఆస్తుల గురించి ప్రస్తావించట్లేదనీ, తప్పులు జరిగినట్టు భావిస్తే న్యాయ విచారణ జరిపించాలని సవాలు చేశారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రతిపక్షం విజ్ఞప్తి మేరకే న్యాయవిచారణకు ఆదేశాలు ఇస్తున్నట్టు చెప్పారు.



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ రంగంలో చోటు చేసుకున్న అవకతవకలు రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయాలనే శ్వేతపత్రాన్ని విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కరెంట్ అనే సెంటిమెంట్‌ను ఆర్థిక అవసరాలకు గత ప్రభుత్వం వాడుకుందని విమర్శించా రు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో వేల కోట్ల అవినీతి ...3లో



విద్యుత్‌శాఖ అంతర్గత సామర్థ్యాన్ని పెంచుకోవాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రాష్ట్ర విద్యుత్ శాఖ తన అంతర్గత సామర్థ్యాన్ని పెంచుకుని మరింత పటిష్టంగా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సూచించారు. ఆ శాఖ రూ.81,516 కోట్ల అప్పుల్లో ఉందనీ, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ లోపాల వల్ల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయలేదంటూ శాసనసభలో ...13లో



అప్పు చేసి ఆస్తులు పెంచాం

న్యాయవిచారణకు సిద్ధం

అసెంబ్లీలో విద్యుత్‌శాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

వివరాలు 3లో..

అసెంబ్లీ నిరవధిక వాయిదా



ఈనెల 9న కొలువుదీరిన కొత్త సభ

ఆరురోజులపాటు కొనసాగింపు

26.33 గంటలపాటు సభా కార్యకలాపాలు

వివరాలు 6లో..

సంక్రాంతి తర్వాత ఓటాన్ అకౌంట్?

సంక్రాంతి తర్వాత (జనవరి మూడోవారంలో) రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ ప్రవేశ పెట్టే యోచనలో ఉన్నది. అందుకు సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలిసింది. పార్లమెంటు ఎన్నికలు ఏప్రిల్, మే నెలల్లో జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఫిబ్రవరి మొదటివారంలో ఓటాన్ అకౌంట్ ...13లో



బీడీ కార్మికుల బతుకుల్లో చీకటి నింపిన కేంద్రం

పరిశ్రమను కాపాడుకుందాం

- మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిద్దాం
- సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె. హేమలత

నవతెలంగాణ - ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల బతుకుల్లో చీకటి నింపిందని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత అన్నారు. ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జాతీయ వర్క్‌షాప్ గురువారం ఎ.కె.పద్మనాభం అధ్యక్షతన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ.. బీడీ కార్మికులను మరింత చైతన్యపరిచి పోరాటాలు చేయాలన్నారు. ఇప్పటికే మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో సంఘాన్ని విస్తరించామన్నారు. బీడీ ఉత్పత్తిలో దేశవ్యాప్తంగా మెజార్టీగా ఉన్న మహిళా ప్రాతినిధ్యాన్ని సంఘంలో పెంచాలని, వారి సమస్యలపై పోరాటాలు చెయ్యాలని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మొత్తంగా బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీ భారం వల్ల ఇప్పటికే చాలా పరిశ్రమలు మూతపడ్డాయని, ఇలాంటి విధానాలను తమ ఫెడరేషన్ వ్యతిరేకిస్తూ పోరాటాలకు ...13లో

బీజేపీని గద్దె దించాలి

కార్యాచరణలో వేగం పెంచాలి | కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చర్చ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీని గద్దె దించే కార్యాచరణలో వేగం పెంచాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షత వహించారు. ఖర్గే అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత ఈ సమావేశం జరగటం ఇది మూడోసారి. ఈ



సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా 2024 సార్వత్రిక ఎన్నికలపై చర్చ జరిగింది. బీజేపీని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై వ్యూహాలు ప్రతి వ్యూహాలపై చర్చించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, 2024 సార్వత్రిక ఎన్నికల ...13లో

నేడు వామపక్షాల నిరసనలు



జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ నుంచి ఎంపీలను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలపాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. వీటిలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గురువారం ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని ...13లో



ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

ప్రతిపక్షాల నిరసన ర్యాలీ

- మరో ముగ్గురిపై సస్పెన్షన్ వేటు
- సీఈసీ, ఈసీల నియామక బిల్లు ఆమోదం

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ పర్వం గురువారమూ కొనసాగింది. తాజాగా మరో ముగ్గురు ఎంపీలపై వేటు పడింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు దీపక్ బైజ్, డికె సురేశ్, నకుల్ నాథ్ పై స్పీకర్ ఓం బిర్లా వేటువేశారు. ఈ శీతాకాల సమావేశాల మొత్తానికి వీరిని సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. దీంతో పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఇప్పటి వరకూ లోక్‌సభ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎంపీల సంఖ్య 100కు చేరింది. అలాగే, ఉభయ సభల్లో కలిపి ఆ సంఖ్య 146గా ఉంది. మరోవైపు, లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. పలు బిల్లులకు ఆమోదం తెలిపిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కన్నా ఒకరోజు ముందుగానే లోక్‌సభ సమావేశాలను ముగించారు. తొలుత.. లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభం కాగానే.. పెద్ద సంఖ్యలో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడంపై ఈ ముగ్గురు ఎంపీలు నిరసన తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభలో ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వారి సస్పెన్షన్‌కు సంబంధించిన తీర్మానం చేయడంతో ఈ ముగ్గురు ఎంపీలపై వేటు పడింది.

ప్రతిపక్షాల నిరసన ర్యాలీ

ఈ మూకుమ్మడి సస్పెన్షన్లపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు నిరసన ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ భవనం నుంచి సెంట్రల్ ఢిల్లీలోని విజయ్ ...13లో

బియ్యం పిరమాయే...!



పెరిగిన ధరలతో సామాన్యులు విలవిల

మునుపెన్నడూ లేని విధంగా పెరిగిన బియ్యం ధరలతో సామాన్యులు కొనలేక పస్తులుండే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత సీజన్‌లో రైతులు ధాన్యం రెట్టింపుస్థాయిలో పండించినప్పటికీ బియ్యం ధరలు అమాంతం పెరగడంతో మార్కెట్‌లో సన్నబియ్యం కొనలేకపోతున్నారు. ఇక్కడ పండించిన ధాన్యాన్ని దళారులు అధిక ధరలకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు తరలించడంతోనే బియ్యం ధరలు ఆకాశానంటుతున్నాయి. కిలో రూ.45 నుంచి రూ.55 వరకు ఉండటంతో పూట తిండికి దూరం అవుతున్నామని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం రకం	గతేడాది(క్వింటాల్)	ప్రస్తుతం(క్వింటాల్)
బీపీటీ కొత్తవి	రూ.4వేలు	రూ.4600
బీపీటీ పాతవి	రూ.4600	రూ.5200
జైశ్రీరామ్ కొత్తవి	రూ.4400	రూ.4800
జైశ్రీరామ్ పాతవి	రూ.5600	రూ.6800
హెచ్ఎంటీ	రూ.4600	రూ.5600
బాస్మతి	రూ.9000	రూ.12000
సోనా మసూరి	రూ.5600	రూ.6200

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో ఈ సీజన్‌లో చిన్నతరహా ప్రాజెక్టులైన కాపురం చెరువు, బొగ్గులవాగు ప్రాజెక్టు, చెరువులు, కుంటలు, మానేరు పరీవాహక ప్రాంతాల్లో పైప్ లైన్లు, బోర్ బావులు తదితర వాటితో విస్తారంగా వరి సాగు చేశారు. సుమారు 6వేల ఎకరాల్లో సన్నరకం ధాన్యం సాగు చేశారు. దాదాపు 200 టన్నుల మేర దిగుబడి వస్తుందని అంచనా. కాగా రైతుల నుంచి ఇప్పటికి 50 టన్నుల ధాన్యాన్ని సేకరించినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇంకా పొలాలు కోతకు ఉన్నాయి. సన్నరకం ధాన్యం పండించడం కొంత తక్కువగా ఉన్నప్పటికీ గతంతో పోలిస్తే బియ్యం ధరలు మాత్రం పెరిగాయి. ఈ సీజన్‌లో మండలవ్యాప్తంగా 10 టన్నుల ...13లో



ప్రమాదకర స్థాయికి భారత్ అప్పులు..!

జీడీపీలో 100 శాతానికి దాటి : ఐఎంఎఫ్ హెచ్చరిక

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం చేస్తున్న ఇబ్బడిమబ్బడి అప్పులపై అంతర్జాతీయ ఎజెన్సీలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. భారత అప్పులు ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. మధ్యస్థ కాలానికి జీడీపీలో ప్రభుత్వ అప్పులు 100 శాతానికి మించొచ్చని హెచ్చరించింది. దీర్ఘకాల అప్పుల అధిక రిస్కులను ఎదుర్కోవడానికి భారత్‌కు ...13లో

రేపు గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శనివారం నాడు టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం జరుగనున్నది. దీనికి టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మాణిక్ రావ్‌ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీఏసీ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, ఫ్రంటల్ అధ్యక్షులు పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ప్రకాశం హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గం జరుగనున్నది.

నేడు ఇందిరాపార్కు వద్ద ఇండియా కూటమి ధర్నా:

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్

పార్లమెంట్‌లో పొంగబాంబు ఘటనపై ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్టు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఆ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ధర్నా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ తీరుపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఇండియా కూటమి ఎంపీలను లోక్‌సభ, రాజ్యసభల నుంచి సస్పెండ్ చేయడం దారుణమని పేర్కొన్నారు.

దామోదరకు శుభాకాంక్షలు

- తెలంగాణ డయాగ్నస్టిక్స్ డాక్టర్స్ అసోసియేషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు తెలంగాణ డయాగ్నస్టిక్స్ డాక్టర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షు లు డాక్టర్ అర్జున్ రాజ్, కార్య దర్శి డాక్టర్ ఆర్.మాధవి, కోశాధికారి డాక్టర్ ఎస్. సంజీవ కుమార్ తదిత రులు మంత్రిని కలిసి అభినం దనలు తెలిపారు. ఈ సంద ర్భంగా తక్కువ మంది సిబ్బందితో టీ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా వారు అంది స్తున్న సేవలను మంత్రికి వివరిం చారు. ప్రభుత్వానికి తమ సహకారం ఉంటు ందనీ, తమ సేవలను మరింత మెరుగ్గా వాడుకు నేందుకు అవసరమైన సూచనలివ్వాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పల్లవి ప్రశాంత్‌కు రిమాండ్

బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

బిగ్ బాస్ సీజన్ 7 విజేత పల్లవి ప్రశాంత్, అతని సోద రుడు మహావీర్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. బిగ్ బాస్ కార్య క్రమం ఫైనల్ అనంతరం అన్నపూర్ణ స్టూడియో వద్ద జరిగిన విధ్వంసం కేసులో వారిద్దరి తోపాటు పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిని నాంపల్లి కోర్టులో హాజ రుపర్చగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దాంతో జూబ్లీ హిల్స్ పోలీసులు వారిని చంచ ల్‌గూడ జైలుకు తరలిం చారు. న్యాయమూర్తి తీర్పును శుక్రవారానికి వాయిదా వేశారు.

మళ్లీ కరోనా...

- తాజాగా ఆరు కేసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరోనా మహమ్మారి అంతా కనుమరుగైందనుకుని ఊపిరి పీల్చుకున్న ఇన్నాళ్లకు మళ్లీ కేసులు వెలుగు చూస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలో ఆరుగురిలో కోవిడ్-19 ఉన్నట్టు ఫలితాల్లో వెల్లడైంది.

ఈ మేరకు గురు వారం రాష్ట్ర ప్రజారోగ్య సంచా లకులు డాక్టర్ రవీంద్ర నాయక్ మీడియా బులెటిన్ వెల్లడిం చారు ఇప్పటికే రాష్ట్రంలో కరోనా నుంచి ఒకరు కోలుకోగా 19 మంది ఐసోలేషన్‌లో ఉన్నారు. గురువారం 925 టెస్టులు

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/1981/2017 28-11-2023

Canara Bank (E-Syndicate Bank)
Versus
Mr. Gundla Srinivas And Another

To
(CD 1) **Mr. Gundla Srinivas S/o Mahankali**, Residing at3-1-74/21, Street No.5, Ramashankar Nagar, Ramanthapur, Hyderabad - 500 013
(CD 2) **Mr. K. Srinivas S/o Venkata Swamy,** Residing at 2-2-1164/8/11, Tilaknagar, New Nallakunta, Hyderabad-500 044

This is to notify that as per the Recovery Certificate Issued in pursuance of orders passed by the Presiding Officer, Debts RecoveryTribunal, Hyderabad (DRT 2) in **OA/345/2017** an amount of **Rs.29,95,286.00 (Rupees Twenty Nine Lakhs Ninety Five Thousand Two hundred Eighty Six only)** along with pendentellite and future interest @14% simple Interest Yearly w.e.f. 28-06-2017 till realization and costs of Rs 0 (only) has become due against you (Jointly and severally/Fully/Limited)

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **09-01-2024** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
   (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes that all other proceedings taken for recovering the amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 28-11-2023
Sd/-Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

यूनियन बैंक Union Bank of India
యుఎమ్ఎఫ్‌బి బ్రాంచి, హైదరాబాద్ (పూర్వం ఎస్ఎస్ఐ ఫైనాన్స్ బ్రాంచ్) 53/3ఆర్‌టి, పోలీస్ స్టేషన్ దగ్గర, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038.

స్వాధీనత ప్రకటన రూలు 8(1) షెడ్యూలు 6 (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకెండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యుఎమ్ఎఫ్‌బి హైదరాబాద్/ యస్‌యస్ఐ ఫైనాన్స్ బ్రాంచి, 53/3ఆర్‌టి, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ శ్రీనివాస్ సత్యనారాయణ ఉరఫ్ యు. శ్రీనివాస్** గార్లను బకాయి సొమ్ము **రూ.31,67,711.22 పై॥ (అక్షరాల ముప్పైఒక్క లక్షల అరవైఏడు వేల ఏడు వందల పదకొండు రూపాయలు మరియు ఇరవైరెండు పైసలు మాత్రము)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.09-10-2023న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.09-12-2023న** స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **31,67,711.22 పై॥ (అక్షరాల ముప్పైఒక్క లక్షల అరవైఏడు వేల ఏడు వందల పదకొండు రూపాయలు మరియు ఇరవైరెండు పైసలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యుఎమ్ఎఫ్‌బి హైదరాబాద్/ యస్‌యస్ఐ ఫైనాన్స్ బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

తెలంగాణ-500072, హైదరాబాద్, కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్-6, హెచ్ఐజి సర్వే నెం. 1009, ప్లాట్ నెం.153 లో మౌనిక రెసిడెన్సీ, 1వ అంతస్థు లోని ఫ్లాట్ నెం.102 సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము; **దక్షిణం :** శూన్యాకాశము; **తూర్పు :** శూన్యాకాశము; పడమర : వరండా.

స్థలం : హైదరాబాద్ సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది : 09-12-2023 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యుఎమ్ఎఫ్‌బి హైదరాబాద్/ యస్‌యస్ఐ ఫైనాన్స్ బ్రాంచి, హైదరాబాద్.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
ఖైరతాబాద్ బ్రాంచ్ గ్రౌండ్ ఫ్లోర్, పిటిఐ బిల్డింగ్, ఏసి గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్:040-2332 3923, 2332 3924.

బంగారం వేలం ప్రకటన

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న గోల్డ్ లోన్ ఋణగ్రహీతలు, వారి యొక్క చట్టబద్ధమైన వారసులు, వ్యక్తులు మరియు **బంగారు నగలు /ఆభరణాలు/బంగారు నాణెముల** యొక్క వాణిజ్యంలో ఉన్నవారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బకాయిలను తిరిగి చెల్లించుమని కోరుతూ రిమైండర్లు/నోటీసులను బ్యాంక్ ద్వారా పంపినప్పటికీ, దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయిలను తిరిగి చెల్లించలేదు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఒకవేళ వారు వారి యొక్క గోల్డ్ లోన్ ఖాతాలో బకాయి ఉన్న మొత్తాన్ని **05-01-2024 తేదీన మధ్యాహ్నం గం.3-30** లోపు డిపాజిట్ చేయకపోయినట్లయితే (ప్రస్తుతానికి గడించిన వడ్డీ మరియు అన్ని రకాల కాస్ట్/ వ్యయాలను కలుపుకొని) వారి యొక్క తనఖాపెట్టిన **బంగారు నగలు /ఆభరణాలు/బంగారు నాణెములను** బ్యాంక్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడును. [illegible]

లోన్ నెంబర్	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	బంగారం మొత్తం బరువు	వేలం అంచనా మొత్తం
860977610000314	శ్రీ ఎస్.సైదులు, ఇంటి నెం.8-3-169/60/1378/8/ ఎ80, యూసుఫ్‌గూడ, ఎస్‌పిఆర్ హిల్స్, హైదరాబాద్-500045.	80.40 గ్రాములు	Rs.310000/-
860977610000106	శ్రీ కౌసల్య కౌషిక్, టిఎస్ఆర్ శకుంతల, వి-3 బ్లాక్, ఫ్లాట్ నెం.112, ఎల్‌బి నగర్, హైదరాబాద్.	15.50 గ్రాములు	Rs..60000/-

వేలం తేది: 05-01-2024, గం.3-30కు బ్రాంచ్ వద్ద నిర్వహించబడును, బ్రాంచ్ చిరునామా: ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500015.

తేది:21-12-2023 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా,
ప్రదేశం: హైదరాబాద్ ఖైరతాబాద్ బ్రాంచ్

IndiaShelter **ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** **డిమాండ్ నోటీసు**

రిజిస్టర్డ్ కార్యాలయం: 6వ అంతస్తు, ప్లాట్ నెం.15, సెక్టార్-44, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా,గుర్గావ్, హర్యానా-122002.
బ్రాంచ్ కార్యాలయం: 7-1-618/ఏటీసీ/110, మొదటి అంతస్తు, ఆదిత్య ట్రేడ్ సెంటర్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) ప్రకారం ప్రకటన [illegible]

ఋణగ్రహీత/లు/ హామీదారుడు/చట్టబద్ధమైన వారసుడు/ చట్టబద్ధమైన ప్రతినిధి పేరు, లోన్ అకౌంట్ నెంబర్	ఎన్‌పిఎ తేదీ/ డిమాండ్ నోటీసు	మొత్తం	సెక్యూర్డ్ అస్తి/స్తుల యొక్క వివరాలు (స్థిరాస్తులు)
బొమ్మిడి రాజ్యలక్ష్మి & బొమ్మిడి పవన్ కుమార్ లోన్ అకౌంట్ నెంబర్ HLHYCHLONS000005033339	10 నవంబర్,2023 & 17, నవంబర్,2023	రూ.18,38,588/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) తేది:19-11-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం, తేది:20-11-2023 నుంచి వడ్డీ మరియు ఇతర చార్జీలు మరియు కాస్ట్ కలుపుకొని బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి చెల్లించవలెను.	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.6-382/3, మాణిక్య నగర్, కుతుబుల్లాపూర్ గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం మరియు జిహెచ్ఎంసి సర్కిల్, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి. హద్దులు: తూర్పు: పొరుగువారి నివాసం నెం.6-382/2, పడమర: పొరుగువారి ఇంటి నెం.6-382/1, ఉత్తరం: 15' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం.6-378/2.
కొక్కుడ స్వాతి ప్రియా& కొక్కుడ సుందర్ మూర్తి లోన్ అకౌంట్ నెంబర్ HLHYCHLONS000005040995	10 నవంబర్,2023 & 17, నవంబర్,2023	రూ.22,69,191/- (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఒక వంద తొంభై ఒకటి మాత్రమే) తేది:19-11-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం, తేది:20-11-2023 నుంచి వడ్డీ మరియు ఇతర చార్జీలు మరియు కాస్ట్ కలుపుకొని బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి చెల్లించవలెను.	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.6-110/బి, ప్లాట్ నెం.110/ పార్ట్, ఉత్తర భాగం, సర్వే నెం.337, అత్వెల్లి గ్రామం, మేడ్చల్ మండలం& మున్సిపాలిటీ, మేడ్చల్-మల్కాజ్‌గిరి (జిల్లా), హైదరాబాద్, తెలంగాణ. హద్దులు:తూర్పు: ప్లాట్ నెం.105, పడమర:20' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.109, దక్షిణం: ప్లాట్ నెం.110పార్ట్.
రాసుల వెంకటేశ్ & అసుల వెంకటేష్ లోన్ అకౌంట్ నెంబర్ HLHYCHLONS000005045305	10 నవంబర్,2023 & 17, నవంబర్,2023	రూ.9,88,679/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) తేది:19-11-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం, తేది:20-11-2023 నుంచి వడ్డీ మరియు ఇతర చార్జీలు మరియు కాస్ట్ కలుపుకొని బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి చెల్లించవలెను.	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.3-8, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామం& గ్రామపంచాయతీ,శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-500078, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హద్దులు: ఉత్తరం: బండారి మల్లయ్య యొక్క ఇంటి నెం.2-123, దక్షిణం: బండారి పీక్షపతి యొక్క ఇంటి నెం.3-1, తూర్పు:10' వెడల్పు రోడ్డు, పడమర: బండారి రవి యొక్క ఇంటి నెం.జడ్-122.
కె.మహాలక్ష్మి& జ్ఞాన శేఖర్ కె లోన్ అకౌంట్ నెంబర్ LA11CLLONS000005024918	10 నవంబర్,2023 & 17, నవంబర్,2023	రూ.12,58,761/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల అరవై ఒకటి మాత్రమే) తేది:19-11-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం, తేది:20-11-2023 నుంచి వడ్డీ మరియు ఇతర చార్జీలు మరియు కాస్ట్ కలుపుకొని బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి చెల్లించవలెను.	ఆస్తికి సంబంధించి సర్వే నెం.100/3సి డోర్ నెం.6-135, కొత్తపల్లి మిట్టాస్,ఆర్ పురం మండలం, చిత్తూరు, తిరుపతి, ఆంధ్రప్రదేశ్,హద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: జీవరత్నం యొక్క ఖాళీ స్థలం, తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: తిరుపతి-రేణిగుంటపేట్ రోడ్డు.
జానమ్మ దోరేపల్లి& ఆంజనేయులు దోరేపల్లి లోన్ అకౌంట్ నెంబర్ LAHYVLLONS000005066291	10 నవంబర్, 2023 & 17, నవంబర్,2023	రూ.9,53,631/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒకటి మాత్రమే) తేది:19-11-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం, తేది:20-11-2023 నుంచి వడ్డీ మరియు ఇతర చార్జీలు మరియు కాస్ట్ కలుపుకొని బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి చెల్లించవలెను.	ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ నివాసం యొక్క నెం.3-112, విస్తీర్ణం 237.00 చ.గ. లేదా 198.16చ.మీ. కదనపర్తి గ్రామం& మండలం, నల్లగొండ జిల్లా, హద్దులు: తూర్పు:20'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎరుకల ముత్యాలమ్మ యొక్క వ్యవసాయ స్థలం, తూర్పు: కెనాల్, పడమర:10'-00 రోడ్డు.
సి మంజుల& దేవేంద్ర బాబు కె లోన్ అకౌంట్ నెంబర్ HL11CHLONS000005038272	10 నవంబర్, 2023 & 17, నవంబర్,2023	రూ.10,27,066/- (పది లక్షల ఇరవై ఏడు వేల అరవై ఆరు రూపాయలు మాత్రమే) తేది:19-11-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం, తేది:20-11-2023 నుంచి వడ్డీ మరియు ఇతర చార్జీలు మరియు కాస్ట్ కలుపుకొని బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి చెల్లించవలెను.	ఆస్తికి సంబంధించి సర్వే నెం.64-13, డోర్ నెం.35/ 5-32, వెర్నోపల్లి విలేజ్ అవుట్స్, పుత్తూరు మండలం& మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. హద్దులు: తూర్పు: సుధాకర్ యొక్క స్థలం, పడమర: వెర్నోపల్లికి వెళ్లే రోడ్డు, ఉత్తరం: మట్టయ్య యొక్క స్థలం, దక్షిణం: ఉమా శంకర్‌కు చెందిన సైట్.

తేది:22-12-2023, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

[illegible]

వేలం కొరకు ఉంచబడిన సెక్యూర్డు అసెట్ వివరాలు:

క్ర. సం	రుణ ఖాతా నెంబరు/సెల్లింగ్ ఇన్‌స్టిట్యూట్	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	ట్రస్టు పేరు	బ్యాంకు & బ్రాంచి పేరు, ఖాతా నెంబరు ఐఎఫ్ఎస్‌సి కోడ్	20-12-2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) (రూ.లలో)	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
1	AHA00702N మరియు AHA00703N. ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్	1) మెసర్స్ ఆర్ ఆర్ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత), ప్రతినిధిమైన దీని మేనేజింగ్ పార్టనర్ 2) శ్రీ.జగన్ మోహన్‌రెడ్డి బైరి (సహ- రుణగ్రహీత/ తాకట్టుదారు) తండ్రి లేట్ శ్రీ.బాలయ్య, 3) శ్రీమతి బి.రాధిక రెడ్డి (సహ-రుణగ్రహీత), భర్త శ్రీ.జగన్ మోహన్‌రెడ్డి బైరి, 4) శ్రీమతి బైరి స్వయంప్రభ (సహ-రుణ గ్రహీత) తండ్రి అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి.	EARC TRUST SC 414	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నారిమన్ పాయింట్ 000405123391; ICIC0000004	రూ.3,72,29,536.10/- (రూపాయలు మూడుకోట్ల డెబ్బైరెండు లక్షల ఇరవైతొమ్మిదివేల ఐదువందల ముప్పైఆరు& పది పైసలు మాత్రమే)	రూ. 4,03,00,000/- (రూపాయలు నాలుగుకోట్ల మూడు లక్షలు మాత్రమే)	రూ. 40,30,000/- (రూపాయలు నలభై లక్షల ముప్పైవేలు మాత్రమే)	రూ.31 జనవరి, 2024 ఉ.10.30 గం.ల నుండి ఉ.11.30 గం.లవరకు	భౌతికంగా

సెక్యూర్డు అసెట్ వివరాలు (ఆస్తి యొక్క షెడ్యూలు): రాందాస్ నగర్ కాలనీ, కుల్సుంపుర, లాంగర్‌హౌస్, హైదరాబాద్, అం.ప్ర వద్దగల 530.33చ.గ.లు లేదా 443.35చ.మీ.ల విస్తీర్ణపు (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు కలిగియున్న) మున్సిపల్ నెం.13-6-828/బి/ఎ/1 కలిగిన ఇంటి ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: రమేష్ గౌడ్ స్థలం & రోడ్డు, దక్షిణం: శ్రీ.జగన్ మోహన్ రెడ్డికు చెందిన ఆస్తి, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: పొరుగువారి ఆస్తి.

వేలం ప్రక్రియకు సంబంధించి ముఖ్యమైన సమాచారం:

1	ముంబయి వద్ద చెల్లుబాటగునట్లు పై పేర్కొన్న ట్రస్టు పేరున అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) తీయవలెను.	
2	ధరావత్తు దాఖలు చేయుటకు చివరి తేది	వేలం తేదికి 1 రోజు ముందు అందవలెను
3	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	సంప్రదించాల్సిన వ్యక్తుల ఫోన్ నెం.లు	టోల్ ఫ్రీ నెంబరు: 1800 266 6540
6	ఆస్తి పరిశీల తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును చూడండి.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 20-12-2023 ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున (ట్రస్టీ ఆఫ్ ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 414)

Edelweiss Asset Reconstruction

pnb Housing Finance Limited Ghar Ki Baat
అనుబంధం-4-ఏ ఇ-వేలం ద్వారా స్థిరాస్తి/స్తుల యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజోతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద [illegible]
రిజిస్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంత్రిక్ష భవన్, 22, కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూ ఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

[illegible]

రుణం నెం.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
HOU/HYDK/0918/583104	[illegible]	[illegible]	భౌతికంగా	[illegible]	Rs. 15,50,000/-	Rs. 1,55,000/-	[illegible]	Rs. 10,000/-	[illegible]	[illegible]	నిల్/ తెలియదు

[illegible] www.pnbhousing.com [illegible] auction@pnbhousing.com

తేది:21-12-2023, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గ్రీహమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
ఇ-వేలం-విక్రయం ప్రకటన [illegible]

[illegible] www.grihumhousing.com [illegible]

క్ర. సం.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ఆస్తి యొక్క వివరాలు (డి)	రిజర్వు ధర (ఇ)	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	HM/0026/H/17/100210	[illegible]	[illegible]	భౌతికంగా	[illegible]	రూ.23,88,750/-	రూ.2,38,875/-	22-01-2024	రూ. 10,000/-	16-01-2024	23-01-2024	నిల్

[illegible] support@bankeauctions.com [illegible] delhi@c1india.com [illegible] https://www.bankeauctions.com [illegible] rahul.r1@poonawallahousing.com [illegible] https://www.bankeauctions.com, www.grihumhousing.com [illegible]

తేది:22-12-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/-, అధీకృత అధికారి, గ్రీహమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, హైదరాబాద్ సర్కిల్
తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్& ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
జిల్లా హాస్పిటల్ ప్రెమిసెస్, కింగ్ కోఠి, హైదరాబాద్-500 001. ఫోన్: 040-35174292

షార్ట్ టెండర్ నోటీసు నెం.17/ఎస్ఇ/టిఎస్ఎంఎస్ఐడిసి/హెచ్‌వైడి సర్కిల్/2023-24/ తేది:21-12-2023

దిగువ పేర్కొన్న పని నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నాం. హైదరాబాద్‌లోని బండ్లగూడలోని ఎక్సైజ్ అకాడమీలోని స్టాఫ్ నర్స్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహణ నిమిత్తం సౌండ్ సిస్టమ్ మరియు ఎలక్ట్రిఫికేషన్ పనులను, సీటింగ్ ఏర్పాట్లు మరియు ఫైబ్ ప్యానల్ సీలింగ్, భద్రతా ఏర్పాట్లు, మెష్ జెల్లితో పాటుగా బారికేడింగ్ నిర్వహణ నిమిత్తం టెండర్లు కోరబడుతున్నవి. ఇతర పూర్తి వివరాల కోసం దయచేసి www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

సం/-
DIPR. R.O.No. 8878-PP/CL/ADVT/1/2023-24, Dt. 21-12-2023 సూపరింటెండింగ్ ఇంజనీర్

తెలంగాణ ప్రభుత్వం
మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ

ప్రకటన

లేఖ నెం.2635/ఐసిపిఎస్/2002, తేది.11.12.2022

జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు & వయోవృద్ధుల శాఖ, న్యూ కలెక్టరేట్ ప్రిమైసెస్, అంతైపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల జిల్లా శిశు సంరక్షణ యూనిట్ కస్టడీలో పిల్లలు ఉన్నారు.



కీర్తన, వెంకట నాగేంద్రమ్మ, మేఘన, మైథిలి, నిత్య, మాలతి

నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు పై పేర్కొన్న పిల్లల క్లెయింకు రుజువులతో బయోలాజికల్ తల్లిదండ్రులు క్రింది సంతకందారుని సంప్రదించాలి, విఫలంమైతే పిల్లలను అనాధ పిల్లలుగా ప్రకటించబడతారు మరియు ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన నియమాల ప్రకారం దత్తతకు ఇవ్వబడుదురు.

సం/- జిల్లా సంక్షేమ అధికారి,
మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

DIPR. R.O.No. 2306-DP/CL/ADVT/1/2023-24, Dt.21-12-2023

यूनियन बैंक Union Bank of India
స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ 3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్-500095. టెలి నెం: 040-24683310

అమ్మకం గురించిన రుణగ్రహీతకు తెలియజేయు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6))

[illegible]

స్థిరాస్తి యొక్క వివరాలు

శ్రీ.వి రవి కుమార్ మరియు శ్రీమతి వి.సీలిమాకు చెందిన ఎస్ ఎస్ ఆర్ చాంబర్స్, సైదాబాద్, హైదరాబాద్ వద్దగల మున్సిపల్ నెం.6-1-82 & 6-1-83గల ఆవరణ యొక్క659చ.అ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 100చ.అ.ల విడదీయలేని స్థల భాగంతో సహా ఉమ్మడి ఏరియాతోకలిపి 6000చ.అ.ల నిర్మితమైన ఏరియాతో అసంపూర్తి (రూఫ్ లెవెల్ వరకు) పూర్తి ఐదవ అంతస్తు మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.

తేది: 13-12-2023 అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

COASTAL PROJECTS LIMITED
CIN: U452030R1995PLC003982

Invitation for Expression of Interest towards sale of Coastal Projects Limited as a Going Concern under Liquidation / Sale of set of assets collectively

Corporate Office Address:
Plot No. 305-B, Road No. 78, Film Nagar, Jubilee Hills, Hyderabad 500033

Further to the directions of Hon'ble NCLT, Cuttack towards sale of Coastal Projects Limited as a going concern / Sale of set of assets collectively under Liquidation through E-Auction Process, I, as the Liquidator, hereby invite Expression of Interest (EOI) from interested parties under Regulation 32 of the Liquidation Process Regulations, IBC, 2016.

E-Auction process will be conducted strictly on **"AS IS WHERE IS", "AS IS WHAT IS"** and **"WHATEVER THERE IS BASIS"** without any recourse to CPL or Liquidator/Stakeholders of CPL.

Interested parties can send an email to liquidator.cpl@in.ey.com for further details regarding eligibility criteria, process memorandum & estimated timelines. The last date for submission of EOI is January 09, 2023 (Tuesday).

The Liquidator may in his absolute discretion, but without being under any obligation to do so, update or amend the eligibility criteria, process memorandum and estimated timelines.

Sd/-
Ravi Sankar Devarakonda
Liquidator
Place: Hyderabad IP Registration No. IBBI/IPA-001/IP-P00095/2017-2018/10195
Date: December 22, 2023 (AFA is valid upto 09.08.2024)

यूनियन बैंक Union Bank of India
కృష్ణా నగర్ బ్రాంచి ప్లాట్ నెం.145, ఫేజ్-2, కమలపూరి కాలని, క్రిష్ణ నగర్, హైదరాబాద్-500073

రూల్ 8(6) ప్రకారం స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తుల విక్రయానికి 30 రోజుల నోటీసు ది సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002

[illegible]

స్థలం : హైదరాబాద్ అధీకృత అధికారి
తేది : 20.12.2023 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యుత్ ఒప్పందాలపై న్యాయవిచారణ

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన విద్యుత్ ఒప్పందం పూర్తి లోపభూయిష్టంగా ఉందని తాము గతంలో చెప్తే, అప్పటి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అన్నారు. ఇప్పుడు దీనివల్ల వేలకోట్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదని చెప్పారు. "ఈ ఒప్పందంతో ప్రభుత్వంపై రూ.1362.42 కోట్ల భారం పడింది. కేంద్రం తక్కువ ధరకు విద్యుత్ ఇస్తున్నా, ఎలాంటి టెండర్లు లేకుండా అధిక ధరకు ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లకు 2014 నవంబరు 3న ఒప్పందం చేసు కున్నారు" అని తెలిపారు. ఈ ఒప్పంద ంపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ)లోనూ వాదనలు వినిపించామని గుర్తుచేశారు. ఆనాడు అసెంబ్లీలో దీనిపై ప్రశ్నించిన తమను మార్షల్స్‌తో బయటకు గెంటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో పని చేసిన తెలంగాణ విద్యుత్ జేఏసీ నిపుణుడు ఛత్తీస్ గఢ్ ఒప్పందం రాష్ట్రానికి ఆర్థికంగా భారమనీ నిజాలు చెప్పి, దీనిపై నివేదిక ఇవ్వడంతో పాటు ఈఆర్సీలో వాదనలు వినిపించారని గుర్తుచేశారు. ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన సదరు అధికారికి స్వరాష్ట్రంలో ప్రమోషన్ ఇవ్వకపోగా మారుమూల ప్రాంతానికి డిమోషన్‌తో బదిలీ చేశారని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోళ్లలో జరిగిన కుంభకోణం, నిర్లక్ష్యంపై కేసులు నడుస్తున్నాయనీ, ఫిక్స్‌డ్, వేరియబుల్ చార్జీలకు సంబంధించి ఛత్తీస్‌గఢ్ ఈఆర్సీలో కేసు నడుస్తున్నదని తెలిపారు. న్యాయ విచారణలో గత ప్రభుత్వ ఉద్దేశ్యాలు ఏమిటో వెల్లడవుతాయని అన్నారు.



ఇండియా బుల్స్ కోసం భద్రాద్రి నిర్మాణం

భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలోనూ వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 1080 మెగావాట్ల భద్రాద్రి ప్రాజెక్టును రెండేండ్లలో నిర్మాణం చేస్తామని చెప్పి, ఒక్క మెగావాట్‌కు రూ.6.75 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి, రిపోర్టులు ఇచ్చారని వివరించారు. అధునాతన సాంకేతిక టెక్నాలజీని కాదని, నిబంధనలకు విరుద్ధంగా కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీని వినియోగించారని చెప్పారు. దీని నిర్మాణం పూర్తి కావడానికి ఏడేండ్లు పట్టిందనీ, ఒక్క మెగావాట్ వ్యయం రూ.9.74 కోట్లకు పెరిగిందని తెలిపారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో కేటీపీఎస్ యూనిట్‌ను 48 నెలల్లో ఒక్క మెగావాట్ వ్యయం రూ.8.02 కోట్లతో నిర్మించినప్పుడు, భద్రాద్రి వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. కేవలం గుజరాత్‌కు చెందిన ఇండియా బుల్స్ కంపెనీకి లాభం చేకూర్చి, కమిషన్లు దండుకోవడం కోసం రాష్ట్రాన్ని ముంచేశారని విమర్శించారు.

యాదాద్రి అంతే...

నాలుగు వేల మెగావాట్ల వ్యవస్థాపక సామర్థ్యం కల్గిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని 24 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పి, 8 ఏండ్లయినా పూర్తి చేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అంటూ బీహెచ్ఈఎల్‌కు 2015 జూన్ 1వ తేదీ నామినేషన్‌పై కేటాయించారన్నారు. అదే బీహెచ్ఈఎల్ సంస్థ జార్ఖండ్‌లో కాంపిటీటివ్ బిడ్డింగ్‌లో 18శాతం తక్కువకు కోట్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఇక్కడ కూడా ఒక్క మెగావాట్‌కు రూ.6.27 కోట్ల వ్యయం అవుతుందని రిపోర్టులో పేర్కొన్నారనీ, కానీ ఇప్పటికే దీని నిర్మాణ వ్యయం ఒక్క మెగావాట్‌కు రూ.9 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. అదే సమయంలో ఎన్‌టీపీసీ రామగుండంలో నూతన టెక్నాలజీతో నిర్మించిన తొలి దశ పవర్ ప్లాంట్ మెగావాట్‌కు రూ.7.63 కోట్లకే పూర్తయ్యిందని చెప్పారు. దీనిపైనా న్యాయవిచారణ జరిపిస్తామన్నారు.

సోలార్ అంతా ప్రయివేటుకే...

పవర్ ప్లాంట్‌ల స్థాపిత సామర్థ్యం పెంచామని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ నేతలు వారి హయాంలో కట్టింది కేవలం ఒకే ప్రాజెక్ట్ అనీ, అదికూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూపకల్పన చేసిందే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సోలార్ విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 74 మెగావాట్ల నుంచి 5,600 మెగావాట్లకు పెంచామని చెప్తున్నారనీ, దీనిలో ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసింది కేవలం ఒక్క మెగావాట్ మాత్రమే అని ఆయన వివరించారు. మిగిలిన సోలార్ ప్లాంట్లన్నీ ప్రయివేటు రంగంలో వచ్చినవేనని చెప్పారు.

24గంటల విద్యుత్‌పై అఖిల పక్షం


వ్యవసాయానికి 24గంటల కరెంట్ సరఫరాపై అఖిలపక్షంతో నిజనిర్ధారణ కమిటీ వేద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరెంటు సరఫరా చేయలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ప్రతిపక్ష సభ్యులు దబాయింపుగా మాట్లాడుతున్నారనీ, సబ్‌స్టేషన్లలో ఉండాల్సిన లాగ్ బుక్‌లు హైదరాబాద్‌కు ఎందుకు తెప్పించారని అడిగారు. వ్యవసాయానికి అవసరమయ్యే త్రీ ఫేజ్ కరెంట్ ఇవ్వకుండా సింగిల్ ఫేజ్ ఇచ్చి 24గంటలు ఇచ్చామని చెప్పుకున్నారని విమర్శించారు. అఖిలపక్షం నిజనిర్ధారణ కమిటీలో మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిని కూడా సభ్యునిగా నియమిస్తామన్నారు.

విద్యుత్ విధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి కావడానికి సుదీర్ఘ కాలం పట్టిందనీ, ప్రమాణాలకు విరుద్ధంగా సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించడంతో పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని వివరించారు. బొగ్గు గనులకు అత్యంత దూరంగా నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూపకల్పన చేసిందనీ, ఈ ప్రాజెక్టు వ్యయంలో కేవలం బొగ్గు సరఫరా కోసం అదనపు ఖర్చే సంవత్సరానికి రూ 800 కోట్లు అవుతుందని తెలిపారు.

ప్రాజెక్టు జీవితకాలం 30 ఏండ్లు అనుకుంటే, ఈ వ్యయం మరింత భారీగా ఉండబోతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకర స్థితిలో ఆందోళనకరంగా ఉందన్నారు. డిస్కంలు రూ 62,461 కోట్ల నష్టాల్లోకి వెళ్లాయనీ, 2023 అక్టోబర్ 31 విద్యుత్ సంస్థల మొత్తం అప్పు రూ.81,516 కోట్లకు చేరిందని వివరించారు. వీటిలో రూ. 30,406 కోట్లు కరెంటు సరఫరా చేసిన జనరేటర్లకు బకాయిలు చెల్లించడం కోసం తీసుకున్న రోజువారీ నిర్వహణ మూలధన రుణం అనీ, ఇవి కాకుండా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు ఇంకా చెల్లించాల్సి ఉందని విశ్లేషించారు. విద్యుత్ కొనుగోళ్లలో డిస్కంలు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవడానికి ముఖ్య కారణం ప్రభుత్వ శాఖలు ఏండ్ల తరబడి కరెంటు బిల్లులు చెల్లించకపోవడం కూడా ఓ కారణమని అన్నారు. ప్రభుత్వ శాఖల కరెంటు బిల్లుల బకాయిలు రూ. 28,842 కోట్లు ఉన్నాయన్నారు.



వీటిలో ఒక్క సాగునీటి శాఖ చెల్లించాల్సిన సొమ్మే రూ. 14,193 కోట్లు ఉందని చెప్పారు. ఇవి కాకుండా విద్యుత్ కొనుగోళ్ళ వాస్తవ సర్దుబాటు ఖర్చులు (ట్రూ అప్) కింద గత ప్రభుత్వం డిస్కంలకు చెల్లిస్తానని హామీ ఇచ్చి, మాట తప్పిన సొమ్ము అక్షరాలా రూ. 14,928 కోట్లు ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ మనుగడ కోసమే డిస్కంలు అలివికాని అప్పులు చేయాల్సిన దుస్థితికి వెళ్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సకాలంలో చెల్లింపులు జరపకపోవడం, సంస్థలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోకపోవడం వల్లే ఇప్పుడు డిస్కంలు అప్పుల ఊబిలోకి కూరుకుపోయాయని వివరించారు. గత ప్రభుత్వం తమ ప్రభుత్వానికి అనేక సమస్యలతో వదిలివేసిన విద్యుత్ సంస్థల ప్రస్తుత స్థితిని రాష్ట్ర ప్రజలకు వివరించేందుకే శ్వేత పత్రం విడుదల చేశామన్నారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

ఇవీ పదేండ్ల కరెంటు లెక్కలు

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో విద్యుత్‌రంగంపై ప్రవేశపెట్టిన శ్వేతపత్రంలోని వివరాలు (2014 నుంచి 2023 అక్టోబర్ వరకు)

- విద్యుత్ సంస్థల మొత్తం అప్పులు - రూ.81,516 కోట్లు
- కరెంటు సరఫరా చేసిన జనరేటర్లకు బకాయిలు చెల్లించేందుకు తీసుకున్న రోజువారీ నిర్వహణ మూలధన రుణం - రూ. 30,406 కోట్లు
- విద్యుదుత్పత్తి, సరఫరా సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు - రూ.28,673 కోట్లు
- డిస్కంల నష్టాలు - రూ.62,461 కోట్లు
- ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సిన బకాయిలు - రూ.28,842 కోట్లు
- దీనిలో సాగునీటి శాఖ బకాయిలు - రూ.14,193 కోట్లు
- మిషన్ భగీరథ బకాయిలు - రూ.3,558.83 కోట్లు
- పంచాయితీరాజ్ శాఖ బకాయిలు - రూ.4,393.99 కోట్లు
- వాటర్‌బోర్డు చెల్లించాల్సిన బకాయిలు - రూ. 3,932.47 కోట్లు
- మున్సిపాల్టీల బకాయిలు - రూ.1,657.81 కోట్లు
- కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు - రూ. 720 కోట్లు
- ప్రభుత్వం డిస్కంలకు చెల్లిస్తామని చెప్పి, ఇప్పటికీ ఇవ్వని విద్యుత్ కొనుగోళ్ల వాస్తవ సర్దుబాటు ఖర్చులు (ట్రూఅప్) - రూ. 14,928 కోట్లు
- ప్రభుత్వం డిస్కంలకు చెల్లించాల్సిన ఇంధన సర్దుబాటు చార్జీలు (ఎఫ్‌సీపీ) - రూ.2,378 కోట్లు
- సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బకాయిలు - రూ.19,431 కోట్లు
- తొమ్మిదిన్నరేండ్లలో స్వల్పకాలిక మార్కెట్ల నుంచి కొన్న కరెంటు - 78,970 మిలియన్ యూనిట్లు
- దానికోసం చేసిన ఖర్చు - రూ.39,722 కోట్లు (సగటు యూనిట్ రేటు రూ.5.03 పైసలు)

- తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) ద్వారా ఆమోదించిన వ్యవసాయ విక్రయాలు, డిస్కంలు అంచనా వేసిన విక్రయాల మధ్య వ్యత్యాసం (నష్టాలతో కలిపి) - 39,798 మి.యూ.,
- దీనివల్ల పెరిగిన ఖర్చు - రూ.18,725 కోట్లు
- డిస్కంల మొత్తం నష్టాలు - రూ.62,461 కోట్లు
- డిస్కంల మొత్తం అప్పులు - రూ.59,132 కోట్లు
- టీఎస్ ట్రాన్స్‌కో మొత్తం అప్పులు - రూ.24,476.40 కోట్లు
- టీఎస్ జెన్‌కో మొత్తం అప్పులు రూ.53,963 కోట్లు
- వ్యవసాయ డిమాండ్ - 6,003 మెగావాట్లు
- కనెక్షన్ల సంఖ్య - 27.99 లక్షలు
- వ్యవసాయానికి సగటు సరఫరా గంటలు (2023 ఏప్రిల్-నవంబర్) 19.22 గంటలు
- రాష్ట్ర ఒప్పంద సామర్థ్యం - 19,475 మెగావాట్లు
- రాష్ట్ర గరిష్ట డిమాండ్ - 15,370 మెగావాట్లు
- ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కాంట్రాక్ట్ సామర్థ్యం కోసం చెల్లించిన చార్జీలు - 1,362.424 కోట్లు
- ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కోసం ఉపయోగించిన కారిడార్‌కు చార్జీలు - రూ.723.923 కోట్లు
- ఛత్తీస్‌గఢ్ కరెంటు కోసం ఉపయోగించని కారిడార్ కోసం చెల్లించిన మొత్తం - రూ.638.501 కోట్లు
- భద్రాద్రి థర్మల్ స్టేషన్ (1080 మెగావాట్లు) రెండేండ్ల నిర్మాణ సమయంలో ఒక్క మెగావాట్‌కు అయ్యే ఖర్చు ప్రణాళిక - రూ. 6.75 కోట్లు
- ఏడేండ్లు ఆలస్యం కావడంతో ఒక్క మెగావాట్‌కు అయిన ఖర్చు - రూ.9.74 కోట్లు

నిరుద్యోగ భృతిపై మాట మార్చిన కాంగ్రెస్

- అసెంబ్లీ సాక్షిగా డిప్యూటీ సీఎం అబద్ధాలు : బీఆర్ఎస్ నేత కడియం శ్రీహరి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిరుద్యోగ భృతిపై కాంగ్రెస్ మాట మార్చిందనీ, అసెంబ్లీ సాక్షిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అబద్ధాలు చెబుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. గురువారం శాసనసభ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు దానం నాగేందర్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ గెలిస్తే రూ.4 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామనిహైదరాబాద్ యూత్ డిక్లరేషన్ సందర్భంగా ఆ పార్టీ అగ్ర నేత ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. అదే అంశాన్ని పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. తీరా గెలిచాక తాము ఆ హామీ ఇవ్వలేదని నిండు శాసన సభలో డిప్యూటీ సీఎం చెప్పడాన్ని అయన తప్పు పట్టారు. కాంగ్రెస్ పార్టీకి మోసాలు చేయడం వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. తాము గెలిస్తే డిసెంబర్ 9న ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పిండంతో పాటు రూ.500 బోనస్ ఎప్పడిస్తారో వెంటనే చెప్పాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సరైన అంచనా లేకుండా అధికారం కోసం అలవి కాని హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలను అమలు చేయాలనీ, లేకుంటే ప్రజా క్షేత్రంలో అడుగడుగునా నిలదీస్తామని హెచ్చరించారు.

కోమటిరెడ్డి బ్రదర్స్ x జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్‌శాఖ శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఈ అంశంపై బీఆర్ఎస్ సభ్యుడు, మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి మాట్లాడుతున్నప్పుడు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మరో సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ జోక్యం చేసుకున్నారు. కరెంటును మీరే సృష్టించినట్టు చెప్పడం సరికాదనీ, కిరోసిన్ దీపాల వెలుగులో చదువుకొని, కిరాయి ఇంట్లో ఉన్న జగదీశ్‌రెడ్డికి ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు.

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో ఆయన సబ్ కాంట్రాక్టర్ అని ఆరోపించారు. దానిలో రూ. 10వేల కోట్ల అవినీతి సొమ్మును ఆయన తిన్నారని అన్నారు. దీనిపై సభలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యులు పోడియంలోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ పలుమార్లు వారిని వారించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కూడా వ్యక్తిగత ఆరోపణలు చేయొద్దన్నారు.

తనపై కోమటిరెడ్డి బ్రదర్స్ చేసిన ఆరోపణలపై జగదీశ్‌రెడ్డి కూడా ధీటుగా స్పందించారు. కోమటిరెడ్డి చేసిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో లేదా కమిషన్‌తో విచారణ జరిపించాలనీ, దోషులు దొరికితే శిక్షించాలనీ, లేకుంటే ఆధారాలు లేకుండా అసంబద్ధ ఆరోపణలు చేసిన వారికి శిక్ష పడాలని అన్నారు. ఇవన్నీ పనికిమాలిన, అర్థం లేని, ఆధార రహిత మాటలని కొట్టిపారేశారు. ఇవన్నీ రికార్డుల్లోకి రావాలనే ఇన్ని రోజులు వెయిట్ చేశాననీ, వీటిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. సీఎం ప్రకటించిన న్యాయవిచారణలో కోమటిరెడ్డి బ్రదర్స్ ఆరోపణల్ని కూడా చేర్చి, వాటిపైనా విచారణ చేయాలన్నారు.

అప్పు చేసి ఆస్తులు పెంచాం

- అసెంబ్లీలో విద్యుత్‌శాఖ మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల విస్తరణ కోసం చేసిన అప్పులతో ఆస్తులు పెంచామే తప్ప ఎక్కడా నష్టం జరగలేదని బీఆర్ఎస్ సభ్యులు, మాజీ విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అనీ, ఈ విషయాన్ని నిటి ఆయోగ్ తన స్టేట్ ఎనర్జీ అండ్ క్లైమెట్ ఇండెక్స్‌లో ప్రకటించిందని గుర్తు చేశారు. గురువారం శాసనసభలో విద్యుత్‌రంగంపై రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై ఆయన మాట్లాడారు. 2014 జూన్ 2 నాటికి విద్యుత్ సంస్థల ఆస్తుల విలువ రూ.44,438 కోట్లు ఉండగా, అప్పు రూ.22,423 కోట్లు ఉన్నదని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్ల తర్వాత రూ.81,016 కోట్లకు అప్పులు పెరిగాయనీ, అదే సమయంలో సంస్థ ఆస్తుల విలువ రూ. 1,37,570 కోట్లకు చేరిందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలోని కరెంటు కష్టాలను ఏకరువు పెట్టారు. తాగు, సాగునీరు కావాలన్నీ కరెంటే కావాలన్నా, అందుకే తాము విద్యుత్‌రంగానికి తొలి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. తమ హయాంలో ఏవైనా తప్పులు జరిగాయని భావిస్తే న్యాయవిచారణ సహా దేనినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమైక్య రాష్ట్రంలో జనరేటర్ లేని షాపు, ఇన్వర్టర్ లేని ఇల్లు లేవంటే అతిశయోక్తి కాదన్నారు. కరెంటు కోసం పారిశ్రామికవేత్తలు ధర్నా చేసిన మొట్టమొదటి సందర్భం సమైక్య పాలనలో హైదరాబాద్‌లో జరిగిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా తమ హయాంలో నిర్మితమైన సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇతర లెక్కల్ని ఆయన సభలో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గృహాజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్లను ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నించారు. 24 గంటల ఉచిత విద్యుత్‌ను రైతులతో పాటు ఇతర వినియోగదారులకూ ఇస్తారా అని అడిగారు. మోటార్లకు మీటర్లు పెడతారో లేదో స్పష్టంచేయాలని అన్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపొద్దని కోరారు.

ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దే : మంత్రి జూపల్లి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పేటెంట్ మాదే. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చామంటూ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది'అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. 'అసెంబ్లీలో గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగం-శ్వేతపత్రం'అనే అంశంపై లఘుచర్చలో ఆయన మాట్లాడుతూ 2000 ఏడాదిలో టీడీపీ హయాంలో కరెంటు కష్టాలు, సాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని గుర్తు చేశారు. తన నియోజకవర్గంలో విద్యుత్ బిల్లులు కట్టాలంటూ ఒకే గ్రామంలో 300 మంది రైతులకు సంబంధించిన స్టాటర్లు, మీటర్లను అధికారులు తీసుకెళ్లారని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తే తనపై కేసు పెట్టారనీ, 15 రోజులు జైల్లో ఉన్నానని అన్నారు. అప్పుడు సీఎల్పీ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన వద్దకు వచ్చి బెయిల్‌పై బయటకు రావాలన్నారని చెప్పారు. ఏపీలో ప్రాజెక్టుల ద్వారా అక్కడి ప్రజలకు నీళ్లు వస్తున్నాయనీ, తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వరా? అంటూ తాను ప్రశ్నించానని గుర్తు చేశారు. అలా ఉచిత విద్యుత్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం ఆ దస్త్రంపైనే చేశారని అన్నారు. రూ.1,300 కోట్ల విద్యుత్ బకాయిలుంటే రద్దు చేశారని చెప్పారు.

కరెంటు బకాయిలపై కస్సుబుస్సు




నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ బకాయిలు చెల్లించని వాటిలో సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. విద్యుత్ బకాయిలకు సంబంధించిన ట్రాన్స్‌కో నివేదికపై గురువారం నాడు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. అయితే ఈ నివేదిక నేపథ్యంలో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సభ సాంతం హాట్ హాట్‌గా సాగింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదున్నర వరకు అధికార, ప్రతిపక్షాల మధ్య వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు డి. శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్ జోక్యం చేసుకున్నారు. మధ్య, మధ్యలో స్పీకర్ మైక్ కట్ చేశారు. సీఎం, మంత్రులు మాట్లాడుతున్న క్రమంలో ఎంఐఎం సభ్యులు తమకు సమయం కేటాయించాలంటూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. రెండుసార్లు ఈ తరహా పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎంఐఎంకు బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేలు వత్తాసు పలికారు. వీరూ పోడియం వద్దకు వెళ్లారు. ఇదిలా జరుగుతుండగానే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..." బకాయిలు చెల్లించని ప్రాంతాల్లో మొదటి స్థానంలో సిద్దిపేట 61.37 శాతం, రెండో స్థానంలో గజ్వేల్ 50.29 శాతం, మూడో స్థానంలో హైదరాబాద్ సౌత్ 43 శాతం ఉన్నాయి. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్‌రావు.. గజ్వేల్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. హైదరాబాద్ సౌత్‌లో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ బకాయిలు చెల్లించే బాధ్యత తీసుకోవాలి. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యుత్ కోతలే లేవన్నట్టు జగదీష్‌రెడ్డి మాట్లాడారు. రైతులు రోడ్డెక్కారా అని జగదీష్‌రెడ్డి అడిగారు. కామారెడ్డిలో సెప్టెంబర్ ఒకటిన సబ్ స్టేషన్లు ముట్టడి చేసి రైతులు నిరసన తెలిపిన సంగతి జగదీష్‌రెడ్డికి గుర్తుచేస్తున్నాను" అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు.

అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం

- పోడియం వద్దకు ఎంఐఎం
- వత్తాసుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- రేవంత్, అక్బరుద్దీన్ పరస్పర విమర్శలు
- నేరుగా నాతోనే మాట్లాడాలి: స్పీకర్ వార్నింగ్



దేశానికి మైనార్టీ నేతను రాష్ట్రపతిని చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ మాత్రమే. 12 శాతం రిజర్వేషన్లను కల్పిస్తానని బీఆర్ఎస్ మైనార్టీలను మోసం చేసింది. మైనార్టీలకు న్యాయం చేసే వాళ్లతో ఉంటారా? లేదా మోసం చేసే వాళ్లతో మజ్లిస్ నేతలు ఉంటారో.. తేల్చుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పాలనలో పంటలు ఎండిపోయాయి..

"బీఆర్ఎస్ పాలనలోనే సూర్యాపేట జిల్లా నెరేడుచర్లలో రైతులు రోడ్డెక్కింది. కరెంటు సరిగా లేక పంటలు దక్కక కొమురయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నది. బీఆర్ఎస్ పాలనలోనే. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆనాడు శ్రీశైలం విద్యుత్ సొరంగం బ్లాస్ట్ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. ఈ ప్రమాదంలో ఫాతిమా అనే అమ్మాయి చనిపోతే కాంగ్రెస్ ఆదుకుంది. కానీ ఆనాటి సీఎం, విద్యుత్ శాఖ మంత్రి కనీసం ఆ కుటుంబాలను పరామర్శించలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గాలను సభలో ఎంఐఎం కనీసం ప్రస్తావించలేదు. తన పాత స్నేహితుడిని రక్షించుకునేందుకు అక్బరుద్దీన్ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారితో స్నేహం ఎంఐఎంకు మంచిది కాదు.. మైనార్టీల విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదు. ఎన్టీఆర్ హయాం నుంచి కేసీఆర్ హయాం వరకు ఎవరు ఎవరితో దోస్తీ చేశారో అందరికీ తెలుసు. ఆ అంశంపై చర్చించాలంటే మరోసారి చర్చిద్దాం.. ఇప్పుడు విద్యుత్ రంగ శ్వేతపత్రంపై చర్చిద్దాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మీరు కేవలం ముస్లింలకు ప్రతినిధి కాదు..హిందువులకు కూడా.. మీరు కామారెడ్డిలో షబ్బీఆర్ అలీ, జూబ్లీహిల్స్‌లో అజారుద్దన్‌ను ఓడగొట్టారని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం పనిచేసేవాళ్లతో ఉంటారా ? మోడీకి మద్దతు ఇస్తారా ? తేల్చుకోవాలని అన్నారు.

అక్బరుద్దీన్ ఆగ్రహం

కరెంటు శ్వేతపత్రంపై ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఏపీ నుంచి బకాయిలు వసూలు చేయాలని కోరారు. కేంద్ర సహకారం అడగాలని సూచించారు. పాతబస్తీలోని విద్యుత్ పరిస్థితులను వివరించే ప్రయత్నం చేస్తుండగా కాంగ్రెస్ సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ జోక్యం చేసుకుంటూ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో మీరు పనులు చేయించుకోలేదా ? అని ప్రశ్నించారు. లెక్చర్లు ఎందుకు ఇస్తున్నారు అంటూ మాట్లాడారు. దీనికి అక్బరుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'పిల్లలు కొత్తగా వచ్చారు...మాట్లాడటం నేర్చుకోవాలి.. నేర్చుకుంటారు' అని చెప్పారు. సత్యనారాయణ మరోసారి మాట్లాడే ప్రయత్నం చేయగా ఎంఐఎం సభ్యులు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వీరికి బీఆర్ఎస్ సభ్యులు తోడయ్యారు. అలాగే సత్యనారాయణకు మద్దతుగా కాంగ్రెస్ సభ్యులు లేచి మద్దతిచ్చారు. చిలికి చిలికి గాలివానగా మారి చివరకది హిందూ-ముస్లిం చర్చవరకు వెళ్లింది. ఇరుపక్షాల ఎమ్మెల్యేలూ వాగ్వాదానికి దిగారు. సెటైర్లతో కామెంట్లు చేసుకున్నారు. చివరకు అక్బరుద్దీన్ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వ దృష్టికిపోవద్దా అని ప్రశ్నించారు. పాతబస్తీకి సంబంధించి కొన్ని సమస్యలు పరిష్కరించారనీ, ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించమని ప్రభుత్వాన్ని అడగాల్సిన అవసరం ఉంది కదా అన్నారు. మేము బీజేపీకి బీ టీమ్ కాదని స్పష్టం చేశారు. బాబ్రీ మజీద్‌ను కూలగొట్టిన వాళ్లకు, ముస్లింల రక్తంతో హోలీ ఆడేవాళ్లతో కలిసి ఎలా ఉంటామని ప్రశ్నించారు. ఒకానొక సందర్భంగా మైక్ కట్‌చేశారంటూ స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లి నిరసన తెలిపారు.

నేరుగా నాతో మాట్లాడండి:స్పీకర్

అక్బరుద్దీన్ నేరుగా సీఎంను ఉద్దేశించి మాట్లాడటంతో స్పీకర్ గడ్డం వినోద్‌కుమార్ స్పందిస్తూ 'మీరు సీనియర్ శాసనసభ్యులు..నేరుగా నాతో మాట్లాడాలి. సీఎంతో కాదు. సభా నాయకుడు మాట్లాడే సందర్భంలో ఇబ్బంది పెట్టొద్దు' అని అన్నారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, కేటీఆర్‌లకు కూడా ఇలాంటి సూచన చేశారు.



కాంగ్రెస్, టీడీపీతో అందుకే పొత్తు పెట్టుకున్నాం: హరీశ్‌రావు

కాగా.... సీఎం రేవంత్‌రెడ్డి లెవనెత్తిన ప్రశ్నలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సమాధానమిస్తూ.. "సిద్దిపేట, గజ్వేల్, ఓల్డ్ సిటీలో గెలువలేదని సీఎం అక్కసు వెళ్లగక్కారు. సిద్దిపేటలో బిల్లులు బకాయి ఉంటే వసూలు చేయండి. కానీ ప్రజలను అవమానించకండి. మేము కాంగ్రెస్‌తోనైనా, టీడీపీతోనైనా తెలంగాణ కోసమే పొత్తు పెట్టుకున్నాం" అని ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పారు.

శ్వేతపత్రంలో ఆ విషయం చెప్పారు : కేటీఆర్

అయితే... సీఎం రేవంత్‌రెడ్డి లెవనెత్తిన ప్రశ్నలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమాధానమిస్తూ.. "2014వరకు 6గంటల కరెంట్ మాత్రమే ఇచ్చారు. శ్వేతపత్రంలో ప్రభుత్వమే ఈ విషయం చెప్పింది. 11 సార్లు కాంగ్రెస్‌ని గెలిపిస్తే వారి అసమర్థతను బయట పెట్టుకున్నారు. నేదునూరు, శంకర్‌పల్లికి గ్యాస్ కేటాయించలేదు కాబట్టే అవి మేము వదిలేశాం సీఎం మా మీద పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు" అని కేటీఆర్ చెప్పారు. కాగా.. సభలో కేటీఆర్ మాట్లాడుతుండగా స్పీకర్ గడ్డం వినోద్‌కుమార్ మైక్ కట్ చేశారు.

బాబ్రీ మసీదు అంశం సభలో తేవద్దు : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

కాగా... ఎంఐఎం నేతలు లెవనెత్తిన ప్రశ్నలకు బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమాధానమిస్తూ.. "ఎంఐఎం నేత అక్బరుద్దీన్ బాబ్రీ మసీదుపై పచ్చి అబద్ధాలు మాట్లాడారు. అనవసరంగా బాబ్రీ మసీదు అంశం సభలో తేవద్దు" అని అభిప్రాయపడ్డారు.

ట్రంప్‌ను కుదిపిన కోర్టు తీర్పు!

సంపాదకీయం

అమెరికా చరిత్రలో అధ్యక్షులుగా పనిచేసిన వారిలో అత్యంత హీన, చెత్త నేపథ్యం కలిగిన వాడిగా డోనాల్డ్ ట్రంప్ చరిత్ర కెక్కాడు. తాజాగా అలాంటిదే మరో ఘనతను కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. దేశ అధికార కేంద్రంపై జరిపిన దాడిని తిరుగుబాటుగా పరిగణించిన కొలరాడో రాష్ట్ర కోర్టు రాజ్యాంగం ప్రకారం ఎన్నికలలో పోటీ చేసేందుకు ట్రంప్ అనర్హుడని తీర్పు ఇచ్చింది. ఇది ట్రంప్, అతగాడిని గుడ్డిగా సమర్థించేవారికి పెద్ద కుదుపు అని చెప్పక తప్పదు. పన్నుల ఎగవేత, రికార్డుల తారుమారు మొదలు బూతుపురాణం వరకు అనేక కేసులు అతగాడి మీద ఉన్నాయి. అన్నింటికీ మించి గత ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక పార్లమెంటు మీదనే తన అనుచరులను దాడికి పురికొల్పిన అంశం తెలిసిందే. అమెరికా రాజ్యాంగంలోని పద్నాలుగవ సవరణ మూడవ సెక్షన్ ప్రకారం శాసన వ్యవస్థ మీద తిరుగుబాటు చేసిన లేదా చేయించిన వారికి ఆ సంస్థలకు ఎన్నికయ్యే హక్కు లేదని పేర్కొన్నందున వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడని కొలరాడో కోర్టు 4-3 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. వందల ఏండ్లుగా నాడు అమెరికా అంతర్యుద్ధంలో తిరుగుబాటు చేసిన వారిని అడ్డుకొనేందుకు తెచ్చిన సవరణను తొలిసారిగా వినియోగించింది. 2021 జనవరి ఆరవ తేదీన అమెరికా అధికార కేంద్రం (పార్లమెంటు,అధ్యక్ష భవనాల ప్రాంతం) మీద ట్రంప్ దాడి చేయించిన సంగతి తెలిసిందే. ఒక రాష్ట్ర కోర్టుకు ఇలాంటి తీర్పు ఇచ్చే అధికారం లేదంటూ దేశ సుప్రీం కోర్టులో అప్పీలు చేసేందుకు ట్రంప్ బృందం నిర్ణయించింది. అక్కడ ఏం జరుగుతుందనేది చెప్పలేము. కొలరాడో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభావం నామమాత్రమేనని, అసలు సదరు సెక్షన్ అధ్యక్ష పదవికి వర్తిస్తుందా లేదా అన్నది కూడా అస్పష్టంగా ఉందని, దీంతో ఇంకా ట్రంప్‌కు మద్దతు పెరగవచ్చని కూడా చెబుతున్నవారు లేకపోలేదు. ఎందుకంటే ఇతర కేసుల్లో గతంలో అరెస్టయి విడుదలైనపుడు ఇరవై నాలుగు గంటల్లోనే అభిమానులు 40 లక్షల డాలర్ల విరాళాలు ఇచ్చి ప్రోత్సహించటాన్ని చూశాము.

> హౌడీ మోడీ పేరుతో అమెరికాలోని హూస్టన్ నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో చెట్టపట్టాలు వేసుకొని కలియతిరిగిన నరేంద్రమోడీ అబ్‌కీబార్ ట్రంప్ సర్కార్ అని నినాదమిచ్చిన సంగతి తెలిసిందే. నీవెలాంటి వాడివో చెప్పాలంటే నీ స్నేహితుడిని చూస్తే చాలన్నది ఒక సామెత. ట్రంప్ పచ్చిమితవాది, అమెరికాలోని సంఘపరివార్ సంస్థలకు చెందిన వారు ట్రంప్ ప్రధాన మద్దతుదారులు, మోడీ-ట్రంప్‌లు ఇద్దరూ మితవాద భావజాలాలకు చెందిన వారు కావటమే వారిని చెట్టపట్టాలు వేసుకుతిరిగేట్లు చేసింది. ఇప్పుడు కూడా మోడీ ట్రంప్ గెలవాలని కోరుకుంటారా ?



ఈ తీర్పు ప్రజాస్వామ్య గుండె మీదనే జరిగిన దాడిగా ట్రంప్ ప్రతినిధి అలీనా హబ్బా వర్ణించింది. సుప్రీం కోర్టులో ఎక్కువ మంది న్యాయమూర్తులను నియమించింది ట్రంపే గనుక వారికి ఉప్పుతిన్న విశ్వాసం ఉంటుందని భావిస్తున్నారు. ఇదే గనుక జరిగితే అమెరికా న్యాయవ్యవస్థకు అది చెరగని మచ్చ అవుతుంది. అధి కార కేంద్రంపై జరిగిన దాడి తిరుగుబాటు పరిధిలోకి వస్తుందా రాదా అన్నది కూడా సుప్రీం కోర్టు తేల్చాల్సి ఉంది. కొలరాడో కోర్టు తీర్పును గుడ్డిగా పక్కన పెడుతుందా అన్నది ప్రశ్న. ట్రంప్ ఎన్నికల్లో పోటీని సవాలు చేస్తూ 25 రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. ప్రస్తుతం జో బైడెన్ పలుకు బడి చాలా తక్కువగా ఉందని, ట్రంప్ ముందంజలో ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. రాజకీయంగా చూసినపుడు అధికారం లేని కోర్టు తీర్పుకు బలైన ఒక బాధితుడిగా ఓటర్ల ముందుకు వస్తాడని కొందరు, పలుకుబడి దిగజారవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల్లోపు మిగతా రాష్ట్రాల కోర్టుల్లో కూడా ఇదే విధ మైన తీర్పులు వస్తే సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు కలిగిస్తాయో తెలియదు గానీ జనంలో చర్చకు దారితీసి గబ్బుపట్టవచ్చు. డోనాల్డ్ ట్రంప్ నిర్వాకం ఇప్పటికే అమెరికాను రాజ్యాంగ రొంపిలోకి దించింది. మరోవైపు తమ నేత ఏం చేసినా సరైనదే అనే అడ్డగోలు ధోరణులు పెరుగుతున్నాయి. రాజ్యాంగాన్ని కాపాడతానని ప్రమాణం చేసిన ట్రంప్ దాన్ని ఉల్లంఘించి అదే రాజ్యాంగం ప్రకారం గెలిచిన జోబైడెన్ ఎన్నికను అడ్డుకొనేందుకు చూడటం తిరుగుబాటు కిందకే వస్తుందని కొందరి భాష్యం. దీన్ని చూసీ చూడనట్లు వదలివేస్తే, ఎలాంటి శిక్ష విధించకపోతే మున్ముందు ఎవరైనా అలాంటి పనులకు పాల్పడవచ్చు. ఎక్కువసార్లు పార్టీలు మారినవాడిగా, రెండుసార్లు అభిశంసనకు గురై, తొలిసారిగా అరెస్టుతో పేరుమోసిన పెద్దగా ట్రంప్ చరిత్రకెక్కాడు. నైతికంగా కూడా దిగజారిన ఈ పెద్దమనిషిని తిరిగి గద్దె నెక్కించాలంటూ హౌడీ మోడీ పేరుతో అమెరికాలోని హూస్టన్ నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో చెట్టపట్టాలు వేసుకొని కలియతిరిగిన నరేంద్రమోడీ అబ్‌కీబార్ ట్రంప్ సర్కార్ అని నినాదమిచ్చిన సంగతి తెలిసిందే. నీవెలాంటి వాడివో చెప్పాలంటే నీ స్నేహితుడిని చూస్తే చాలన్నది ఒక సామెత. ట్రంప్ పచ్చి మితవాది, అమెరికాలోని సంఘపరివార్ సంస్థ లకు చెందినవారు ట్రంప్ ప్రధాన మద్దతుదారులు, మోడీ-ట్రంప్‌లు ఇద్దరూ మితవాద భావజాలాలకు చెందిన వారు కావటమే వారిని చెట్టపట్టాలు వేసుకు తిరిగేట్లు చేసింది. ఇప్పుడు కూడా మోడీ ట్రంప్ గెలవాలని కోరుకుంటారా ?

మహిళా సాధికారతకు గుర్తు : సంఘమిత్ర

26 డిసెంబరు 2023న థేరవాద బౌద్ధులంతా సంఘమిట్ట-డే జరుపుకుంటున్నారు. సంఘమిట్ట-అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. సంఘమిత్ర - అంటే చక్రవర్తి అశోకుడి కూతురిగా గుర్తుపట్టే అవకాశం ఉంది. అప్పటి పాలి భాషలో ఆమె పేరు సంఘమిట్ట మహాథేరి. ఆమె సోదరుడు మహింద మహాథేరా. ఈ థేరా-థేరి అనేవి వారు థేరవాద బౌద్ధంలో విషయాల్ని క్షుణ్ణంగా అభ్యసించి అత్యున్నత స్థాయికి అంటే ఇతరులకు బౌద్ధ దీక్ష ఇవ్వగల గురుస్థానానికి చేరారని అర్థం! మగ వారైతే థేరా అని, మహిళలైతే థేరి అని అంటారు. అందులో ఈ అన్నా చెల్లెళ్ళు ఇంకా ఉన్నత స్థాయికి చేరి, మహాథేరా-మహాథేరి అయ్యారు. త్ర-ద్ర పదాలు పాలి భాషలో ఉండవు. సంస్కృతీకరించబడిన భాషల్లో అవి చేరాయి. అందుకే మనం వారిని సంఘమిత్ర అని మహేంద్ర అని పిలుచుకుంటున్నాం. ఈ సంఘమిత్ర కోసం ఒక రోజు - 'ఉండువప్పోయ'ను బౌద్ధులు ఎందుకు కేటాయించుకున్నారూ? అంటే, బౌద్ధం వ్యాపింపచేయడంలో ఆమె చేసిన విశేషమైన కృషికి గుర్తుగా సంవత్సరంలో చివరి పౌర్ణమి (ఉండువప్)ను ఆమె స్మృతిలో జరుపుకుంటున్నారు. చారిత్రక దృష్టి కోణంలో చూసినా, సాధారణ శకానికి ముందే అశోకుడు మహిళా సాధికారతకు ఎంత అవకాశమిచ్చాడో కూడా దీని ద్వారా మనం గ్రహించొచ్చు.



డాక్టర్ దేవరాజు మహారాజు

తమ తమ మతాలు స్త్రీలకు సమాన హక్కులూ స్థాయీ ఇస్తున్నాయని నేటి ఆధునిక కాలంలో మత ప్రబోధకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ, నిజానికి పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. బౌద్ధంలో స్త్రీలకు ఆనాడే సమాన స్థాయి కల్పించడం జరిగింది. బుద్ధుడు స్త్రీల పట్ల దయామయుడై వ్యవహరించేవాడు. వారి సామర్థ్యాన్ని గ్రహించి, ముఖ్యమైన బాధ్యతలు అప్పగిచేవాడు. ఇది గ్రహించిన అశోకుడు ఈ విషయంలో బుద్ధుణ్ణి అనుసరించాడు. సాధారణ శకానికి ముందే మహిళలకు విద్యనందించాడు. బౌద్ధ ప్రచారానికి సంబంధించి ముఖ్యమైన బాధ్యతలు అప్పగించాడు. ఆధునిక సమాజంలో నేడు అందుబాటులో ఉన్న ప్రయాణ సౌకర్యాలు ఏవీ లేని ఆ కాలంలో స్వయంగా తన కూతురిని శ్రీలంకకు పంపాడు. అది కూడా ఆనాటి శ్రీలంక రాజు అభ్యర్థన మేరకు ఒక అధికార ప్రతినిధిగా పంపాడు. ఆ రకంగా సంఘమిత్ర విదేశానికి వెళ్ళిన తొలి మహిళా రాయబారి అయ్యింది. అంతకు ముందే కొడుకు మహేంద్రను అశోకుడు శ్రీలంకకు పంపాడు. అతను అక్కడి పరిస్థితి గమనించి అక్కడ ధమ్మదీక్ష తీసుకోవడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్న అసంఖ్యాకంగా ఉన్న మహిళల్ని చూసి - బౌద్ధ భిక్షుణిగా పూర్తి అర్హత సంపాదించిన తన చెల్లెలు సంఘమిత్రను పంపమని మహేంద్ర తండ్రికి ఉత్తరం పంపించాడు. అంతకు ముందే శ్రీలంక రాజు దేవానాం పియ తిస్స (250-210 BCE) ఒక లేఖ ద్వారా సంఘమిత్రను పంపించవల్సిందిగా అశోకుడిని అభ్యర్థించాడు, అశోకుడి పరిపాలన కాలంలో లింగవివక్ష లేదని, బానిస విధానం లేదని మెగస్తనీస్ రాసిన విషయం కూడా మనం ఇక్కడ గుర్తుసెట్టుకోవాలి.

శ్రీలంక నుండి వచ్చిన అభ్యర్థనలు అందుకుని అశోకుడు ఆలోచనలో పడ్డాడు. ఆడపిల్లను విదేశాలకు పంపడమా? పైగా ఒక సారి పంపిస్తే ఇక అంతే! ఆమె మళ్ళీ భారత్‌కు తిరిగి వస్తుందని గానీ, మళ్ళీ కనబడుతుందని గానీ నమ్మకం లేదు. ఆమె తన 'మిషన్'లో పూర్తిగా మునిగిపోయి మళ్ళీ తిరిగి రాకపోవచ్చు. ఆ రకంగా తన పిల్లలిద్దరినీ మళ్ళీ చూసే అవకాశం కూడా ఉండకపోవచ్చు. అప్పటికే సంఘమిత్ర కొడుకు సుమనను మరి కొంతమంది కుటుంబ సభ్యులను తీసుకుని మహేంద్ర శ్రీలంక వెళ్ళి పోయాడు. పిల్లల్ని మళ్ళీ చూడలేనని తెలిసి కూడా, ఆ తండ్రి మనసు తల్లడిల్లుతున్నా గుండె దిటవు చేసుకుని, బౌద్ధ ప్రచారానికి వారిని శ్రీలంక పంపడం చాలా గొప్ప విషయం! ఎంతో పట్టుదల, ఎంతో కార్యదీక్షా ఉంటే గానీ, ఆ పని చేయలేరు. తను చేసిన కళింగ యుద్ధంలో ఎంతోమంది వారి కుటుంబసభ్యులకు కాకుండా పోయారు కదా? ఆ లోటును ఎలా పూడుస్తాం? పూడ్చలేమని అశోకుడికి తెలుసు కన్న బిడ్డలిద్దర్నీ బౌద్ధ ప్రచారానికి పంపడమంటే, ఒక రకంగా సమాజసేవకు కదా?-అన్న ఆలోచన రాగానే, అశోకుడు అంతటి కఠినమైన నిర్ణయానికి రాగలిగాడు.


> శ్రీలంక నుండి వచ్చిన అభ్యర్థనలు అందుకుని అశోకుడు ఆలోచనలో పడ్డాడు. ఆడపిల్లను విదేశాలకు పంపడమా? పైగా ఒక సారి పంపిస్తే ఇక అంతే! ఆమె మళ్ళీ భారత్‌కు తిరిగి వస్తుందని గానీ, మళ్ళీ కనబడుతుందని గానీ నమ్మకం లేదు. ఆమె తన 'మిషన్'లో పూర్తిగా మునిగిపోయి మళ్ళీ తిరిగి రాకపో వచ్చు. ఆ రకంగా తన పిల్లలిద్దరినీ మళ్ళీ చూసే అవకాశం కూడా ఉండకపోవచ్చు. అప్పటికే సంఘమిత్ర కొడుకు సుమనను మరి కొంతమంది కుటుంబ సభ్యులను తీసు కుని మహేంద్ర శ్రీలంక వెళ్ళి పోయాడు. పిల్లల్ని మళ్ళీ చూడలేనని తెలిసి కూడా, ఆ తండ్రి మనసు తల్లడిల్లు తున్నా గుండె దిటవు చేసుకుని, బౌద్ధ ప్రచారానికి వారిని శ్రీలంక పంపడం చాలా గొప్ప విషయం!

అశోకుడి పెద్ద భార్య దేవి బుద్ధుడి ఆరాధకురాలు. అందువల్ల ఆమె పెంపకంలో పెరిగిన మహేంద్ర, సంఘమిత్రలు బాల్యం నుండే బౌద్ధం పట్ల ఆకర్షితులయ్యారు. క్రమంగా అందులో అర్హత సంపాదించి థేరా-థేరి స్థాయిని అందుకున్నారు. కళింగ యుద్ధం తర్వాత పశ్చాత్తాపంతో సతమతమై అశోకుడు బౌద్ధం స్వీకరించడం వెనుక పెద్ద భార్య దేవి ప్రభావం బాగా ఉందని చెపుతారు. అయితే, అది నిజం కూడా కావొచ్చు. సంఘమిత్ర, మహేంద్రలు చక్రవర్తి సంతానం అయినప్పటికీ, భోగలాలసకు అలవాటు పడకుండా, ప్రజలకు ఒక మంచి నైతికపరమైన, హేతుబద్ధమైన జీవన విధానాన్ని బోధించడానికి నడుం బిగించారు. మొదట మహేంద్ర దక్షిణ భారత దేశానికి చేరుకుని, అక్కడ కొంతకాలం బౌద్ధ ప్రచారం చేసి శ్రీలంకకు వెళ్ళాడు. అక్కడ అతని బోధనలకు ప్రభావితులై అధిక సంఖ్యలో పౌరులు బౌద్ధం స్వీకరించడం ప్రారంభించారు. అయితే దేశాన్ని మొత్తం బౌద్ధ దేశంగా మార్చాలంటే సమాంతరంగా బౌద్ధ భిక్షుణి వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని మహేంద్ర గుర్తించాడు. సంఘమిత్ర కోసం కబురు పెట్టాడు.

మహేంద్ర కోరిక మేరకు సంఘమిత్ర బుద్ధగయలోని బోధివృక్షం దగ్గరి నుంచి ఒక చిన్న బోధి మొలక బంగారు తొట్టిలో పెట్టుకుని శ్రీలంకకు తీసుకుపోయింది. దాన్ని అక్కడ అనురాధపురం మహామేన తోటలో నాటారు. ఆ మొక్క మహావృక్షమై ఇప్పటికీ అక్కడ వైజ్ఞానికుల పర్యవేక్షణలో సురక్షితంగా ఉంది. ఆ తర్వాత శ్రీలంకలో భిక్షుణీల ఆరామాలను సంఘమిత్ర పేరు, పర్యాయపదమైపోయింది. థేరవాద బౌద్ధాన్ని బర్మా, చైనా, థాయ్‌లాండ్, తైవాన్, కొరియా, వియత్నాం, ఫిలిప్పీన్స్‌లలో వ్యాపింపజేయడానికి ఆ వృక్ష శాఖల్ని కొందరు భిక్షుణీలు అయా దేశాలకు తీసుకు పోయారు. అంటే సంఘమిత్ర ఆనాడు తీసుకుపోయిన మొక్క అలా ఎన్నో దేశాలకు చేరిందన్నమాట! సంఘమిత్ర తన పరివారంతో శ్రీలంక చేరిన రోజు సంవత్సరంలో చివరి పూర్ణిమ అందువల్ల, ఆ రోజు ప్రాముఖ్యతను, సంతరించుకుంది. అన్ని దేశాల బౌద్ధ సంఘాలు ఆమె స్మృతిలో 'సంఘమిత్ర-డే' గా జరుపుకుంటున్నాయి. దానిని వారు 'ఉపోసతపోయ'-గా 'ఉడువపపోయ'-గా జరుపుకుంటున్నారు.

> మహేంద్ర కోరిక మేరకు సంఘమిత్ర బుద్ధగయలోని బోధివృక్షం దగ్గరి నుంచి ఒక చిన్న బోధి మొలక బంగారు తొట్టిలో పెట్టుకుని శ్రీలంకకు తీసుకుపోయింది. దాన్ని అక్కడ అనురాధ పురం మహామేన తోటలో నాటారు. ఆ మొక్క మహావృక్షమై ఇప్పటికీ అక్కడ వైజ్ఞానికుల పర్యవేక్షణలో సురక్షితంగా ఉంది. ఆ తర్వాత శ్రీలంకలో భిక్షుణిల ఆరామాలను సంఘమిత్ర పేరు, పర్యాయపదమై పోయింది. థేరవాద బౌద్ధాన్ని బర్మా, చైనా, థాయ్‌లాండ్, తైవాన్, కొరియా, వియత్నాం, ఫిలిప్పీన్స్‌లలో వ్యాపింపజేయడానికి ఆ వృక్ష శాఖల్ని కొందరు భిక్షుణిలు అయా దేశాలకు తీసుకు పోయారు. అంటే సంఘమిత్ర ఆనాడు తీసుకుపోయిన మొక్క అలా ఎన్నో దేశాలకు చేరిందన్నమాట!

అశోకుడు తన కూతురు సంఘమిత్ర (ఆయాపాలి)కి తోడుగా ధమ్మపాలి, ఆయుపాలి, ఖేమ, ఉపలవన్న, ధమ్మాదిన్న వంటి భిక్షుణిలను కూడా పంపాడు. అంతే కాదు, భారత దేశం నుండి వైద్యులను, కళాకారులను, కలప, ఇనుముతో పని చేయగల సాంకేతిక నిపుణులను, నిర్మాణ పనులలో నిష్ణాతులను ఎన్నిక చేసి పంపాడు. భారతదేశంలో 84 వేల బౌద్ధ స్థూపాలు నిర్మింపజేసిన చక్రవర్తి గనక, ఆ అవసరాన్ని గుర్తించి అన్ని రకాల వారిని సంఘమిత్ర బృందంతో పంపాడు. కేవలం బౌద్ధవ్యాప్తికే కాకుండా శ్రీలంక సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి పాటుపడే వారంతా ఆ బృందంలో



ఉండడం విశేషం! వారి నౌక శ్రీలంక జాఫ్నాలోని దంబకోల పటున (పట్టణం)కు చేరేసరికి అప్పటి రాజు తిస్స-స్వయంగా ఎదురు వచ్చి స్వాగతం పలికాడు. సంఘమిత్ర కోసం అనురాధాపురంలో పెద్ద బౌద్ధారామం కట్టించాడు. దాని పేరు 'హత్తలోక ఉపాసికారమయ' జీవితాంతం అక్కడే ఉండి, భిక్షుణీల వ్యవస్థను పతిష్టం చేసి, శ్రీలంకను బౌద్ధద్వీపంగా తీర్చిదిద్దిన ఘనత సంఘమిత్రదే!

సంఘమిట్టకు మరో పేరు ఆయాపాలి. ఆమె తొలి యవ్వన దశలో అగ్నిబ్రహ్మ ను వివాహం చేసుకుంది. వారికి ఒక కొడుకు పేరు సుమన. భర్త, కొడుకు కూడా బౌద్ధం స్వీకరించిన వారే. కొంచెం ముందూ వెనకలుగా వారు శ్రీలంకకు చేరుకున్నారు. విరామం లేకుండా శ్రమించి శ్రీలంకను బౌద్ధ ద్వీపంగా మలిచిన సంఘమిత్ర, తన 79వ యేట అక్కడ తన ఆరామంలో ప్రశాంతంగా కన్నుమూసింది. అప్పటి రాజు ఉత్తియ ఎంతో భక్తి శ్రద్ధలతో స్వయంగా ఆమె అంత్యక్రియలు జరిపాడు. ఆమె భారతదేశం నుండి తీసుకుపోయిన భోధివృక్షం దగ్గరలోనే ఆమెకు అంత్యక్రియలు జరిగాయి. అక్కడే జరగాలని ఆమె బతికి ఉండగానే రాజు ఉత్తియకు చెప్పిందట! ఆయన ఆమె కోర్కెను గౌర వించాడు. ఆమె పేరుతో ఇప్పుడు అక్కడ ఒక స్థూపం ఉంది.

శ్రీలంక బౌద్ధ దేశంగా మారడానికి మరికొంత నేపథ్యం ఉంది. శ్రీలంకలోని బౌద్ధ చారిత్రక గ్రంథాల ఆధారంగా తెలిసేదేమంటే గౌతమ బుద్ధుడు శ్రీలంకను మూడుసార్లు దర్శించాడు. అక్కడ ఆయన దర్శించిన 16 స్థలాల్ని అక్కడి బౌద్ధులు పవిత్ర స్థలాలుగా భావిస్తారు. వాటిని 'సోలస్‌మస్తన' అని వ్యవహరిస్తారు. దీనికి సంబంధించిన వివరాలన్నీ 'మహావంశ'లో వర్ణించబడ్డాయి. బుద్ధుడికి జ్ఞానోదయమైన తర్వాత 9 నెలలకు మొదటి సారి శ్రీలంకకు వెళ్ళాడని, రెండోసారి ఐదేళ్ళ తర్వాత వెళ్ళాడని, చివరగా మూడోసారి జ్ఞానోదయం తర్వాత 8 ఏళ్ళకు వెళ్ళాడని ఆధారాలు చెపుతున్నాయి. మొదటిసారి 'మహియన్గామ'కు వెళ్ళి అక్కడి యక్ష జాతి వారిని ఒప్పించి, గిరి అనే ద్వీపానికి పంపించాడని, రెండవ సారి 'నాగదీప'లో అడుగుపెట్టి చులోదర-మహాదర అనే నాగ జాతి రాజుల మధ్య సింహాసనానికి (Jeweled chair) సంబంధించిన వివాదాన్ని పరిష్కరించాడనీ తెలుస్తూ ఉంది. ఇక మూడో సారి నాగవంశపు రాజు, మనియక్కిక ఆహ్వానంపై 500 మంది బౌద్ధ భిక్షులతో సహా శ్రీలంక లోని 'కెలనీయ'కు చేరాడని, అక్కడ ధమ్మం బోధించాడని ఆధారాలున్నాయి. బుద్ధుడు కాలు మోపిన పర్వతం 'శ్రీపాద'గా ప్రాచుర్యం పొంది, బౌద్ధులకు ఒక ముఖ్యమైన యాత్రా స్థలమైంది. అంతేకాదు సమంతకుట, దివగుహవ, జయశ్రీ మహాబోధి, రువన్ విలిసాయ, తుపరమయ, సిలా సిటియ, ముతియన్గన్ వంటి స్థలాలు బుద్ధుడు దర్శించాడని చెపుతారు. ఇవన్నీ ఆ కాలం నాటి స్థలాల పేర్లు. ఇప్పుడు ఆ పేర్లు కూడా మారిపోయి ఉంటాయి. దేశం పేరే మారుతూ వస్తోంది. ఒకప్పటి సిలోన్ లంక అయ్యింది. లంక శ్రీలంక అయ్యింది! మార్పు సహజం!

- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత, జీవ శాస్త్రవేత్త.


(మెల్బోర్న్ నుంచి)

ధరణి పోర్టల్ రద్దు చేసి దాని స్థానంలో 'భూమాత'ను తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రటించినట్లుగానే..ఆ దిశగా సమీక్షలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఏండ్లుగా పేరుకు పోయిన ఫైళ్ల పరిష్కారం అంత తేలిక కాదనేది తెలిసిందే. దీనిపై రేవంత్ సర్కార్ తీసుకునే నిర్ణయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ధరణిలో భూ సమస్యలు పరిష్కారానికి నోచక రైతు ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. లక్షలాది మంది రైతులు రెవెన్యూ, కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరిగి వేసారి పోయారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారు భూ బాధిత రైతులు.

ధరణి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం దారులు వెతుకుతున్నట్లు ప్రస్తుత పరిస్థితులు చూస్తే అర్థమౌతుంది. అయితే..అవి ఎంత మేరకు ఫలిస్తాయనేని రానున్న కాలంలో తేలనుంది. ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, నిర్లక్ష్యంపై సీఎం అధికారుల నుండి ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా ఉన్నత స్థాయి సమావేశంలో పలు అంశాలు ప్రస్తావించినట్లుగా తెలుస్తుంది. సీసీఎల్ఏలో 2.31 లక్షల ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నట్లు సంబంధిత అధికారి నవీన్ మిట్టల్ ప్రకటించారు. లక్షలాది మంది బాధితులు ఆన్‌లైన్‌లో పలుమార్లు దరఖాస్తు చేసుకుని ఫీజు చెల్లించారు. వాటిని పరిష్కరించక పోగా.. తిరస్కరించిన సందర్భాలు కోకొల్లలు. రైతుల నుండి ఫీజుల రూపంలో వసూలు చేసిన ఆదాయం ఎక్కడికి వెళ్లిందనేది తెలియాల్సి ఉంది. దీంతో పాటు భూ భారతి కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 83 కోట్లు దేనికి ఖర్చు చేశారనేదానిపై సమాదానం రావాల్సి ఉంది.

సీఎం రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు భూ సమస్యలే ఎక్కువగా వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్నారు

'భూమాత' కోసం ఎదురుచూపు?



రైతులు. ఆ దిశగా ప్రభుత్వ చర్యలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. గ్రామ, మండల స్థాయిలో తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరిగే వేలాది మంది రైతులు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఒకరి భూమి మరొకరికి, తప్పుగా సర్వే నెంబర్ల ముద్రణ, పట్టా భూమి ప్రభుత్వ భూమిగా, అసైన్డ్, భూదాన్, ఎండోమెంట్, వక్ఫ్ భూములు.. ఇలా ధరణిలో వందలాది రకాలుగా తప్పులు నమోదయ్యాయి. ఆ సమస్యలు గత ప్రభుత్వంలో పరిష్కారానికి నోచుకోలేదు.

ధరణి పోర్టల్‌కు ముందు.. ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ జరిగినా... వాటి మ్యుటేషన్‌ను అడ్డుకునే అధికారం తహసీల్దార్‌కు ఉండేది. కానీ, ధరణి వచ్చాక రికార్డులు సరిగ్గా ఉంటే తిరస్కరించడానికి వీల్లేదన్న నిబంధనతో ప్రభుత్వ భూముల మ్యుటేషన్ జరగకుండా అడ్డుకునే అవకాశం పోయింది. జారీ చేసిన పాస్‌పుస్తకం రద్దు చేయాలని ఎవరైనా ఆర్డీవోకు, జాయింట్ కలెక్టర్‌కు గతంలో నివేదించే అవకాశం ఉండగా... ధరణిలో ఆ అవకాశమే లేదు. ధరణి పోర్టల్‌లో కాస్తు కాలంతో పాటు పలు అంశాలు లేకుండా పోయాయి. వీటిని పరిగణలోకి తీసుకుని..రైతులకు మేలు చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెబుతున్నా..కార్యచరణలో సాధ్యసాధ్యాలపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

భూ సమగ్ర సర్వే చేపట్టి కొత్తగా ఆన్‌లైన్‌లో రికార్డు నమోదు అందజేసి రైతులకు పాసు పుస్తకాలు అందజేయాలనే డిమాండ్ ఉంది. సర్వే నెంబర్, గ్రామం యూనిట్‌గా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాలనే సూచనలు చేస్తున్నారు. అయితే..ఈ ప్రక్రియ పూర్తికి కనీసం ఏడాదికాలం పట్టే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అప్పటివరకు ధరణి పోర్టల్‌లోనే సమస్యలు పరిష్కరిస్తారా.. లేక భూమాత పోర్టల్ వచ్చాకే పరిష్కారం అవుతాయా.. అనేది ప్రభుత్వం స్పష్టం చేయాల్సి ఉంది.



- చిలగాని జనార్ధన్, 8121938106

భీతిగొలిపే తీర్పు!

రాష్ట్రపతి పాలన హయాంలో, రాష్ట్ర వ్యవహారాలపై శాసనాలు చేయాల్సింది పార్లమెంట్. అందువల్ల, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించే బిల్లుపై పార్లమెంట్ చర్చించి, ఆమోదించింది. ఇది, రాజ్యాంగంలోని 3వ అధికరణను బాహాటంగా ఉల్లంఘించడమే. రాష్ట్ర శాసనసభ అభిప్రాయానికి పార్లమెంట్ కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ రాష్ట్ర శాసనసభను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంది. పైగా, 3వ అధికరణ కింద, ఒక రాష్ట్రం ఉనికిలో లేకపోయినా చట్టం చేయవచ్చు అనే అంశాన్ని కోర్టు పరిష్కరించలేదన్నది ఇక్కడ ఒక మౌలిక అంశంగా ఉన్నది. లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం చెల్లుబాటు అవుతుందని కోర్టు సమర్థించడం భవిష్యత్తులో ఇలాంటి ప్రక్రియలకు మార్గం సుగమం చేస్తుంది.

రాజ్యాంగంలోని 370వ అధికరణ రద్దు, జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి ఉన్న రక్షణలు తొలగించి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా చీల్చడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, కార్యనిర్వాహక వ్యవస్థ అధికార దుర్వినియోగానికి రాజ్యాంగ న్యాయస్థానం ఎలా తలగ్గిందో తెలియజేసే ఓ భయానకమైన తార్కాణంగా నిలిచిపోతుంది. ఈ ఘటన జరిగిన నాలుగేళ్ళకు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఒకే రోజున ఒకదాని తరువాత ఒకటి వరుసగా ఇచ్చిన మూడు తీర్పులు దీర్ఘకాలికంగా తీవ్ర పర్యవసానాలు కలుగజేసేవిగా వున్నాయి. పైగా, రాష్ట్రాల హక్కులు, సమాఖ్యవాద మూలాలపై దాడి చేసేవిగా ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం రాష్ట్రపతి పాలనలో ఉన్నప్పుడు 370వ అధికరణను రద్దు చేస్తూ జారీ అయిన రాష్ట్రపతి ఉత్తర్వుల చెల్లుబాటును సమర్థించడం ద్వారా, జమ్మూ కాశ్మీర్ భారత యూనియన్‌లోకి విలీనమైనప్పుడు ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, వారికి తాజాగా తలపెట్టిన ద్రోహానికి సుప్రీం ఆమోదం తెలిపినట్లయింది. 370వ అధికరణను తాత్కాలిక మైనదని, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి అంతర్గత సార్వభౌమత్వం లేదని చెప్పడం ద్వారా అది ఈ పని చేసింది, అసలు జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఎందుకు ఇచ్చారనే ప్రశ్నను సర్వోన్నత న్యాయస్థానం దాటవే సింది. పైగా అటువంటి హోదా లేదా ప్రతిపత్తి తాత్కాలికం కాదని, కాశ్మీర్ ప్రజలకు రాజ్యాంగబద్ధమైన అధి కారిక సంస్థలు ఇచ్చిన పవిత్రమైన హామీలో భాగమే నన్న అంశాన్ని కోర్టు విస్మరించడం విస్తుగొలుపుతోంది. జమ్మూ కాశ్మీర్ ప్రజా ప్రతినిధుల సమ్మతితోనే ఈ ప్రత్యేక హోదా అనేది జమ్మూకాశ్మీర్ ప్రజా ప్రతినిధులతో చర్చించి అందరి సమ్మతితో రూపుదిద్దుకున్నదే ఈ ఆర్టికల్ 370. ఇది జమ్మూకాశ్మీర్ ప్రత్యేక స్వయంప్రతిపత్తికి రాజ్యాంగపరమైన హామీని ఇస్తున్నది.

ఆర్టికల్ 37అనేది జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించేందుకు ఉద్దేశించినదనే అంశాన్ని పట్టించుకోకుండా, కేంద్రా



నికి, జమ్మూకాశ్మీర్‌కు మధ్య రాజ్యాంగ సమగ్రతను పెంపొందించేందుకు ఉద్దేశించబడిందంటూ త్రిసభ్య ధర్మాసనం తరపున ప్రధాన న్యాయమూర్తి తీర్పు వెలువరించడం చాలా విడ్డూరంగా ఉంది. 370(1) కింద అధికారాన్ని రాష్ట్రపతి వినియోగించుకోవడమంటే రాజ్యాంగ సమగ్రత ప్రక్రియ సవ్యంగా సాగుతుండడంగా ధర్మాసనం పేర్కొనడం మరీ అతిశయంగా ఉంది. 370వ అధికరణ చరిత్రలోకి ఒక్కసారి తొంగిచూస్తే ఆర్టికల్ 370ని నీరుగార్చేందుకు పదే పదే యత్నాలు జరిగాయి. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇవ్వ నిరాకరించడం, రాష్ట్రాల అధికారాలను అంతకంతకూ హరించుకుంటూ పోతున్నది. రాష్ట్రపతి పాలన కింద కేంద్రం స్వయంగా నియమించిన గవర్నర్ ద్వారా వివిధ సందర్భాల్లో అది ఈ తంతును నిరాఘాటంగా సాగించింది.

ఈ తీర్పులోని మరీ దారుణమైన తర్కం ఏమిటంటే '370(3) అధికరణ కింద రాష్ట్రపతి జారీ చేసిన డిక్లరేషన్ సమగ్రత క్రమానికి పతాక సన్నివేశం'గా పేర్కొనడం. పైగా అది సరైన అధికార వినియోగం అని చెప్పడం. నిపుణులైన న్యాయమూర్తులు చేసిన ఈ వాదన 371వ అధికరణలో కొన్ని ఈశాన్య రాష్ట్రాలకు, ఇతర రాష్ట్రాలకు కల్పించిన ప్రత్యేక హక్కులు లేదా అంశాలు కూడా జమ్మూకాశ్మీర్‌కు వర్తించవని చెప్పడమే. జమ్మూకాశ్మీర్‌కు ప్రజాస్వామ్యాన్ని, స్వయంప్రతిపత్తిని దశాబ్దాలుగా నిరాకరించడానికి ఇంతకన్నా మెరుగైన సమర్థన మరొకటి లేదేమో! జమ్మూ కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీని శాసనసభగా పునర్ నిర్వచించడానికి 367వ అధికరణ సవరణను అధికారానికి లోబడనిదిగా కోర్టు పేర్కొన్నప్పటికీ, ఇది 370వ అధికరణను రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన నోటిఫికేషన్ చెల్లుబాటును ప్రభావితం చేయదని తీర్పు మరలా పేర్కొంది. ఈ తీర్పులోని మరో ప్రమాదకరమైన అంశమేమంటే, మోడీ ప్రభుత్వ నిరంకుశ, ఏకపక్ష చర్యలను సమర్థించడమే. సమాఖ్యవాదం తాలూకు పరిమితమైన అంశాలను, రాజ్యాంగంలో పేర్కొన్న రాష్ట్రాల హక్కులను హరించి వేసేందుకు మోడీ చర్యలు ఉద్దేశించబడ్డాయి. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయడానికి దారి తీసిన, 2019లో పార్లమెంట్ ఆమోదించిన జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం చెల్లుబాటుపై అభిప్రాయం చెప్పడానికి సుప్రీం కోర్టు తిరస్కరించింది.

రాజ్యాంగంలోని 3వ అధికరణ చెల్లుబాటయ్యే రీతిలోనే ఉపయోగించారా లేదా, ఒక రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంత హెూదాకు తగ్గించడానికి ఈ అధికరణను ఉపయోగించవచ్చా లేదా అన్నది ఇక్కడ విచారించాల్సిన అంశంగా వుంది. జమ్మూకాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరించబడుతుందనే సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చినందున, ఈ విషయాన్ని విచారించాలనుకోవడం లేదంటూ కోర్టు పేర్కొనడం న్యాయపరమైన బాధ్యతలను దారుణంగా ఉల్లంఘించడమే. కేంద్రం ఇచ్చిన ఈ హామీ కేవలం హామీగానే వుంది తప్ప దీనికి నిర్దిష్టమైన కాల పరిమితి అంటూ ఏమీ లేదు. అదే సమయంలో, లడఖ్ కేంద్రపాలిత ప్రాంత ఏర్పాటు సమర్థనీయమే అంటూ కోర్టు రూలింగ్ ఇచ్చింది. పైగా 2024 సెప్టెంబరుకల్లా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అంతేకానీ ఆలోగా రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని నిర్దిష్టంగా పేర్కొనలేదు. రాజ్యాంగంలోని 3వ అధికరణ ప్రకారం, ఒక రాష్ట్రం సరిహద్దును మార్చడానికి లేదా మరో రాష్ట్రంతో విలీనం చేయడానికి లేదా కొత్త రాష్ట్రం ఏర్పడేందుకు ప్రతిపాదన ఏదైనా రాష్ట్రపతి సంబంధిత రాష్ట్ర శాసనసభకు అభిప్రాయ సేకరణ నిమిత్తం పంపాల్సి వుంటుంది. రాష్ట్ర శాసనసభ నుండి సమాధానం అందిన తర్వాత మాత్రమే పార్లమెంట్ ఆ విషయంలో శాసనం చేయగలదు. జమ్మూ కాశ్మీర్ విషయంలో 356వ అధికరణను ఉపయోగించి 2018 నవంబరులో రాష్ట్ర శాసనసభను రద్దు చేశారు. అందువల్ల ఈ అంశంపై సంప్రదించాల్సిన రాష్ట్ర శాసనసభ లేదు.

రాష్ట్రపతి పాలన హయాంలో, రాష్ట్ర వ్యవహారాలపై శాసనాలు చేయాల్సింది పార్లమెంట్. అందువల్ల, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించే బిల్లుపై పార్లమెంట్ చర్చించి, ఆమోదించింది. ఇది, రాజ్యాంగంలోని 3వ అధికరణను బాహాటంగా ఉల్లంఘించడమే. రాష్ట్ర శాసనసభ అభిప్రాయానికి పార్లమెంట్ కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ రాష్ట్ర శాసనసభను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంది. పైగా, 3వ అధికరణ కింద, ఒక రాష్ట్రం ఉనికిలో లేకపోయినా చట్టం చేయవచ్చు అనే అంశాన్ని కోర్టు పరిష్కరించలేదన్నది ఇక్కడ ఒక మౌలిక అంశంగా ఉన్నది. లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం చెల్లుబాటు అవుతుందని కోర్టు సమర్థించడం భవిష్యత్తులో ఇలాంటి ప్రక్రియలకు మార్గం సుగమం చేస్తుంది. పార్లమెంట్‌లో అత్యధిక మెజారిటీ వున్న పాలక పార్టీ ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం వల్ల తలెత్తిన పరిస్థితులను ఉపయోగించుకుని ఆ రాష్ట్రంలో ఒక భాగాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం ద్వారా ఆ రాష్ట్ర హోదాను కించపరిచేలా పార్లమెంట్‌లో బిల్లును ఆమోదించవచ్చు.

> రాష్ట్రపతి పాలన హయాంలో, రాష్ట్ర వ్యవహారాలపై శాసనాలు చేయాల్సింది పార్లమెంట్. అందువల్ల, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించే బిల్లుపై పార్లమెంట్ చర్చించి, ఆమోదించింది. ఇది, రాజ్యాంగంలోని 3వ అధికరణను బాహాటంగా ఉల్లంఘించడమే. రాష్ట్ర శాసనసభ అభిప్రాయానికి పార్లమెంట్ కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ రాష్ట్ర శాసన సభను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంది. పైగా, 3వ అధికరణ కింద, ఒక రాష్ట్రం ఉనికిలో లేకపోయినా చట్టం చేయవచ్చు అనే అంశాన్ని కోర్టు పరిష్కరించలేదన్నది ఇక్కడ ఒక మౌలిక అంశంగా ఉన్నది. లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం చెల్లుబాటు అవుతుందని కోర్టు సమర్థించడం భవిష్యత్తులో ఇలాంటి ప్రక్రియలకు మార్గం సుగమం చేస్తుంది.

కేంద్రం ఏకపక్షంగా తీసుకున్న చర్యకు ఆమోదముద్ర వేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాఖ్యవాద సూత్రాలకు, కేంద్ర రాష్ట్ర సంబంధాలకు తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుంది. భారత ప్రధాన న్యాయమూర్తిగా చంద్రచూడ్ బాధ్యతలు చేపట్టినపుడు, కార్యనిర్వాహక (ప్రభుత్వ) కోర్టుగా సుప్రీం కోర్టు మారదనే అభిప్రాయం వుండేది. కానీ, దురదృష్టవశాత్తూ, ఆ ఆశ ఇప్పుడు సన్నగిల్లుతోంది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)



కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- గవర్నర్ తమిళి సై సౌందరరాజన్

నవతెలంగాణ-కందుకూరు

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలు, మహిళా పొదుపు సంఘం, కళ్యాణ లక్ష్మి పొదుపు సంఘం, తదితర మహిళా సంఘాలకు రూ.37 లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం 'మన సంకల్పం- వికసిత భారత్' కార్యక్రమం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. రాష్ట్రాలు అభివృద్ధి చెందితే.. దేశం అభివృద్ధి చెందుతుందని, తద్వారా ప్రజలు అభివృద్ధి అవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం 17 పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఎం జన్‌ధన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం స్వామిది యోజన, ఆయుష్మాన్ భారత్ పథకాలు ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. అంతకుముందు పలు శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతి హొలీ కేరీ, అడిషనల్ కలెక్టర్ గోపాల్ రెడ్డి, వివిధ రంగాల బ్యాంకు అధికారులు, ఎంపీపీ మంద జ్యోతిపాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, సింగల్ విండో చైర్మెన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకట్రాములు, స్థానిక సర్పంచ్ జ్యోతి శేఖర్‌గుప్తా, ఎంపీటీసీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

మారుతాళాలు చేస్తామని బంగారం చోరీ !

- పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఓ ఇంటి యజమాని తన బీరువా తాళాలు కనపడటం లేదని డూప్లికేట్ తాళాలు తయారు చేసే ఇద్దరు వ్యక్తులను తీసుకొస్తే.. అతని కండ్లు కప్పి బీరువాలో ఉన్న బంగారం కొట్టేశారు దుండగులు. ఈ ఘటన హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కళ్యాణ్‌నగర్ ఫేస్ 1 ప్రాంతానికి చెందిన పి.సత్యనారాయణ రాజు ఇంట్లో శుభకార్యం ఉందని గత నెలలో బ్యాంక్ లాకర్‌లో ఉన్న 488 గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకొచ్చి ఇంట్లో బీరువాలో భద్రపరిచాడు. అయితే, ఈనెల 10న బీరువా తీసేందుకు యత్నించగా.. తాళాలు కనిపించలేదు. దాంతో అతను మధురానగర్‌లో మారు తాళాలు తయారు చేసే ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులను ఇంటికి తీసుకొచ్చాడు. ఆ రోజు వారు ఎంత ప్రయత్నించినా బీరువా తెరుచుకోలేదు. తాళం పూర్తిగా తుప్పు పట్టిపోయిందని.. మరలా వస్తామని వెళ్లిపోయారు. మరుసటి రోజు ఇద్దరూ వచ్చి బీరువా తాళాలు రిపేర్ చేస్తున్నట్టు ప్రయత్నించి.. ఇంటి యజమానిని మంచినీళ్లు కావాలని అడిగారు. ఆయన నీళ్లు తెచ్చి ఇచ్చాడు. కొంత సమయానికి తాళం పూర్తిగా పాడై పోయిందని.. రావడం లేదని చెప్పి యజమాని వద్ద 200 రూపాయలు తీసుకొని వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా, రాజు బుధవారం యూసుఫ్‌గూడలో తాళాలు రిపేర్ చేసే మరో వ్యక్తిని తీసుకొచ్చి బీరువా తెరిపించాడు. అందులో బంగారు ఆభరణాలు కనిపించలేదు. దాంతో 10వ తేదీ వచ్చిన ఇద్దరిపై అనుమానంతో మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి నిందితులను త్వరలో అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

అందోల్‌లో దొంగల బీభత్సం

- రూ.2 లక్షల నగదు, బంగారు, వెండి ఆభరణాల చోరీ
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా అందోల్ పట్టణంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఓ ఇంటి తాళాలు పగులకొట్టి రూ.2 లక్షల నగదు తో పాటు బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. అందోల్ పట్టణానికి చెందిన కాటిగర్ సుభాష్.. కుటుంబంలో ఒకరు అనారోగ్యానికి గురవడంతో చికిత్స నిమిత్తం ఇంటికి తాళం వేసి.. హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి అందరూ వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని దుండగులు బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇంటి తాళాలు పగులకొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. రూ.2 లక్షల నగదు, రెండున్నర తులాల బంగారం, కేజీ వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం సుభాష్ ఇంటికి వచ్చే సరికి.. తాళాలు పగలగొట్టి వస్తువులు చిందరవందరగా ఉన్నాయి. దాంతో దొంగతనం జరిగినట్టు గుర్తించి.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. జోగిపేట ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ మేరకు బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

యాదాద్రి ఈఓ గీతారెడ్డి రాజీనామా

- నూతన ఈఓగా రామకృష్ణారావు



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

తొమ్మిది సంవత్సరాలుగా యాదాద్రి దేవస్థానానికి ఈఓగా కొనసాగిన గీతారెడ్డి తప్పుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఆమె రాజీనామా చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండే ఆమెను తొలగిస్తారని ప్రచారం జరిగింది. యాదాద్రి దేవస్థానం నూతన ఈఓగా రామకృష్ణారావును నియమించారు. ఈయన గతంలో యాదాద్రి ఇన్‌చార్జి ఈఓగా పనిచేశారు. గురువారమే ఆయన బాధ్యతలు స్వీకరించి పాలనాపగ్గాలు చేపట్టారు.





మేయర్ వర్సెస్ మాజీ మేయర్

'గులాబీ' పార్టీలో సీనియర్ నేతల మధ్య వివాదం

బల్దియా పనుల్లో అవినీతిపై రవీందర్‌సింగ్ ఫిర్యాదులు

- పార్టీలో ఉంటూ వెన్నుపోటు రాజకీయాలా?
- రవీందర్‌సింగ్‌పై మేయర్ సునీల్‌రావు ఫైర్







నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ స్మార్ట్‌సిటీ పనులపై బీఆర్ఎస్‌లో నేతల మధ్య వివాదం రాజుకుంది. ఏకంగా రూ.130కోట్లు చేతులు మారాయంటూ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ చేసిన ఫిర్యాదులను ఖండిస్తూ 'పార్టీలో ఉంటూ వెన్నుపోటు రాజకీయాలు చేస్తారా?' అంటూ ప్రస్తుత మేయర్ వ్యాఖ్యానించారు. 'స్మార్ట్ సిటీ పనుల్లో ఎక్కడా నిబంధనలకు వ్యతిరేకంగా పనులు చేయలేదు. గంగుల కమలాకర్, వినోద్‌కుమార్ నాయకత్వంలో టీం వర్క్‌గా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాం. కాంట్రాక్టర్లను బెదిరించే సంస్కృతి మాది కాదు. పార్టీలో ఉంటూనే వెన్నుపోటు రాజకీయాలకు దిగుతున్నారు' అంటూ మాజీ మేయర్ రవీందర్‌సింగ్‌పై ప్రస్తుత మేయర్ వై.సునిల్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురు వారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. రవీందర్‌సింగ్ తీరుపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రతి పనీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ పరిధిలోనే జరిగిందని, ప్రతి పనినీ కోర్ కటింగ్ చేసి నాణ్యత పరిశీలించాకే నివేదిక ఇస్తారని తెలిపారు. ఈ మూడు సంస్థల నుంచి రిపోర్ట్ తీసుకున్న తర్వాతే బిల్లుల చెల్లిస్తామన్నారు. ఐదేండ్లు మేయర్‌గా పని చేసిన రవీందర్‌సింగ్ కనీస జ్ఞానం లేకుండా మాట్లాడటం దారుణమన్నారు.

పని చేయకుండా బిల్లులు చెల్లించారని తమపై ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి జరి గిందని, చేతులు మారాయని నిరాధార ఆరోపణ లు సరికాదన్నారు. ఆ ఆరోపణలు నిరూపించాలని, లేదంటే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీకి వ్యతిరేకంగా చాలా చోట్ల వ్యాఖ్యలు చేసి, పార్టీకి నష్టం కలిగించాలనే కుట్రలు చేసిన వ్యక్తి నిజాయితీ గురించి మాట్లాడటం హాస్యాస్ప దంగా ఉందన్నారు. కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రూ.130కోట్ల కుంభకోణమంటూ మాజీ మేయర్ ఆరోపణలు

కరీంనగర్ స్మార్ట్‌సిటీ పనుల్లో రూ.130కోట్ల కుంభకోణం జరిగిందని మాజీ మేయర్ రవీందర్ సింగ్ సంచలన కామెంట్స్ చేశారు. ఐదు పేజీల లేఖలో అవినీతి జరిగిన అంశాలను పేర్కొంటూ రెండ్రోజుల కిందట రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శికి ఫిర్యాదు చేశారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్, జిల్లా కలెక్టర్‌ను కలిసిన రవీందర్‌సింగ్ స్మార్ట్ సిటీలో అవినీతిపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తన ఫిర్యాదుపై స్పందించి ఆన్‌లైన్‌లో కాకుండా అఫ్‌లైన్‌లో క్షేత్రస్థాయిలో పనులను సమగ్రంగా పరిశీలించిన తరువాతనే ఎంబీ రికార్డులు చేయాలన్న ఆదేశాలపై సదరు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో మళ్లీ కరోనా కలకలం..

వరంగల్ ఎంజీఎంలో 6 అనుమానిత కేసులు..?

ఖమ్మం నగరంలో ఒకటి

- ఆస్పత్రుల్లో సిద్ధం చేస్తున్న ఐసోలేషన్ గదులు



నవతెలంగాణ- మట్టెవాడ/ ఖమ్మం

మరోసారి కరోనా కలకలం సృష్టిస్తుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే రెండు దశల కోవిడ్ మహమ్మారి నుంచి కోలుకుంటున్న దశలో కొత్త వేరియంట్ మరొకటి ఉనికి లోకి రావడం రాష్ట్రంలో కలకలం సృష్టిస్తోంది. వరంగల్ ఎంజీఎంలో 6 కరోనా అనుమానిత కేసులు నమోదు కావడంతో పాటు ఖమ్మం నగరంలో ఒక కేసు నమోదవడంతో వైద్యారోగ్యశాఖ అప్రమత్తమయింది. మండల, నియోజక వర్గ కేంద్రాల్లోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కరోనా చికిత్సకు అవసరమయిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

కరోనా కొత్త వేరియంట్ రాష్ట్రంలోకి ప్రవేశించిన నేపథ్యంలో కరోనా అనుమానిత కేసులుగా పరిగణిస్తున్న కేసులకు సంబంధించి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందని వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ గురువారం తెలియజేశారు. ఒక రాట్ టెస్ట్, 6 ఆర్‌టీపీసీఆర్ నమూనాలను సేకరించి టెస్టుల కోసం ల్యాబ్‌కు పంపించామని, రాట్ టెస్ట్‌లో నెగిటివ్ రాగా, ఆర్‌టీపీసీఆర్ టెస్టుల ఫలితాలు రావాల్సి ఉందని తెలిపారు. ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, గతంలో కరోనాను ఎంజీఎం ఎదుర్కొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. కోవిడ్ పేషెంట్లకు కావలసిన వైద్య సదుపాయాలను సిద్ధం చేశామని, వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో తొలి కరోనా కేసు నమోదైంది. ఆపరేషన్ చేయించుకునేందుకు ఆస్పత్రికి వచ్చిన ఓ 55 ఏండ్ల వ్యక్తికి వివిధ రకాల పరీక్షలతో పాటు కోవిడ్ టెస్టు నిర్వహించగా పాజిటివ్ ఉన్నట్టు తేలింది. కోవిడ్ లక్షణాలు లేకపోవడంతో మందులిచ్చి వారం రోజులు ఇంటిదగ్గర ఉండవలసిందిగా చెప్పినట్టు సూపరెంటెండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. కాగా, జిల్లాలో కరోనా పాజిటివ్ కేసు చివరిసారిగా ఈ ఏడాది మే 17న నమోదైంది. ఆ తర్వాత కోవిడ్ ప్రభావం లేకపోవటంతో పరీక్షలు నిలిపివేయడంతో పాటు ఐపీ వార్డులను కూడా మూసివేశారు. ఏడు నెలల తర్వాత మళ్లీ కేసు నమోదు కావడంతో సేవలు ప్రారంభమయ్యాయి.

దేశంలో 400 మైన్స్‌కి టెండర్లు

ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా కేంద్రం

- టెండర్ల ద్వారానే రాష్ట్రానికి ఆదాయం : కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి కాంతారావు



నవతెలంగాణ-తాండూర్ రూరల్

దేశంలో ఇప్పటివరకు 400 మైన్స్‌కి టెండర్లు వేసినట్టు తెలంగాణలో ఇప్పటికీ నూతనంగా ఒక్క టెండర్ కూడా వేయలేదని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి కాంతారావు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్‌కోట సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీని సీఎండీ సంజయ్ బంగ్లా, జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్, గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా అభివృద్ధి అధికారి పీడీ కృష్ణన్, మైండ్స్ ఏడీ జాకప్, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి సిమెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న విషయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఆదాయం రావాలంటే కచ్చితంగా నూతనంగా టెండర్లు వేయాలని అన్నారు. అక్రమంగా మైన్స్ తవ్వకాలు ఎవరైనా జరిపితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమంగా నడుస్తున్న గనులకు లీగల్‌గా అనుమతులు కల్పించి టెండర్లు వేసే యోచనలో కేంద్రం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 400 మైన్స్‌కి టెండర్లు వేయగా ఆంధ్రప్రదేశ్ 70, ఒడిశా 60 మైన్స్‌కి టెండర్లు వేసినట్టు తెలిపారు. టెండర్ల ద్వారా ఒడిశాకు రూ.40 వేల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. తెలంగాణలో ఇప్పటివరకు ఒక్క టెండర్ కూడా వేయలేదని చెప్పారు. అస్సాంలో జోకాజాన్, హిమాచల్‌లో రాజ్బాన్, తెలంగాణలో కరణ్‌కోటాలో కేంద్ర సిమెంట్ ఫ్యాక్టరీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో అస్సాం, హిమాచల్‌లో 500 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంటే.. తెలంగాణలోని కరణ్‌కోటలో మాత్రం మూడు వేల మెట్రిక్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి అవుతుందన్నారు. రాష్ట్రానికి మరింత ఆదాయం పెరగాలంటే లీగల్‌గా మైన్స్‌ను పెంచి నూతనంగా టెండర్లు వేసే ప్రక్రియ కొనసాగించే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సూచనలు చేస్తుందన్నారు. దీని ద్వారా మరింత ఆదాయం పెరిగి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జీఎం మహేస్, ఏటీఎం అమిత్ రంజన్, తాండూర్ తహసీల్దార్ తారాసింగ్, ఆర్ఐ రాజురెడ్డి. వివిధ శాఖల అధికారులు, సీసీఐ సిమెంట్, పెన్నా సిమెంట్ మేనేజ్‌మెంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గజగజ వణికిస్తున్న చలి

- కొమ్రంభీం జిల్లాలో 6.6 డిగ్రీలు
- ఈ ఏడాది ఇదే అత్యల్పం
- 18 జిల్లాల్లో 10 డిగ్రీల లోపే కనిష్ట ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో చలి పంజా విసురుతున్నది. గజగజ వణికిస్తున్నది. కొమ్రంభీం అసిఫాబాద్ జిల్లాలో గురువారం అత్యల్పంగా 6.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ఇదే. 18 జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రలు 10 డిగ్రీల లోపే నమోదయ్యాయి. దీంతో తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ఆ జిల్లాలను ఆరెంజ్ హెచ్చరిక జాబితాలో చేరింది. ఆ జాబితాలో కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్, సిద్దిపేట, సంగారెడ్డి, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల, వరంగల్, హనుమకొండ, రాజన్నసిరిసిల్ల, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ములుగు, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలున్నాయి. చాలా జిల్లాలో గతం రోజుతో పోలిస్తే కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి నాలుగు డిగ్రీల మేరకు తగ్గాయి. శుక్రవారం కూడా పలు జిల్లాల్లో పది డిగ్రీల లోపే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని టీఎస్‌డీపీఎస్ నివేదిక పేర్కొంది. తెలంగాణ మీదుగా ఉత్తరం, ఈశాన్యం దిశల నుంచి చల్లని గాలులు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

ఓయూలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రతుల దహనం

- నిరుద్యోగ భృతిపై నిరసన



నవతెలంగాణ- ఓయూ

ఓయూలో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రతులను దహనం చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో నిరుద్యోగు లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వరకు ప్రతి నెలా రూ.4000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెప్పి.. ఇప్పుడు చెప్పలేదనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలలోగానీ మ్యానిఫెస్టోలోగానీ నిరు ద్యోగ భృతి గురించి ఎక్కడా చెప్పలేదని అనటాన్ని నిరసించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ.. 1.8 శాతం నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరు ద్యోగ భృతి ఎగ్గొట్టాలని చూస్తే భరతం పడతామని హెచ్చరించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడెక్కడ ఉన్నాయో శ్వేత పత్రం విడుదల చేసి.. వాటి భర్తీకి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం కొద్దిమంది ఓయూ నాయకులు కాంగ్రెస్ నేతలకు బానిసలు కావచ్చుగానీ ఓయూ మాత్రం ఎప్పుడూ ప్రతిపక్షంగానే ఉంటుందని వెల్లడించారు. కేయూ జేఏసీ నేత మేడారపు సుధాకర్ నేత, ఓయూ నిరుద్యోగ జేఏసీ నేతలు దుర్గం వినోద్, బూసిపాక గణేష్ మాదిగ, పట్ల నాగరాజు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

- లోన్‌యాప్ వేధింపులే కారణమా..?

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే తమ కుమారుడు లోన్‌యాప్ వేధింపులతోనే ఉరేసుకున్నట్టు మృతుని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. శివ(25) ప్రయివేటు ఉద్యోగం చేస్తూ ఎల్లారెడ్డిగూడ అంబేద్కర్‌నగర్‌లో తన తల్లిదండ్రులు ఎం వెంకటేష్, భవానీలతో కలిసి కిరాయి ఇంట్లో నివసిస్తున్నాడు. బుధవారం రాత్రి 7 గంటలకు శివ తల్లిదండ్రులు బోరబండలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి రాత్రి 9 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంటి లోపల గడియ పెట్టి ఉంది. వారి కుమారునికి ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. అనుమానం వచ్చిన తండ్రి తలుపులు బలవంతంగా తెరిచి ఇంటిలోపలికి వెళ్లి చూడగా శివ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించాడు. దాంతో వారు వెంటనే అతనిని కిందికి దించి సమీపంలోని అమీర్‌పేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే శివ మృతి చెందినట్టు నిర్ధారించారు. అనంతరం మృతుని తల్లిదండ్రులు మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు.. మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. కొంతకాలంగా తన కుమారుడు క్రికెట్ బెట్టింగులు ఆడి, లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకున్నాడని తెలిపారు. అయితే లోన్ యాప్‌ల వారు వేధిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, వారి వల్లే తన కుమారుడు భయపడి ఉరివేసుకొని ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా అని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

హిజ్‌బుల్లాతో ఇజ్రాయిల్ యుద్ధానికి సిద్ధమా...?



ప్రపంచ గమనం

నెల్లూరు నరసింహారావు

ఇజ్రాయిల్-లెబనాన్ సరిహద్దులో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పూర్తి స్థాయి యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని తెలుస్తోంది. అంతకుముందు ఇజ్రాయిల్ పైన హిజ్‌బుల్లా దాడిచేస్తుందని అందరూ భావించారు. తమ ఉత్తర సరిహద్దులో యుద్ధానికి ఇజ్రాయిల్ సిద్ధపడటంలేదని కూడా అందరూ భావించారు. అయితే ఇజ్రాయిల్ దక్షిణ లెబనాన్ లో యుద్ధానికి సిద్ధపడుతున్నట్టు అర్థమౌతోంది. లిటాని నది తీరానికి లెబనీస్ షియా హిజ్‌బుల్లా యోధులు ఉపసంహరించుకోకపోతే వారిపై దాడిచేయటానికి ఇజ్రా యిల్ వెనుకాడబోదని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోయావ్ గాల్లన్ట్ ప్రకటించాడు. దక్షిణ లెబనాన్ పైన దండయాత్ర చేసే ప్రణాళిక ఇజ్రాయిల్ దగ్గర ఉందని లండన్ టైమ్స్ రాసింది. హిజ్‌బుల్లాను ఇజ్రాయిల్ సరిహద్దు నుంచి 20కిలోమీటర్ల దూరంలోవున్న లిటాని నది ఒడ్డుకు హిజ్‌బుల్లాను వెనక్కి నెట్టాలనే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడి ఉంటుంది.

ఒకవైపు హిజ్‌బుల్లా దాడిచేయగలదు కానీ పూర్తి స్థాయి యుద్ధం చేయజాలదని ఇజ్రాయిల్ ప్రచారం చేస్తోంది. ఈ అంచనాకు మద్దతుగా హిజ్‌బుల్లా నాయకుడు సయ్యద్ హస్సన్ నస్రల్లా ఈ మధ్యకాలంలో చేసిన ఉపన్యాసాన్ని ఉటంకిస్తున్నారు. ఆ ఉపన్యాసంలో పాలస్తీనా సమస్యపట్ల తనకు అంతగా పట్టదన్నట్టు ఆయన చెప్పాడని, ఐక్యరాజ్య సమితిలో ఇరాన్ ప్రతినిధులు కూడా తమ దేశంపైన దాడి జరిగితే తప్ప ఇరాన్ ఇజ్రాయిల్ తో ప్రత్యక్షంగా తలపడబోదని చెప్పినట్టు ఇజ్రాయిల్ ప్రచారం చేస్తోంది. మరోవైపు హిజ్‌బుల్లాను ఇజ్రాయిల్ పట్టించుకోవటంలేదని చెప్పజాలమని పేర్కొంటున్నారు. హిజ్‌బుల్లా సామర్థ్యం తెలిసే ఇజ్రాయిల్ లెబనాన్ సరిహద్దుకు సమీపంలోగల ఆవాసాలన్నింటినీ ఖాళీ చేయటం జరిగింది. ఈలోపు ఇజ్రాయిల్ ప్రధాన మద్దతుదారైన అమెరికా ఘర్షణను యుద్ధంగా పరిణమించకుండా చూడాలని ఇరాన్ పైన వత్తిడి తెస్తోంది. ఇరాన్‌కు ఆర్థికంగాను, రాజకీయంగాను ప్రాధాన్యతగల దేశమైన చైనా కూడా పరిస్థితిని చేయిదాటనీయవద్దని ఇరాన్ ను కోరుతోంది.

అంతిమంగా ఇజ్రాయిల్ హమస్ పైన చేస్తున్న యుద్ధం ముగియకముందే హిజ్‌బుల్లా పైన దాడి చేస్తే జరిగే పర్యవసానాల గురించి ఇజ్రాయిల్ ఆందోళనకు గురౌవుతోంది. బహుశా ఇది ఇరాన్ ప్రతిస్పందనలను తెలుసుకునేందుకు ఉద్దేశింపబడిన పథకం అయివుంటుంది. ఒకవేళ అటువంటి ప్రణాళికే గనుక ఉండివుంటే, ఆ ప్రణాళికను ఇజ్రాయిల్ అమలు చేయటానికి సిద్ధపడితే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. హిజ్‌బుల్లా కంటే చాలా చిన్నదైన హమాస్‌ను పూర్తిగా ఓడించటం కుదరని ఇజ్రాయిల్ హిజ్‌బుల్లా, హమాస్ లపైన ఏకకాలంలో యుద్ధం చేయటం క్లిష్టంగా మారుతుందనటంలో సందేహం లేదు. లెబనాన్ పైన ఇజ్రాయిల్ దాడి చేయనున్నదనే వార్తలు వెలువడుతుండగా, దీనికి సమాంతరంగా ఎర్ర సముద్రంలో నౌకా రవాణాను స్తంభింపజేసిన యెమినీ హౌతీస్ పైన అమెరికా యుద్ధానికి సిద్ధమౌతోంది. అమెరికా యెమెన్ పైన యుద్ధానికి సిద్ధపడుతోందని డిసెంబర్18న అమెరికా మాజీ ఇంటెల్లిజెన్స్ అధికారి స్కాట్ రిట్టర్ అన్నాడు. అదే రోజున ఎర్ర సముద్రంలో యెమెనీ హౌతీలు చేస్తున్న దాడులను తిప్పికొట్టి నౌకా రవాణాను సురక్షితం చేయనున్నట్టు అమెరికా రక్షణ కార్యదర్శి లాయడ్ ఆస్తిన్ ప్రకటనను పెంటగాన్ వెబ్ సైట్ ప్రచురించింది.

మరోవైపు అదే అమెరికా రక్షణ కార్యదర్శి ఆస్తిన్ ఇజ్రాయిల్ ను దర్శించి ప్రధాని బెంజమిన్ నెతాయ్యాహు యుద్ధ వ్యూహాన్ని మార్చుకోవాలని వత్తిడి చేశాడు. అలా జరగకపోతే ఇజ్రాయిల్ "వ్యూహాత్మక ఓటమి"పాలవుతుందని ఆయన హెచ్చరించాడు. పాలస్తీనాలో జరుగుతున్న ఘటనలతో తాము విసిగిపోయామని అంతకుముందు కూడా అమెరికా ఇజ్రాయిల్ కి స్పష్టం చేసింది. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్ననరమేధం ఇజ్రాయిల్, అమెరికా, యూరోపియన్ యూనియన్ ల ప్రతిష్టను దెబ్బతీస్తోంది. పాలస్తీనాపైన ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో వేలాది మంది పసి పిల్లలు, పౌరులు చనిపోవటం అమెరికా, ఐరోపా ద్వంద ప్రమాణాలకు, నైతిక దివాళాకోరుతనానికి ప్రతికగా ఉంది. దానితో ఉక్రెయిన్ లో రష్యా చేస్తున్నయుద్ధాన్ని విమర్శించే అవకాశాన్ని పశ్చిమ దేశాలు పోగొట్టుకుంటున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ దాడులను త్వరగా ముగించి యుద్ధాన్ని పాలస్తీనాకు ఆవల విస్తరించకుండా చూడాలని అమెరికా కోరుతున్నట్టు నిష్ణాతులు భావిస్తున్నారు.

బిజినెస్

ఖాతాదారులకు సంపూర్ణ సేవలందించడమే లక్ష్యం

- సెంట్రల్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవంలో అధికారులు



హైదరాబాద్ : తమ ఖాతాదారులకు నాణ్యమైన, సంపూర్ణ బ్యాంకింగ్ సేవలు అందించడానికి తమ సంస్థ అంకితభావంతో ఉందని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు తెలిపారు. గురువారం ఆ బ్యాంక్ 113వ వ్యవస్థాపక దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనాథలు, రోగులకు పళ్లు, బట్టలు దానం చేశారు. ముంబయిలోని కార్పొరేట్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో ఆ బ్యాంక్ ఎండి, సిఇఒ ఎంబి రావు పాల్గొని.. ఉద్యోగులను, వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. బ్యాంక్ ఉన్నతికి పాల్పడుతున్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ రీజియన్‌లోనూ వ్యవస్థాపక దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. బ్యాంక్ వ్యవస్థాపకులు సర్ సొరబ్జి పొచక్నవాలాను గుర్తు చేసుకున్నట్లు ఆర్‌ఎసి చీఫ్ మేనేజర్ ఎల్ చేతన్ కుమార్ తెలిపారు. వరంగల్, కాజీపేట్ ప్రాంతాల్లో పేదలు, అనాథలకు పలు సహాయక కార్యక్రమాలు చేపట్టడంతో పాటుగా.. కస్టమర్ మీట్‌ను ఏర్పాటు చేశారు. తమపై విశ్వాసం ఉంచిన ఖాతాదారులకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

లావా నుంచి కొత్త స్టార్మ్ 5జి మోడల్



న్యూఢిల్లీ : దేశీయ మొబైల్ తయారీ సంస్థ లావా కొత్తగా లావా స్టార్మ్ 5జి మోడల్‌ను విడుదల చేసింది. 6.78 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ వెనుకవైపు 50 ఎంపి ప్రధాన కెమెరా, 8ఎంపి అల్ట్రా వైడ్ కెమెరా, సెల్ఫీ కోసం 16 ఎంపి కెమెరాతో ఆవిష్కరించింది. 5000 ఎంఎహెచ్ ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీ సహా మైక్రో ఎస్‌డి కార్డ్ ద్వారా స్టోరేజీని 1 టిబి వరకు పెంచుకోవడానికి వీలుంది. 8జిబి, 128 జిబి వేరియంట్ ధరను రూ.13,499గా నిర్ణయించగా.. ప్రారంభ ఆఫర్ కింద కే.11,999కే అందిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది.

ఏడాదిలో మరో 80 స్టోర్లు తెరుస్తాం

- మ్యాగ్నిఫ్లెక్స్ ఇండియా ఎండీ వెల్లడి

హైదరాబాద్ : ఇటలీకి చెందిన ప్రముఖ మాట్రిసెస్ బ్రాండ్ మ్యాగ్నిఫ్లెక్స్ ఇండియా వచ్చే ఏడాది కాలంలో దేశంలో కొత్తగా 80 స్టోర్లు తెరువాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ఎండీ ఆనంద్ నిచాని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన కొత్త ఎర్గో ట్రై ఎలక్ట్రిక్ బెడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బెడ్ ధర రూ.3 లక్షలుగా తెలిపారు. ప్రస్తుతం దేశంలోని 29 నగరాల్లో తమకు 86 అవుట్‌లెట్‌లు ఉన్నాయని తెలిపారు. ఏడాదిలో రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం తెలుగు రాష్ట్రాలు సహా ఇతర ప్రాంతాల్లో ఫ్రాంచైజీలకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. తమ లగ్జరీ బ్రాండ్ పోర్టుపోలియోలో12 మోడల్స్ ఉన్నాయన్నారు. వీటి ధరల శ్రేణి రూ.85వేల నుంచి రూ.6 లక్షలుగా ఉందన్నారు.

కార్పొరేట్ సంస్థలకు ఎన్‌పీఎస్‌పై అవగాహన

హైదరాబాద్ : కార్పొరేట్ సంస్థల్లో ఎన్‌పిఎస్‌పై అవగాహన పెంచేందుకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్‌డీఏ) దేశవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తోంది. ఇటీవల ఫిక్కీ సహకారంతో పిఎఫ్ఆర్‌డిఎ హైదరాబాద్ కేంద్రంగా వివిధ కార్పొరేట్ల సమక్షంలో నూతన పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్)పై ఒక కార్యక్రమాన్ని నిర్వహించినట్టు పేర్కొంది. ఈ కార్యక్రమంలో పీఎఫ్ఆర్‌డీఏ శాశ్వతకాల సభ్యురాలు మమతా శంకర్ ముఖ్య వక్తగా పాల్గొన్నారని తెలిపింది. తగినంత పెన్షన్ కవరేజీ ఆవశ్యకతను ఆమె వివరించారని ఆ వర్గాలు తెలిపాయి. ఈ సదస్సుకు 50 కార్పొరేట్ సంస్థల నుంచి 120 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

ఫ్లాష్‌తో 30 నిమిషాల్లో డెలివరీ : షాడోఫాక్స్

న్యూఢిల్లీ : లాజిస్టిక్స్ సంస్థ షాడోఫ్యాక్స్ కొత్తగా 30 నిమిషాల్లోనే వస్తువులను డెలివరీ చేయడానికి ఫ్లాష్ బై షాడోఫాక్స్‌ను పరిచయం చేసినట్టు తెలిపింది. ఇది వ్యాపారులు, వినియోగదారులు తక్షణ డెలివరీ సేవలను పొందడానికి అనుమతిస్తుందని పేర్కొంది. తక్కువ ఖర్చుతో కూడిన చివరి మైల్ డెలివరీ పరిష్కారాలను అందించడం ద్వారా డుంజో ను ముందుకు తీసుకువెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం 50కి పైగా నగరాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చామని షాడోఫ్యాక్స్ కో ఫౌండర్ ప్రహర్ష్ చంద్ర పేర్కొన్నారు.

బజాజ్ ఆటో 'పల్సర్ మోనియా' కార్యక్రమం

ముంబయి : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో తాజాగా బజాజ్ పల్సర్ మేనియా మాస్టర్స్ ఎడిషన్‌ను నిర్వహించినట్లు తెలిపింది. ముంబయిలో జరిగిన ఈ కార్యక్రమానికి 100 నగరాల నుంచి 2500పైగా మంది హాజరయ్యారని పేర్కొంది. ఇందులోని ప్రముఖ కళాకారులచే స్పెల్ బౌండింగ్ ప్రదర్శనలు, మైమర్చిపోయే స్టంట్ షోలు, వివిధ వినోద కార్యక్రమాలు వీక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకున్నాయని ఆ సంస్థ తెలిపింది.

గౌడ సత్రం నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేములవాడ గౌడ సత్రం నిర్మాణానికి రూ.30 లక్షల విరాళం అందజేయనున్నట్టు గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో శ్రీరాజరాజేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా మొదటి దఫాగా రూ.11 లక్షలను గౌడ సత్రం నిర్మాణ పర్యవేక్షకులు వుంజాల హరిచరణ్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు ప్రేమ్‌దాస్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలగౌని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్ రిపేరు షురూ!

సమస్యల శాశ్వత పరిష్కారంపై సర్కారు దృష్టి

- సమాచార సేకరణలో రెవెన్యూ యంత్రాంగం
- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 2.31 లక్షలు
- డిజిటల్ సంతకం కోసం 1.8 లక్షల ఎకరాలు
- 130 రకాలకుపైగా రెవెన్యూ సమస్యలు పాస్‌బుక్‌ల కోసం యాజమానుల నిరీక్షణ





నవతెలంగాణ - బోనకల్

ధరణి పోర్టల్‌తో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ధరణి వ్యవస్థలోని లోటుపాట్లను సవరిస్తూ, భూ సమస్యలకు తక్షణ, శాశ్వత పరిష్కారం కల్పించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఇందుకోసం ధరణిపై సమగ్ర నివేదిక అందజేయాలని ఉన్నతాధికారులనూ ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ యంత్రాంగం జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను సేకరిస్తోంది. ధరణి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి ఎజెండాలోనూ చేర్చింది. ఇప్పుడు అమలుకూ పూనుకుంది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి సమస్యలపై సీఎం దృష్టి సారించారు. ఇటీవలే ఈ అంశంపై రెవెన్యూ శాఖ, ఇతర శాఖల మంత్రులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ అంశాల్లో ప్రావీణ్యం ఉన్న విశ్లేషకులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ధరణి అమలవుతున్న తీరు, విధి విధానాలను ఉన్నతాధికారులు వివరించారు. రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను రెవెన్యూ విశ్లేషకులు ముఖ్యమంత్రికి వివరించారు. దాంతో ధరణిపై సమగ్ర నివేదిక అందజేయాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. రెవెన్యూ యంత్రాంగం ఈ మేరకు ఏ మాడ్యూల్‌లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయంటూ ఆరా తీస్తోంది. కోర్టు పరిధిలో ఉన్న భూములు, పీవోబీ జాబితాలో ఉన్న భూముల వివరాలను గ్రామం, మండలాల వారీగా అధికారులు సేకరిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకొని ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్ రద్దు చేసుకున్న వారు ఎంతమంది? వారిలో ఎంత మందికి డబ్బులు తిరిగి చెల్లించారు? ఎంత మందివి ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి? వంటి అంశాలతో జాబితాను సిద్ధం చేస్తున్నారు. ధరణికి ముందు, ధరణి తరువాత ఉన్న అసైన్డ్ భూమి, భూదాన్, ఎండోమెంట్, వక్ఫ్ భూములు, పీవోబీ, ఎవాక్యూ ప్రాపర్టీ భూములను రెవెన్యూ అధికారులు గుర్తిస్తున్నారు. ప్రభుత్వ భూములు, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారన్నది కూడా సేకరిస్తున్నారు.

చిన్న సమస్య పరిష్కారానికి సీసీఎల్ఏ వద్దకు..!

ప్రస్తుతం సర్వే నంబరు మిస్సింగ్, ఎక్స్‌టెన్షన్ కరెక్షన్ చేయాలంటే ఆ ఫైలు సీసీఎల్ఏ వరకు వెళ్లాల్సి వస్తోంది. డిజిటల్ పాస్‌బుక్ మొదటి పేజీలో తప్పులు సరిచేయించుకోవాలంటే కలెక్టర్‌ను ఆశ్రయించాలి. ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లను సరిచేయించుకునేందుకు యజమానులు నెలల తరబడి అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అంతేకాకుండా ప్రతి సమస్య పరిష్కారానికీ దరఖాస్తు చేసేటప్పుడు చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. రెవెన్యూ రికార్డులను కంప్యూటర్‌లో అప్‌డేట్ చేసేటప్పుడు ప్రభుత్వం (అధికారులు) చేసిన తప్పులను వారే సరిదిద్దాలి. అలాంటిది తామెందుకు రుసుము చెల్లించాలని భూ యజమానులు ప్రశ్నిస్తున్నారు. ఉన్న ఇబ్బందులకు తోడు ఈ ఫీజులతో తమపై ఆర్థిక భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణి రావడానికి ముందే కొందరు రైతులు, భూ యజమానులు సమస్యలు ఎదుర్కొంటుండగా ధరణి అమల్లోకి వచ్చాక కొత్త సమస్యలు వాటికి జత అయ్యాయి. దాంతో ధరణి బాధితుల సంఖ్య రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది.

పెండింగ్ దరఖాస్తులు 2.31 లక్షలు

రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం ధరణి పోర్టల్‌లో ప్రస్తుతం 1 నుంచి 33 వరకు టెక్నికల్ మాడ్యూల్స్ (టీఎం) ఉన్నాయి. ఈ మాడ్యూళ్లలో పరిష్కారం కోసం చేసుకున్న 2.31 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 1.8 లక్షల ఎకరాల భూములకు సంబంధించి డిజిటల్ సంతకాల (డీఎస్) కోసం భూ యాజమానులు ఎదురు చూస్తున్నారు. ధరణి పోర్టల్ అమల్లోకి రాకముందు 75 రకాల భూ సమస్యలు ఉంటే, ధరణి వచ్చాక ఆ సమస్యల సంఖ్య 130కి పెరిగిందని భూ సమస్యల పరిశీలకులు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఇవే కాకుండా సాదా బైనామా కోసం 9.5 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్‌లో ప్రస్తుతం అవకాశం లేదు. అమల్లోకి తెచ్చిన ఆర్వోఆర్ - 2020 చట్టంలో చిన్నపాటి సవరణ చేస్తే సాదాబైనామా కోసం నిరీక్షిస్తున్న లక్షలాది మంది బాధితుల దరఖాస్తులకు విముక్తి కలుగుతుందని భూ చట్టాల విశ్లేషకులు, ప్రముఖ న్యాయవాది సునీల్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం ధరణి ఆన్‌లైన్‌లో నమోదైన భూముల వివరాలు, యాజమానుల పేర్లు, ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలకు సంబంధించిన సమాచారానికి పూర్తి స్థాయి బాధ్యులు ఎవరు అన్న ప్రశ్న



తలెత్తుతోంది. వీటికి సంబంధించిన మాన్యువల్ రికార్డులు లేకపోవడంతో ఎప్పుడైనా ఈ సమస్యలు రావచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకరి భూమి మరో వ్యక్తిపై నమోదై పట్టాదారు పాస్ పుస్తకం పొందితే.. ఆ పాస్‌పుస్తకాన్ని రద్దు చేసే అధికారం ఏ అధికారికీ లేదు. బాధితుడు కేవలం కోర్టుకెళ్లి తేల్చుకోవాల్సి ఉంటుంది. కాగా పీవోబీ జాబితాలో నమోదైన పట్టా భూములను అందులో నుంచి తొలగించేందుకూ బాధితులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రతి నిర్ణయమూ పారదర్శకంగా ఉండాల్సిందే

ప్రాజెక్టులపై సమగ్ర నివేదికకు సీఎం రేవంత్ ఆదేశం

- వ్యవసాయ, సాగునీటి శాఖల సమీక్ష



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సాగునీటి రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పారదర్శకంగా ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తన జూబ్లీహిల్స్ నివాసంలో వ్యవసాయ, నీటి పారుదల శాఖలపై సంబంధిత మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష చేశారు. 1956 నుంచి 2014 వరకు, 2014 నుంచి 2023 వరకు నిర్మించిన ప్రాజెక్టులు, వాటి నిర్మాణ వ్యయాలు, ప్రాజెక్టుల వారీగా సాగులోకి తెచ్చిన ఆయకట్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన మార్గదర్శకాలు, పూర్తి సమాచారం ప్రజలకు తెలియజేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని రకాల లెక్కలు పూర్తిగా ఉండాల్సిందేనని సూచించారు. ప్రజలకు తెలియకుండా దాచిపెట్టే ప్రయత్నం చేయొద్దనీ, ఒకవేళ అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ప్రతి అంశాన్ని ప్రజలకు చెప్పడం వెనుక ఉద్దేశ్యం పారదర్శకత కోసమేనని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండి నిజాలను ప్రజలకు చెప్పాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి పూర్తి స్థాయి నివేదికను తనకు అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

రాష్ట్రపతి నిలయంలో సాంస్కృతిక ప్రదర్శనలు

- హాజరైన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, గవర్నర్ తమిళిసై, మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలోని మెట్లబావి వేదికగా గురువారం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువ ప్రతిభావంతులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. రాఘవరాజ్ భట్, మంగళ భట్ ఆకృతి కథక్ కేంద్ర శిష్య బృందం కథక్ నృత్యప్రదర్శనను చేసింది. డాక్టర్ అశోక్ గుర్జాలే ఆరభి వాయిలిన్ స్కూల్ శిష్య బృందం బ్రహ్మమురారి, వాతాపి గణపతి గానాలపై చేసిన వాయిలిన్ ప్రదర్శనలు ఆహుతులను మంత్ర ముగ్ధులను చేసాయి. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం నూతనం ప్రారంభించిన మేజ్ గార్డెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించారు. రంగురంగుల లైట్లతో ఏర్పాటు చేసిన అందమైన మ్యూజికల్ ఫౌంటెన్‌ను ఆస్వాదించారు. ప్రకృతి, కళల మిళితం చేసే ఒక ఆహ్లాదకరమైన సన్నివేశం అక్కడ నెలకొన్నది.

ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు....

- వారు మనోవేదనకు గురవుతున్నారు...
- జీవీకే ఈఎంఆర్ఐలో అమలు కాని కార్మిక చట్టాలు
- డైరెక్టర్లు, హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్ పై చర్యలు తీసుకోవాలి : లేబర్ కమిషనర్‌కు ఉద్యోగుల జేఏసీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీవీకే ఈఎంఆర్ఐలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ సర్వీస్ ప్రజా సేవకులు, ఉద్యోగుల జేఏసీ ఆరోపించింది. ఈ మేరకు గురువారం జేఏసీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు హైదరాబాద్‌లోని రంగారెడ్డి జోనల్ కమిషనర్ (లేబర్)కు ఫిర్యాదు చేశారు. తనిఖీ చేసి సంబంధిత డైరెక్టర్లతో పాటు హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. 2018 ఆగస్టు నుంచి ప్రతి రోజు 12 గంటల పాటు పని చేయించుకుంటూ వారానికి ఒక హాఫ్ మాత్రమే ఇస్తూ వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని వారు తెలిపారు. ప్రశ్నించిన ఉద్యోగులను ఇష్టం లేకపోతే మానేయాలంటున్నారని చెప్పారు. వీలైనంత త్వరగా జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

తమ జాయినింగ్ తేదీలను మార్చేందుకు అధికారులు చూస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 2018 సమ్మె కాలంలో తొలగించిన ఉద్యోగులను పాత అనుభవం ప్రకారమే వారి, వారి జిల్లాల్లో డ్యూటీలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2016లో అప్పటి జీతానికి సీటీసీపై 10 శాతం ప్రభుత్వం ఇచ్చినప్పటికీ జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ తమకు చెల్లించలేదని చెప్పారు. 2021 మే నెలలో జీతాలు పెరిగిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న కానుక రూ.4 వేలను కూడా ఉద్యోగులకు ఇవ్వలేదని తెలిపారు. ఈఎస్ఐ లేని ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ కింద కుటుంబానికి కేవలం రూ.ఒక లక్ష మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాన్ని రూ.20 లక్షలకు పెంచి, ఉద్యోగి కుటుంబానికి వర్తించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, అకాల మరణం చెందిన ఉద్యోగి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, దసరా పండుగకు ఒక నెల జీతం బోనస్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉద్యోగుల బేసిక్‌ను పే స్లిప్‌లో ఒక విధంగా, పీఎఫ్ కార్యాలయంలో మరో విధంగా చూపిస్తున్నారనీ, ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. 108 ఉద్యోగులకు, సంస్థకు మధ్యన వారధిగా ఒక గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ నిరవధిక వాయిదా

- ఈనెల 9న కొలువుదీరిన కొత్త సభ
- ఆరురోజులపాటు కొనసాగింపు
- 26.33 గంటలపాటు సభా కార్యకలాపాలు`నసభ
- అసెంబ్లీ ప్రాంగణం నుంచి రెండు గ్యారంటీలు ప్రారంభం
- ఆర్థిక పరిస్థితి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొత్తగా కొలుదీరిన రాష్ట్రంలో శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది. ఈమేరకు గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. డిసెంబర్ 21 నాటికి 64 మంది కాంగ్రెస్ సభ్యులు, 39 మంది బీఆర్ఎస్ సభ్యులు, ఎనిమిది మంది బీజేపీ సభ్యులు, ఏడుగురు ఎంఐఎం సభ్యులు, సీపీఐ సభ్యులు ఒకరు ఉన్నారని స్పీకర్ ప్రకటించారు. ఈ నెల 9న ప్రారంభమైన శాసనసభ...శాతకాల సమావేశాలు మొత్తం ఆరురోజులపాటు కొనసాగింది. గురువారం రాత్రి 7.30 గంటలకు నిరవధిక వాయిదా పడింది. ఆరురోజుల్లో 26.33 గంటలపాటు సభా కార్యకలాపాలు కొనసాగాయి. సభలో 19 మంది సభ్యులు ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను అసెంబ్లీ ప్రాంగణం నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించిన సంగతి తెలిసిందే. సభలో అత్యంత సీనియర్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఈనెల 8న ప్రొటెం స్పీకర్‌గా ఎన్నికయ్యారు. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ప్రమాణం చేయించారు. మరుసటి రోజు కొత్త శాసనసభ సభ కొలువుదీరింది. ప్రొటెం స్పీకర్ కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన ముస్లిం కావటంతో బీజేపీ ఎమ్మెల్యేలు ప్రమాణం చేయలేదు. దీంతో ఆ పార్టీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. బీజేపీ రాజ్యాంగాన్ని గౌరవించలేదనే ఆరోపణలు వచ్చాయి. కొత్త స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఈనెల 14న ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఒకటే నామినేషన్ దాఖలు కావడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన సమక్షంలో బీజేపీ సభ్యులు ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. అదే రోజు క్యాబినెట్ సమావేశమై...గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపింది. 15న గవర్నర్ తమిళిసై ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన లక్ష్యాన్ని నిర్దేశించారు. గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగాన్ని బీఆర్ఎస్ తప్పుల తడకగా పేర్కొంది. దీంతో అధికార, ప్రధాన ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలు కొనసాగాయి. 20న రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని సభకు సమర్పించింది. దీనిపై ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8.20 వరకు చర్చ కొనసాగింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు ఎవరి వాదన వారు వినిపించారు. మాటల యుద్ధం సాగింది. గురువారం విద్యుత్ రంగంపై శ్వేతపత్రాన్ని ప్రభుత్వం చర్చకు పెట్టింది. అన్ని విద్యుత్ ప్రాజెక్టులు, లోటుపాట్లు, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను అధికార పక్షం వివరించింది. చీకట్లో మగ్గుతున్న తెలంగాణ ప్రజలను తాము వెలుగులోకి తెచ్చామని బీఆర్ఎస్ పేర్కొంది. అప్పులు చేసినప్పటికీ అంతకు మించి ఆస్తులను సృష్టించామని ఆ పార్టీ సభ్యులు సభకు వివరణ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు చెప్పి, ఆ తర్వాత తమ కార్యచరణ రూపొందిస్తామని అధికార కాంగ్రెస్ ప్రకటించింది. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందంటూ కాంగ్రెస్ ఆరోపించింది. ఎన్ని ఇబ్బందులైనా సరే వంద రోజుల్లో మిగతా గ్యారంటీలను అమలు చేస్తామని భరోసా కల్పించింది.

పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దాం

- కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ పార్టీ గెలిచిందనీ, వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోపార్టీకి అపూర్వ విజయాన్ని అందించిన కార్పొరేటర్లకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫలితాలను చూసి నిరాశ చెందవద్దని సూచించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉండాలని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేసేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు.

మురుగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట:
మురుగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అధికారులు ఆదేశించారు. గురువారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బాపు నగర్‌లో రోడ్డుపైన మురుగు నీరు నిలిచి వచ్చి పోయే ప్రజలు ఇబ్బందులు తెలుసుకొని వెంటనే సానిక అధికారులను పిలిపించి సమస్యను వెంటనే తాత్కాలికంగా మరమ్మత్తులు పూర్తిచేసి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గుప్తా, గణేష్ చారి, దినేష్ గౌడ్, శ్రీకాంత్, వెంకట్రావు నాయకులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారిని చితకబాదిన సీఐ..!

వ్యాపార లావాదేవీల్లో గొడవ
సీఐపై కేసు నమోదు

నవతెలంగాణ- ముషీరాబాద్
వ్యాపార లావాదేవీల్లో గొడవ పడి రియల్ ఎస్టేట్ వ్యాపారి రాజు అనే వ్యక్తిని ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ చితకబాదిన ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రియాల్టర్ రాజుకు కొంత మొత్తంలో డబ్బులు ఇచ్చాడు. కంపెనీ రిజిస్ట్రేషన్ కోసం తన అన్న పేరును పెట్టాలని రాజును ఇన్‌స్పెక్టర్ డిమాండ్ చేశాడు. అన్న పేరు పెట్టకుండా వేరేవాళ్ళ పేరు పెట్టడంతో రాజుతో గొడవకు దిగిన సీఐ ఇచ్చిన డబ్బులు తిరిగివ్వాలని బెదిరించినట్టు బాధితులు తెలిపారు. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వక పోవడంతో ఈసీఐఎల్‌లో తనపై దాడి చేశారని రాజు తన స్నేహితుని సహాయంతో చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ గతంలో ఒక నెల రోజుల పాటు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో డిఐగా పని చేశాడు.

'ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయి'

రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్
కార్మికుల సంక్షేమం, హక్కులు, చట్టాల అమలు కోసం ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అలాగే ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, వారికి అన్యాయం చేయకుండా త్వరలో న్యాయం చేస్తామని మంత్రి చెప్పారు. ఐఎన్‌టీయుసీ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదాం మల్లేష్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులు శంకర్ లాల్ రామావత్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గురువారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించడాన్ని తాము స్వాగతిస్తున్నామని, కానీ ఆటో డ్రైవర్లకు గిరాకీలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో ఐఎన్‌టీయుసీ నాయకులు ఈ.నాగరాజు, మల్లేష్, శంకర్, బోడ్యా నాయక్, రాములునాయక్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పన అందించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లెనిన్, అశోక్ రెడ్డి
జనవరి 12న ఛలో ఢిల్లీ పార్లమెంట్.. పోస్టర్ రిలీజ్



నవతెలంగాణ - ముషీరాబాద్
దేశంలో ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, ఉపాధి కల్పన కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు లెనిన్, అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు జనవరి 12న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)16 విద్యార్థి సంఘాలు తలపెట్టిన చలో ఢిల్లీ పార్లమెంట్ వాల్ పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్, అశోక్ రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు, అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 3 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని, ఈ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ విద్యా సంస్థలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందనీ, సంవత్సరానికి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న కేంద్ర ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర విశ్వ విద్యాలయాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, జరిమానాలు విధిస్తున్నారనీ, ప్రశ్నించే గొంతుకులను నిర్బంధించే చర్యలు ప్రజాస్వామ్యంలో ఉండరాదన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయంలో నిరసన తెలిపితే రూ.20వేల జరిమానా విధిస్తామని వైస్ చాన్సలర్ సర్కులర్ జారీ చేయడం అప్రజాస్వామికమన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ఎన్‌టీఏ ద్వారా అన్ని రకాల జాతీయస్థాయి పోటీ పరీక్షలను కేంద్రమే నిర్వహించాలని చూస్తుందన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలన్నీ ఎన్‌టీఏ నిర్వహించడం ద్వారా అధికార కేంద్రీకృతమై తమిళనాడులో జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ లో అవకతవకలు జరిగిన మాదిరిగా ఇతర పోటీ పరీక్షల్లో జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్‌టీఏ అనే ఒకే గొడుగు కింద జాతీయస్థాయి పోటీ పరీక్షలు అన్నీ నిర్వహించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే జాతీయస్థాయి ఫెలోషిప్‌లు కోత విధిస్తున్నారని, ఈ కారణం చేతనే జాతీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. అందరికీ ఉచిత విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని చేపట్టబోయే చలో పార్లమెంట్ కార్యక్రమానికి ప్రజాస్వామికవాదులు అందరూ మద్దతు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, వీరేందర్, సునీల్, ప్రశాంత్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతిని అవమానించడం సిగ్గుచేటు

మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట:
ప్రజల మద్దతుతో ఎన్నికలలో గెలిచి, ప్రజల మనోభావాలను కొంతమంది ఎంపీలు దెబ్బతీయడం దారుణమని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. గౌతమ్ రావు ఘాటుగా ఆరోపించారు. పార్లమెంట్‌లో సభ నియమాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన కారణంగా పార్లమెంట్ లో సస్పెండైన ఎంపీలు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్‌ని అవహేళన చేయడం సిగ్గుచేటని నిరసిస్తూ గౌతమ్ రావు ఆధ్వర్యంలో బర్కత్‌పూర చమాన్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలిచిన ఎంపీలు పార్లమెంట్ లో ప్రజలను అవమానించడం ఘోర అవమానమని ఆయన ఆరోపించారు. సస్పెండైన ఎంపీలు మొదట క్రమశిక్షణ, సంస్కారం నేర్చుకోవాలని హితవు పలికారు. పార్లమెంట్ నియమాలను, ప్రజలను విపక్షాలు గౌరవించాలని గౌతమ్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణయాదవ్, మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు అజయ్, సూర్య ప్రకాష్ సింగ్, రాహుల్ చంద్ర, రమేష్ యాదవ్, మల్లిఖార్జున్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలి

ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర నాయకుడు ఎస్ బాలసుబ్రమణ్యం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్
ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర నాయకులు ఎస్.బాల సుబ్రమణ్యం అన్నారు. బుధవారం కోఠిలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు జీతం రాక ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ఎన్‌హెచ్‌ఎం శాఖ డైరెక్టర్ కర్ణన్, డిహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్ దృష్టి సారించి ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎన్‌హెచ్ ఎం ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

'స్విగ్గీతో భాగస్వామ్యం చేసుకున్న సింప్ల్'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్
సంవత్సరాంతపు వేడుకలకు ముందు భారతదేశపు అగ్రగామి చెక్ అవుట్ నెట్‌వర్క్ సింప్ల్ నేడు తమ మిలియన్ల మంది కస్టమర్‌లకు 1-ట్యాప్ చెక్‌అవుట్ అనుభవాన్ని అందించడానికి దేశంలోని ప్రముఖ ఆన్-డిమాండ్ కన్వీనియన్స్ ప్లాట్‌ఫామ్ అయిన స్విగ్గీతో భాగస్వామ్యాన్ని ప్రకటించినట్లు సింప్ల్ వ్యవస్థాపకులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిత్యా శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫుడ్ డెలివరీ, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, త్వరలో డైనౌట్, స్విగ్గీ జెనీలో ఇది అందుబాటులోకి రానుందన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హాలిడే సీజన్‌లో స్విగ్గీ ఆన్-డిమాండ్ సేవలకు చాలా రెట్లు పెరగడంతో ఈ భాగస్వామ్యం ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. డిసెంబర్‌లో ఐదు వారాంతాల్లో కలిసి ఆహారం, హైపర్ లోకల్ డెలివరీ కంపెనీల నుండి సేవలకు డిమాండ్ గణనీయంగా పెరగడానికి దోహదం చేస్తుందన్నారు. స్విగ్గీలో 2.9 లక్షల మంది రెస్టారెంట్ భాగస్వాముల నుండి ఆర్డర్లను చేయగలుగుతారని, సింప్ల్ 1-ట్యాప్ సౌలభ్యంతో స్విగ్గీ నుండి ఇతర సేవలను పొందుతూ స్విగ్గీ ఇన్ స్టామార్ట్ నుండి వేలాది ఉత్పత్తులను యాక్సెస్ చేయగలరని, ఎక్కువ సంఖ్యలో కస్టమర్లు ఆహారం, హైపర్‌లోకల్ డెలివరీ రంగాలతో ఆన్‌లైన్‌లో లావాదేవీలు జరుపుతున్నప్పుడు సౌలభ్యాన్ని కోరుతున్నారని ఆయన తెలిపారు.

చలికాలం ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహక



నవతెలంగాణ -సుల్తాన్ బజార్
చలికాలం ప్రజలు జాగ్రత్త పాటించాలని ఇసామియ బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహక అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రోజు రోజుకూ చలి తీవ్రత పెరగడంతో కొన్ని రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పొగమంచు కురుస్తు న్నది. సాయంత్రం నుంచి మొదలుకొని మరునాడు ఉదయం 8గంటల వరకు చలి వీస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం చాలా మంది వాకింగ్, జాగింగ్ చేస్తున్నారు. చలికాలంలో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. రోగనిరోధక శక్తి తక్కువ ఉన్న వారు జబ్బులు వారిని పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు కాబట్టి పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. చలికాలంలో వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలితో శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. చలికాలంలో వృద్ధులు, చిన్నారులు బయట తిరగకపోవడం మంచిదని చెప్పారు. తప్పనిసరైతే తలకు మఫ్లర్, మంకీ టోపీలు, ముఖానికి మాస్కులు ధరించి బయటకు రావడం మంచిదంటున్నారు. దీంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రత పాటించకుంటే దోమలు వ్యాప్తి చెంది టైఫాయిడ్, డెంగీ, చికెన్‌గున్యా, మెదడు వాపు, విషజ్వరాలు బారిన ప్రమాదం ఉంటుందన్నారు. తాగునీటి విషయంలో ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలుషిత నీరు తాగితే డయేరియా వ్యాపించే ప్రమాదకరంగా పరిణమిస్తుందని చెప్పారు. గాలి ద్వారా స్వైన్‌ఫ్లూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకే అవకాశాలు ఉంటాయన్నారు. మనిషిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి ఎక్కువగా జబ్బుల బారినపడే అవకాశం ఉంటుందని, కాబట్టి పౌష్టికాహారం, రోగనిరోధక శక్తి పెంచే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. చలికాలంలో ఏసీలు, ఫ్యాన్లు, కూలర్లు వాడకం తగ్గించాలన్నారు. జలుబు, జ్వరం, ఫ్లూ వంటివి వ్యాధులు సోకితే వెంటనే వైద్యుని సంప్రదిం చాలని సూచించారు. కాచి వడపోసిన మంచినీరు, పండ్లు, వేడివేడి ఆహారం, బలమైన ఆహార పదార్థాలు, తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ ఫ్లోరా, పిహెచ్ఎన్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

'నగరంలో ఐదో రిటైల్ స్టోర్‌ను ప్రారంభించిన తనీరా'



నవతెలంగాణ-హిమాయత్ నగర్
టాటా ఉత్పత్తి అయిన తనీరా హైదరాబాద్‌లో తన ఐదవ స్టోర్‌ను ప్రారంభించడంతో తనీరా తన వైభవాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తనీరా సీఈఓ అంబుజ్ నారాయణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశపు సుసంపన్నమైన వస్త్ర వారసత్వం సారాంశాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. చీరలు, రెడీ-టు-వేర్ బ్లౌజ్‌లు, కుర్తా సెట్‌లతో సహా ప్రామాణికమైన భారతీయ నేత వస్త్రాల పరిశీలనాత్మక శ్రేణిని అందిస్తుందని, విభిన్న వస్త్రశ్రేణిని, వివిధ ప్రాంతాల అభిరుచులను ఒకే తాటిపైకి తీసుకువస్తామన్న బ్రాండ్ వాగ్దానానికి నిజమైన నిదర్శనం తనీరా అని అన్నారు. పోచంపల్లి ఇకత్, ఉపాదా సిల్క్, కలంకారి, కంజీవరం, సౌత్ సిల్క్స్, బనారసిస్, చందేరిస్, ఇకత్స్, జమ్‌దానీలు, తుస్సార్స్ వంటి అద్భుతమైన కలెక్షన్స్ తమ స్టోర్ లలో దొరుకుతాయన్నారు. హైదరాబాద్ గొప్ప వస్త్ర సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వం భారతీయ చేనేత రంగంలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని, తద్వారా ఈ నగరం తనీరాకు ఒక ముఖ్య మైన మార్కెట్‌గా మారిందని, భారతీయ నేతల్లో అత్యుత్తమమైన వాటిని ఒకే చోట తీసుకురావాలనే అచంచలమైన నిబద్ధతతో తమ స్టోర్ ప్రామాణికమైన, విలక్షణమైన డిజైన్‌ల అసమానమైన ఎంపికలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

సమాజంలో దివ్యాంగుల పాత్ర చాలా కీలకం



బీజేపీ నేత గౌతమ్ రావు

నవతెలంగాణ-అంబర్‌పేట:
సమాజంలో దివ్యాంగులు సాధిస్తున్న విజయాలు మనందరికీ ఆదర్శమని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నల్లకుంటలోని ఫీవర్ హాస్పిటల్ నుండి బర్కత్ పుర చమాన్ వరకు వికలాంగుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి భార్య కావ్య కిషన్ రెడ్డితో కలిసి గౌతమ్ రావు అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులు ఆర్థికంగా, సామాజికంగా వృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని గౌతమ్ రావు ఈ సందర్భంగా తెలియజేశారు. వికలాంగులకు ఎదురయ్యే సమస్యలను లెక్క చేయకుండా కేవలం ఒక లక్ష్యం కోసం వారు చేసే కృషి, పోరాటం అద్భుతమని గౌతమ్ రావు కొని యాడారు. దేశంలో ఎంతోమంది వికలాంగులు గొప్ప గొప్ప విజయాలు సాధించారన్నారు. నేటి కాలంలో వికలాంగులు సాధించే విజయాలు భవిష్యత్ సమాజానికి మార్గదర్శకంగా ఉన్నాయని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, బీజేపీ నేతలు అజయ్, రమేష్ యాదవ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ డిపో-1లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్
ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలను గురువారం హైదరాబాద్ డిపో వన్ లో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపో-1 మేనేజర్ బి.కృష్ణ రెడ్డి పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎం (టి) స్వాతి, వర కుమారి, బి.యస్.రెడ్డి, జయంతి కుమార్, రమేష్ చంద్రయ్య టిఎస్ హెచ్ నిఖిల,ఈ డబ్ల్యూ బిఎ ఎంకన్న, కృష్ణయ్య, ఆర్ మెహెూషవ, కొరియర్ సిబ్బంది, ఎడీపీ గ్యారేజ్ సిబ్బంది, కండక్టర్లు డ్రైవర్లు సెక్యూరిటీ సిబ్బంది, మాణిక్యం నివాకర్ రాము నాయక్, కేస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ శాఖ డైరెక్టర్ కర్ణన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ డిఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షులు మామిడి ప్రభాకర్, కోశాధికారి క్రాంతి కిరణ్, నాయకులు శ్రీకాంత్ ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆటో కార్మికులను ఆదుకోవాలి

బీఆర్‌టీయు రాష్ట్ర కార్యదర్శి పోలే నిరంజన్



నవతెలంగాణ-అంబర్‌పేట:
నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తో హైదరాబాద్, జిల్లాలోని ఆటో కార్మికులు విపరీతంగా నష్టపోతున్నారని తెలంగాణ ఆటో మోటార్స్ అండ్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బీఆర్‌టీయు రాష్ట్ర కార్యదర్శి పోలే నిరంజన్ అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ఆటో కార్మికులుగా వ్యతిరేకించడం లేదు కానీ దానికి ప్రత్యామ్నయం చూపాలని తద్వారా ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని వారికి జీవన భృతి కింద నెలకు రూ.15వేల చొప్పున ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవకాశం కల్పించాలని, ఆటో కార్మికుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% ఫీజుకే విద్యను అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మీరు తెచ్చిన జీవో నెంబర్ 47 ను వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయిస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న, ఉపేందర్, శంకర్ గౌడ్, ఇరుగు శంకరయ్య, రంజిత్, సైదులు, రవీందర్ , రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

21 తులాల బంగారం, ఏటీఎం కార్డులు స్వాధీనం



నవతెలంగాణ - ముషీరాబాద్
తాళం వేసిన ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని ముషీరాబాద్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ చెందిన రాయపాటి వెంకట్ రావు (51) తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్నాడు. రాంనగర్ సెయింట్ జోసెఫ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డెబోర అనే మహిళ బాకారం లక్ష్మీ అనూష అపార్టుమెంట్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. రోజు లాగానే పని నిమిత్తం అందరూ ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లి వచ్చి చూసేలోగా తన ఇంటి తాళం పగలగొట్టి అల్మారాలు, సెల్ఫ్ తెరిచివుండటం గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వాళ్ళు వచ్చి చూడగా అల్మారాలు లోని బంగారు గొలుసులు, ఉంగరాలు, చెవి రింగులు, ముత్యాల గొలుసు సుమారు 23.2 తులాల బంగారం, నికర నగదు రూ. 93,000/- , బ్యాంక్ కేడిట్ కార్డులు చోరీకి గురయ్యాయని గమనించి స్థానిక ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న రాయపాటి వెంకట్రావును అదుపులోకి తీసుకొని విచారించగా వరుస చోరీలకు పాల్పడుతున్నానని నిందితుడు ఒప్పుకున్నాడు. పోలీసులు నిందితుని వద్ద నుంచి బంగారు చైన్, గాజులు గోల్డ్ రింగ్, చెవి దుద్దులు, దాదాపు 21.2 తులాల బంగారంతో పాటు ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో ఎస్ఆర్‌నగర్, కూకట్‌పల్లి పీఎస్, కేపీహెచ్‌బీ పీఎస్, పంజాగుట్ట, కుషాయిగూడ, చైతన్యపురి, సనత్‌నగర్ పీఎస్‌ల పరిధిలో మొత్తం 32 కేసులు నిందితులపై నమోదయ్యాయని పోలీసు తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

'గిరిజన పంచాయతీల మాదిరిగా దళిత గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి'

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్
తెలంగాణ రాష్ట్రంలో గిరిజన పంచాయతీల మాదిరిగా దళిత గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత పివి.రావు 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి.రావు దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం పోరాడారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షలపై చిలుకు గల ఎస్సీలకు దళిత గ్రామపంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తమ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో దళితులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సంకి ప్రసాద్, జూబ్లీహిల్స్ అధ్యక్షులు ఏనామల సుధాకర్, పి.ఎం.వర్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.56 లక్షల 40వేల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి అధ్యక్షతన సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్ చైర్మెన్ చీర్ల రమేశ్,18 మంది కౌన్సిలర్లు, ముగ్గురు కోఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. 23 వార్డులకు గాను రూ.56లక్షల 40వేల అభివద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీఎస్‌వీఎన్ త్రిల్లేశ్వర్ రావు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



సాయిరాం నగర్‌లో నివసించే బాలుడు మార్గం ఈశ్వంత్ గుండెల్లో రంధ్రంతో బాధపడుతున్నాడు. దాంతో కాప్రా డివిజన్ సాయిరాం నగర్ మాజీ వార్డ్ మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్ విషయాన్ని ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు గురువారం సైనిక్ పూరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా రూ. ఒక లక్ష యాభై వేల ఎల్‌ఓసీ లెటర్‌ను బాధితుడికి చికిత్స నిమిత్తం మంజూరు చేశారు. నవతెలంగాణ-కాప్రా

డంపింగ్ యార్డ్‌లో దుర్ఘటన.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-జవహర్‌నగర్



డంపింగ్ యార్డ్‌లో దుర్ఘటన చోటుచేసుకుంది. నగరంలోని చెత్తను తీసుకువచ్చి డంపింగ్ యార్డ్‌లో డంప్ చేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో లారీ ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్, కేశంపేట్ మండలం నిర్ధవల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ సలాం(58) టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తూ నగరంలోని చెత్తను తీసుకువచ్చి డంపింగ్ యార్డ్‌లో డంప్ చేస్తూ జీవనం సాగించేవాడు. రోజువారి మాదిరి బుధవారం రాత్రి టిప్పర్‌లో చెత్తను తీసుకువచ్చిన సలీం జాకీతో పైకి లేపుతూ ట్రాలీ వైపు చూస్తుండగా ఈ క్రమంలో మరో టిప్పర్ (భారత్‌బెంజ్) డ్రైవర్ రివర్స్ చేసే క్రమంలో అతివేగంగా దూసుకువచ్చి అబ్దుల్ సలాంను ఢీకొట్టాడు. దాంతో సలాం తలకు బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భారత్‌ంజ్ డ్రైవర్ వెంకటరమణను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అబ్దుల్ సలాం మృతితో కుటుంబసభ్యులు డంపింగ్ యార్డ్ గేటు ముందు ధర్నాకు దిగారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోడంతో కుటుంబమంతా రోడ్డున పడిందని, తగిన న్యాయం చేసి ఆదుకోవాలని ఆందోళన చేశారు. సలాం మృతి చెందడంతో కుటుంబసభ్యుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించింది.

ఎమ్మెల్యే బీరయ్యకు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-ఉప్పల్

శాసనసభ ఎన్నికల్లో కురుమ కులానికి చెందిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు శాసనసభ్యులుగా ఎన్నికవ్వడంతో ఉప్పల్ కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు నిర్వహిస్తున్న సన్మాన కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను కురుమ సంఘం ఉప్పల్ నియోజకవర్గం నాయకులు, సంఘం రాష్ట్ర కార్యదర్శిలు గోరిగే రమేష్, గోరిగే మల్లేష్ ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు రేపు కృష్ణయ్య కురుమలు గురువారం ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా కుర్మ సంఘం రాష్ట్ర నాయకులు గోరిగే రమేష్, గోరిగే మల్లేష్ మాట్లాడుతూ రాష్టంలో ఉన్న కుర్మలకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశాలు కల్పించాలని కోరారు. కురుమ సంఘం నాయకులు చౌదరపల్లి పర్వతాలు , జన్ని రఘు కురుమ, నోముల మైసయ్య కురుమ, సాగ పెంటయ్య కురుమ, గొరిగే ఐలయ్య, సోము జంగయ్య, కొల్లు ఐలయ్య, పాట రాజశ్రీలు పాల్గొని ఘనంగా సన్మానించాలని కోరారు. అదేవిధంగా ఉప్పల్ జోన్ కురుమ డాక్టర్ లకు సన్మానం చేయాలని తీర్మానించారు. కావున కురుమ సంఘం నాయకులు, యువకులు, మహిళలు, కుల బంధువులు అందరూ పాల్గొనవలసిందిగా చౌదరపల్లి పర్వతాలు, ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం నాయకులు కోరారు.

పేదలను ఆదుకుంటేనే ఆత్మాభిమానం పెరుగుతుంది



- రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు చెరుకు రమేష్
- పేదింటి యువతికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేదలను ఆదుకుంటేనే ఆత్మభిమానం పెరుగుతుందని, మానవసేవే మాధవసేవ అని తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు చెరుకు రమేష్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీకి చెందిన పేదింటి ఆడ బిడ్డ కౌసల్య పెండ్లికి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని గురువారం ఆయన ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరు సేవచేసే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి, పరమేశ్వర్, రేఖ, సుజాత, అనుష, విజయ, నాగేశ్వరరావు, నర్సింగరావు, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఏపీ సీఎం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కాప్రా

ఆంధ్రప్రదేశ్ రాష్టంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని గ్రేటర్ వైసీపీ నాయకుడు సర్వేపల్లి రవికుమార్ అన్నారు. గురువారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాప్రాలో వైసీపీ నాయకులతో కలసి అనాధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టాలు తెలుసుకునేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేసిన అనుభవంతో పేదల కష్టాల తీర్చేందుకు నవరత్నాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ఆంధ్రలో అమలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి మరో ఇరువై సంవత్సరాలు అధికారంలో ఉంటారన్నారు. నాయకులు వై.అయప్ప, కిష్టమూర్తి, సత్యానారయణ, బసవిరెడ్డి, పవన్, ప్రవీణ్ కుమార్, శంకర్ రెడ్డి, ప్రసాద్, నాగమణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీలపై సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ నగరంలో కొత్తగా నిర్మిస్తున్న 31 మురుగు నీటి శుద్ధి కేంద్రాలపై జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు గురువారం సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశానికి ఎస్టీపీల నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లా డుతూ.. ఎస్టీపీల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు

పంచాయతీ కార్మికులు పస్తులుండాలా..?

- 4 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత
- ఘట్కేసర్ ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రామ పంచాయతీ కార్మికులు 4నెలలుగా వేతనాలు అందక పస్తులుంటున్నారని, తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్ సబిత డిమాండ్ చేశారు. గురువారం ఘట్ కేసర్ ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు సీఐటీయూ ఆధ్వర్యం లో వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలో 11 గ్రామపంచాయతీలలో సుమారు 250 మంది పంచాయతీ కార్మికులు ప్రజలకు ప్రత్యక్ష సేవలు అందిస్తున్నారని తెలిపారు. అయితే వారు అతి తక్కువ వేతనంతో ఆరుగాలం శ్రమిస్తున్నారని, ఆ తక్కువ వేతనం కూడా 4 నెలలుగా రాకపోవడంతో దసరా దీపావళి వంటి పండగలలో కూడా కార్మికుల కుటుంబాలు పస్తులు ఉన్నాయన్నారు. మండలంలోని ఏదులాబాద్ మర్రిపల్లిగూడ, మాదారం గ్రామాలలో 4 నెలలుగా వేతనాలు అందలేదన్నారు. దాంతో కార్మికుల కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని గ్రామాలలో రెండు మూడు నెలల పాటు వేతనాలు అందలేదన్నారు. కుటుంబాల పోషణ, పిల్లల చదువులు, వైద్య సమస్యలు చాలా ఇబ్బందిగా మారయన్నారు. తక్షణమే జిల్లా పంచాయతీ అధికారితో, సర్పంచులతో చర్చించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు లేనిపక్షంలో ఆందోళన చేపడు తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు జి నాగమణి ,ఎస్ సుజాత ఎస్ భారతమ్మ, లక్ష్మమ్మ, సీహెచ్ కిష్టమ్మ, శ్రావణి ఎం జ్యోతి, భవాని, ఏ జంగమ్మ, కె లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



గోడలపై నకిలీ ఇంటి నెంబర్లు రాసుకుంటే క్రిమినల్ చర్యలు

- నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్

నవతెలంగాణ-కీసర

నాగారం మునిసిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 83,84 ప్రభుత్వ భూమిలో అక్రమంగా రూమ్ నిర్మించుకొని మునిసిపాలిటీ నుంచి ఇంటి నెంబరు మంజూరు చేయనప్పటికి గోడల మీద నకిలీ నెంబర్ రాసుకున్న వాటిని మునిసిపల్ మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం తొలగించారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ మునిసిపాలిటీ నుంచి ఇంటి నెంబర్ పొందకుండా అక్రమంగా నకిలీ ఇంటి నెంబరు రాసుకుంటే ఇక నుంచి వారి పై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

ప్రభుత్వాల సహకారంతోనే ఇండస్ట్రీల అభివృద్ధి



- తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండ రామ్

నవతెలంగాణ-ఉప్పల్

ప్రభుత్వాల సహకారాలతోనే ఇండస్ట్రియల్ అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ అన్నారు. ఉప్పల్ ఇండస్ట్రియస్ అసోసియేషన్ ఆడిటోరియంలో తెలంగాణ వెబాఫ్సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రొ.కోదండరామ్ కు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. ఈ సంద ర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ గత ప్రభు త్వంలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు బిల్లుల విషయంలో చాలా నష్టపోయాయని తెలిపారు. విద్యుత్ విషయంలో కమర్షి యల్ బిల్లులలో సబ్సిడీ కావాలి అని అడుగుతున్నారని.. మీ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి మీకు సహ రించే దిశగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. తెలంగాణ అఫ్సెట్ ప్రింటర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవించక ముందు తమ ప్రింటర్ల సమస్యలు అందరికీ తెలిసినవేనని, తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత రాను రాను ఆర్థిక సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాల యం ద్వారా తాము పొందే ప్రింటింగ్ ఆర్డర్లు దానిని సమయానికి ముద్రించి పంపిణీ చేసినప్పటికీ రెండు సంవత్సరాల పైచిలుకు అయినా పే అం డ్ అకౌంట్స్, ఫైనాన్స్ డిపార్మెంట్లో తిరిగి తిరిగి అల సిపోయే వాళ్ళమని తెలిపారు. ఇకనైనా ఈ ప్రభుత్వంలో తమకు రావలసిన డబ్బులు సమయానికి ఇప్పించాలని కోరారు.

రోజ్ గారి భవనంలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలి

- పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-కీసర

చీర్యాల గ్రామంలోని రోజ్ భవనంలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌కు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, వేంకటేశ్ గౌడ్, రాజు, నవీన్, కుమార్‌లు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిర్యాల గ్రామంలో కొన్నేండ్లుగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనం (రోజ్ గారి భవనం)ను ఈ మధ్యే పునర్నిర్మించారని పంచాయతీ కార్యదర్శికి వివరించారు. 2005లో అప్పటి ప్రభుత్వం మహిళలు, పిల్లల కోసం రాత్రి బడులు ఏర్పాటు చేసిందని, కాలక్రమేణా లైబ్రరీగా మార్చడం జరిగిందన్నారు. భవనం పురాతనమైన కారణంగా రాంకీ ఫౌండేషన్ ద్వారా గ్రామ పెద్దల సహాయ సహకారాలతో నూతన భవనం నిర్మాణం జరిగిందని తెలియజేశారు. ఇప్పుడు ఆ భవనం మొదటి అంతస్తులో ఇదివరకే ఉన్న లైబ్రరీని జిల్లా గ్రంధాలయం చైర్మెన్ సహకారంతో ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నూతన గ్రంధాలయం ఏర్పాటు చేయాలని.. గ్రామ విద్యార్థులకు పెద్దలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వేకటేశ్ గౌడ్, రాజు, నవీన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు .

తెలుగు సీరియల్స్‌కు ఆరంభం 'అనగనగా ఒక శోభ'



- దూరదర్శన్ యాదగిరి పూర్వ డైరెక్టర్ విజయ భగవాన్

నవతెలంగాణ-కల్చరల్

తెలుగు సీరియల్స్ ఆరంభం దూరదర్శన్ లో 37 ఏండ్ల క్రితం వచ్చిన 'అనగనగా ఒక శోభ'తో నే నని దూర దర్శన్ యాదగిరి పూర్వ డైరెక్టర్ విజయ భగవాన్ చెప్పా రు.శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ కళా నిలయం నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో మహా నటి సావిత్రితో బాల నటిగా నటించన పూర్ణిమకు సావిత్రి స్మారక పుర స్కారం, గాయని సంయుక్తకు సంగీత సావిత్రి బిరుదు అతి థులు బహుకరించారు. అనగనగా ఒక శోభలో నటించిన కథానాయకడు ప్రదీప్, దర్శకుడు ప్రభు, కథా నాయకి శిల్పలకు ఆత్మీయ సత్కారం చేశారు.విజయ భగవాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమానికి గాయని హైమ వతి భీమన్న అధ్యక్షత వహించారు. వంశీ రామ రాజు, జర్నలిస్ట్ అక్కినేని వెంకట్,మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. సురేందర్ స్వాగతం పలికిన సభకు కార్యదర్శి పుష్ప నివేదిక సమర్పించారు. తొలుత సంయుక్త,సహా గాయకులతో కలిసి పాడిన పాటలు శ్రోతలను ముగ్ధులను చేశాయి

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

నవతెలంగాన-సీటీబ్యూరో



ఉద్యోగుల జేఏసీ చైర్మెన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి.రవి ప్రకాష్ అధ్యక్షతన ఇటీవలే 2023-2026కు గాను ఎన్నుకున్న తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.భరత్ కుమార్, కోశాధికారి ఈఎస్ఎస్ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు - II ఎస్.హరి, వైస్ ప్రెసిడెంట్ - III(మహిళలు) వి.శ్రీదేవి,జాయింట్ సెక్రటరీ - 1 పి.శ్రీచంద్,జాయింట్ సెక్రటరీ - III డి.రజిని, జాయింట్ సెక్రటరీ - IV(మహిళలు) కె. పారిజాతం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.సురేష్, కార్యనిర్వాహక సభ్యుడు - 1 ఎన్. అనిల్ కుమార్, కార్యనిర్వాహక సభ్యుడు - II కె.కార్తీక్,కార్యనిర్వాహక సభ్యురాలు - (IV) డి.అన్నపూర్ణ, కలెక్రేట్ యూనిట్ అధ్యక్షులు జేమ్స్ దాస్, మినిస్టీరియల్ ఫోరమ్ సభ్యులు అక్షయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ స్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో గురు వారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా హాజరైన రెవరెండ్ ఫాదర్ ఇన్నాంట్ జీసస్, ఫాతిమా రెడ్డి,టీపీవో రాధకష్ణరెడ్డి,కౌన్సిలర్ జె.హరికృష్ణ యాదవ్,ప్రిన్సిపల్ లుర్దూ రత్న, కరస్పాండెంట్ సుభాషిణిలు జ్యోతి ప్రజ్వలన చేసి సెమీ క్రిస్మస్ వేడు కలను ప్రారంభించారు. విద్యార్థులు పాడిన క్రిస్మస్ గీతాలు, సాంస్కృతిక నృత్యాలు,నాటికలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టీపీవో రాధా కష్ణ రెడ్డి మాట్లాడుతూ మత సామ రస్యాలకు ప్రతిక పండుగలని, సంస్కృతి, సంప్రదా యాలను విద్యార్థి దశనుండే పిల్లలు అలవర్చుకోవలని సూచించారు. అనంతరం విద్యార్థులు అతిథులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యా యులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో ఆర్యవైశులకు సముచిత స్థానం కల్పించాలి

- బండారు లక్ష్మీనారాయణ గుప్తా


నవతెలంగాణ-ఉప్పల్



జనాభ ప్రతిపాదికన చట్ట సభల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సంచార పీఠము, తొమ్మిదవ పీఠాధిపతి, శ్రీ వాసవి అమ్మవారి ఉపాసకుడు, బండారు లక్ష్మీనారాయణ గుప్తా అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి, అన్ని కులాలు ఒక్కటే అనుకునే నిరాడంబరుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తమ ఆర్యవైశ్యులకు గుర్తింపు లభించిందని.. వైశ్యులైన రోశయ్యకు సీఎంగా అవకాశం ఇచ్చారని.. కావున దయచేసి జరగబోయే మంత్రివర్గ విస్తర ణలో వైశ్యులకు ఒక ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు. వైశ్య కులస్తుడు రవి గుప్తాకు తెలం గాణ రాష్ట్ర డీజీపీగా అవకాశం కల్పించినందుకు ధన్యవా దాలు తెలియజేశారు. అలాగే డీజీపీకి శుభాకాంక్షలు చెప్పాం^. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా వైశ్యులకు రెండు సీట్లు కేటాయించాలని కోరారు. అలాగే వైశ్యులకు చాలామందికి ఇల్లు లేవని.. రూ. పదివేల తోనే కుటుంబాన్ని వెళ్లదీసే కుటుంబాలు కూడా ఉన్నాయని.. అందుకని అన్ని కులాలకు ఏర్పాటు చేసినటువంటి కార్పొరేషన్‌ను తమ వైశ్య కులానికి కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ కులదైవం అయినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ప్రభుత్వాన్ని, తెలంగాణ ప్రజలందరిని చల్లగా చూడాలని కోరుకుంటూ అమ్మవారిని ప్రార్థిస్తున్నామన్నారు.

చీర్యాల లక్ష్మీ నృసింహ్మా స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి





- ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ గౌడ్

నవతెలంగాణ-కీసర

కీసర మండలం చీర్యాల గ్రామంలోని లక్ష్మి నసింహ్మా స్వామి ఆలయంలో ఈనెల 23 వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున వారి సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ గౌడ్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగ చీర్యాల లక్ష్మీ నసింహ స్వామి వారిని సప్త ద్వారాల ద్వారా దర్శించుకుంటారని తెలియ జేశారు. సంవత్సరం మొత్తంలో ఈ ఒక్క రోజే చీర్యాల లక్ష్మీ నసింహ స్వామి వారిని సప్త ద్వారాల ద్వారా వైకుంఠ ద్వారాలు ఏడు ద్వారాలు దాటి స్వామివారిని భక్తులు దర్శిం చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఉదయం 1 గంటకు స్వామి వారికి పంచామత నవ కళాశాభిషేకం, ఉదయం 4:32 నిమిషాలకు స్వామివారు(ఉత్సవమూర్తి) వైకుంఠ ద్వారాల నుంచి దేవాలయంలోకి ప్రవేశిస్తారని.. ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వ ర్యంలో దీపారాధన,తులసి లక్ష పుష్పార్చన పూజలు, సప్త హారతులు, ఉదయం 6:30 గంటల నుండి సాయంత్రం 8 గంటలకు సప్త ద్వారా దర్శనం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఏడు గంటలకు సుదర్శన నసింహ హెూమం తదితర పూజ కార్యక్రమాలు ఉంటా యని లక్ష్మీ నారాయణ తెలిపారు.



బస్తీ దవాఖానలో ఆకస్మిక తనిఖీలు



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీలో గల, బస్తీ దవాఖానను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి రోగులు, వారు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ మాత్రం అనుమానం వచ్చిన వెంటనే టెస్టులు చేయించుకుని డాక్టర్ల సలహా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్‌ను కలిసిన డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథ



నవతెలంగాన-సీటీబ్యూరో

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి గురువారం రాష్ట్ర ప్రజారోగ్యశాఖ సంచాలకులుగా పదివి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.రవీందర్ నాయక్ నియ హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డీహెచ్‌కు రఘునాథస్వామి అభినందనలు తెలియజేసి, శాలువా కప్పి, పుష్పగుచం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంధ్యరాణి, డాక్టర్ సరస్వతి పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర వ్యాపిత్త ఆందోళనలు



- కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు నిరసనగా..
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బలమల్లేష్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పార్లమెంట్ సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం నియంతృత్వం చర్యలకు నిరసనగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా డిసెంబర్ 22న తెలంగాణలో అన్ని జిల్లా కేంద్రంలో నిరసనలు చేపట్టాలని వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులను జయప్రదం చేయాల్సిందిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేశ్ పేర్కొన్నారు. గురువారం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్‌లో జరిగిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎన్.బాలమల్లేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ ఇటీవల పార్లమెంటులో చోటు చేసుకున్న పొగబాంబు ఘటన పై సమగ్ర చర్చ జరగాలని దోషులను కఠినంగా శిక్షించాలని, దేశభద్రతను కాపాడాలని ప్రతిపక్షాలు కొరుతుంటే, దాని పై సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ ప్రభుత్వం చర్యలను ఖండించారు. బీజేపీ ప్రభుత్వ వైకిరి ఎండగొటుతూ నిలదిస్తున్న 143 మంది పార్లమెంట్ సస్పెండ్ చేయడాన్ని బాలమల్లేశ్ తీవ్రంగా ఖండించారు. దేశచరిత్రలో ఎన్నడు లేనివిధంగా పార్లమెంట్లో నిరంకుశంగా బీజేపీ వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర వాదులు ప్రజాస్వామిక శక్తులు పెద్ద ఎత్తున జయప్రదం చెయ్యాలని కోరారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి.జి సాయిలు గౌడ్ ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం10 గంటలకు ధర్నా జరుగుతుందని, ధర్నాను జయప్రదం చెయ్యాలని కోరారు. కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూమిని రక్షణ కొరకు సీపీఐ చేస్తున్న పోరాటాన్ని అభినందించారు. వారు చేసే పోరాటానికి జిల్లా పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తామని హమి ఇచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెబుతోందని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు దామోదర్ రెడ్డి, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు దశరథ్, లక్ష్మీ, శంకర్ రావ్, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

'ఒన్ విష్ ఎట్ ఎ టైమ్' కార్యక్రమం

- క్రిస్మస్ ఆనందాన్ని పంచుకున్న గోద్రెజ్ విక్రోలి కుసినా
- పిల్లలతో కలిసి వేడుక చేసుకోవడానికి గోద్రెజ్ జెర్సీతో భాగస్వామ్యం



నవతెలంగాన-సీటీబ్యూరో

క్రిస్మస్ పండుగ సమీపిస్తున్న తరుణంలో, గోద్రెజ్ విక్రోలి కుసినా తమ 'ఒన విష్ ఎట్ ఏ టైమ్' కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. డెయిరీ బ్రాండ్ గోద్రెజ్ జెర్సీ, రెడీ-టు-కుక్ ఫ్రోజెన్ స్నాక్స్ బ్రాండ్ గోద్రెజ్ యుమ్మీజ్ మద్దతుతో, నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా, గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు అసోసియేటెడ్ కంపెనీలు "జాయ్ ఆఫ్ గివింగ్" నెలను పిల్లలతో కలిసి జరుపుకున్నాయి. నగరంలోని మెహబూబియా గర్ల్స్ హైస్కూల్‌లో ఈ వేడుకలు నిర్వహించారు. అక్కడ పిల్లలు శాంటాతో కలిసి కరోల్ గానం, గోద్రెజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరితో కలిసి కప్‌కేక్ అలంకరణతో సహా అనేక వినోద కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. నవంబర్ చివరి వారంలో ముంబైలో జరిగిన ఇండియా ఫుడ్ అండ్ బెవరేజెస్ అవార్డ్స్ 2023లో గోద్రెజ్ విక్రోలి కుసినా 'ఒన విష్ ఎట్ ఏ టైమ్' లో భాగంగా క్రిస్మస్ ట్రీ ని పరిచయం చేసింది. క్రిస్మస్ విషింగ్ ట్రీ ఇన్స్టాలేషన్ లో ప్రతి ఒక్కరూ తీయటానికి, వేలాడదీయడానికి క్రిస్మస్ ఆభరణాలలో మూడు శుభాకాంక్షలు చేర్చబడ్డాయి. పిల్లల కోసం చేసిన ప్రతి కోరికను గోద్రెజ్ యుమ్మీజ్, గోద్రెజ్ జెర్సీతో పాటు గోద్రెజ్ విక్రోలి కుసినా నెరవేర్చాయి. ఈ చెట్టు ముంబైలోని ప్రధాన కార్యాలయంలో ఉంచబడినప్పటికీ , తమ ఇంటి నుండి సౌకర్యవంతంగా ఈ ప్రయత్నానికి సహకరించాలనుకునే ప్రతి ఒక్కరి కోసం గోద్రెజ్ విక్రోలి కుసినాలో డిజిటల్ కోరికవిష్ లింక్ కూడా అందుబాటులో ఉంచబడింది. ఈ కార్యక్రమం పై గోద్రెజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరి మాట్లాడుతూ, "గోద్రెజ్ గ్రూప్‌లో, మేము ఎల్లప్పుడూ సమాజానికి తిరిగి ఇవ్వడం, ప్రజల జీవితాల పై సానుకూల ప్రభావం చూపడంపై నమ్మకం ఉంచాము. అదే భావనతో, గోద్రెజ్ జెర్సీలో 'ఒన విష్ ఎట్ ఏ టైమ్' కార్యక్రమం కోసం గోద్రెజ్ విక్రోలి కుసినాతో భాగస్వామి కావడం ఒక గౌరవంగా భావిస్తున్నాము. ఈ సంబరాల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు అందుకుంటున్న చిన్నారుల కళ్లలో ఉత్సాహం, ఆనందం చూడటం నిజంగా మనసుకు హత్తుకునేలా ఉంది. జీవితకాలం పాటు నిలిచిపోయే జ్ఞాపకాలను సృష్టించడంలో మేము ఒక పాత్ర పోషిస్తున్నందుకు గర్విస్తున్నాము. ఈ సంతోషకరమైన సమయం వారి హాలిడే సీజన్‌ను ప్రకాశవంతం చేస్తుందని మేము ఆశిస్తున్నాము" అని అన్నారు.

సిగ్నియా 350వ బెస్ట్‌సౌండ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాన-సీటీబ్యూరో

డబ్ల్యూఎస్ ఆడియాలజీ గ్రూప్‌లోని అతిపెద్ద బ్రాండ్ అగ్రగామిగా ఉన్న సిగ్నియా, హైదరాబాద్‌లో తన 350వ బెస్ట్‌సౌండ్ సెంటర్‌ను ప్రారంభించింది. భారతదేశంలోని విభిన్నమైన నగరాల్లో వినికిడి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు చేయడంలో సిగ్నియా కీలక పాత్ర. హైదరాబాద్ బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, రిటైల్ వంటి రంగాలలో కూడా వేగవంతమైన అభివృద్ధిని సాధించింది. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ సిగ్నియా ప్రోడక్ట్ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విమెంట్ అని వయస్సుల వారికి ఎంతో ఉపయోగకరమైనవి అని తెలిపారు. హై సౌండ్స్‌ని కంట్రోల్ చేస్తు ఆడియో స్పష్టంగా వినిపిస్తోంది అని తెలిపారు. బెస్ట్ సౌండ్, అందరికి అందుబాటులో ధరలోనే ఉంటాయని అన్నారు. హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాలు జీవనశైలి, పర్యావరణ కారణాల వల్ల వినికిడి సమస్యలు పెరిగాయని తెలిపారు. సిగ్నియా తాజా బెస్ట్‌సౌండ్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా వినికిడి లోపం వల్ల ప్రభావితమైన వారికి అత్యధినిక వినికిడి సంరక్షణ పరిష్కారాలను అందించనుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్లు ఎస్ ఆడియాలజీ ఇండియా సీఈఓ అవినాష్ పవార్, హియర్‌సెన్స్ హియరింగ్ క్లినిక్‌లో చీఫ్ ఆడియోలజిస్ట్ ఎస్ కౌశిక్ ప్రభు పాల్గొన్నారు.

అజంతా ఎక్స్ ప్రెస్‌కు మల్కాజిగిరిలో హల్ట్ సౌకర్యం



నవతెలంగాణ-మల్కాజిగిరి

సబర్బన్ ట్రైన్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు 20.12.2023 నుంచి అజంతా ఎక్స్ ప్రెస్ రైలుకు మల్కాజిగిరి స్టేషన్‌లో హల్ట్ సౌకర్యం కల్పించడంతో కాచిగూడ నుంచి మల్కాజిగిరికి రాత్రి ఏడు గంటల తరువాత చేరుకున్న రైలుకు సంఘం ప్రధాన కార్యదర్శి, డి.ఆర్.యు.సి.సి సభ్యులు నూర్ అహ్మద్ ఆలీ, ప్రెసిడెంట్ ఏ. వి స్వామి, పలు కాలనిల వాసులు, సీనియర్ సిటిజన్ సంఘ సభ్యులు, సాయిబాబా ట్రస్ట్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. కాచిగూడ మన్మాడ్ మధ్య నడిచే ఈ రైలు కాచిగూడ నుండి ప్రతిరోజూ సాయంత్రం 6.40కి బయలుదేరి మల్కాజిగిరి కి 7.00 గంటలకు చేరుకుంటుంది. మరుసటిరోజు ఉదయం 08.05 గం.లకు మన్మాడ్ చేరుకుంటుంది. నాగర్ సోల్‌లో దిగే షిర్డి ప్రయాణీకులకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సందర్భంగా నూర్ మాట్లాడుతూ స్టేషన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, 28.12.23 న జరగబోయే 69 వ డి.ఆర్.యు. సి. సి. మీటింగ్ లో విశాఖపట్నం నుంచి మల్కాజిగిరి మీదుగా కర్నూలు వరకు రైలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, ఎస్కలేటర్లు, లిఫ్టులు గురించి చర్చిస్తామని తెలిపారు. మల్కాజిగిరి షిర్డి సాయిబాబా ట్రస్ట్ చైర్మెన్ వెంకటేశ ఆచారి నూర్‌ను శాలువతో సత్కరించారు. తమ విజ్ఞప్తిని మన్నించి రైలు నిలుపుదలకు సహకరించిన జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే అరుణ్ కుమార్ జైన్, డివిజినల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, విద్యుత్, సిగ్నల్, టెలికాం, ఆపరేటింగ్, కమర్షియల్ సెక్యూరిటీ బ్రాంచ్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శెట్టిబలిజ కులస్తులకు న్యాయం చేస్తాం



- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఈ ప్రాంత శెట్టిబలిజ కులస్తులకు అన్ని విధాలుగా అండగా ఉండి న్యాయం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం శెట్టిబలిజ సంఘం ముద్దుబిడ్డ, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో వై.ఎఫ్.సి.ఎ. సంఘ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను నగరంలోని బేగంపేటలో గల ఇవంత హెూటల్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరం పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి సంఘ సభ్యులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, శెట్టిబలిజ సంఘ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన 10 ఏండ్లుగా శెట్టిబలిజ కులస్తులు బీసీ జాబితాలో రిజర్వేషన్ కోల్పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమ పిల్లలకు విద్య ఉపాధి రంగాలలో జరుగుతున్న తీవ్ర నష్టాన్ని మంత్రికి వారు కూలంకషంగా వివరించారు. అదే విధంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో రిజర్వేషన్ పొందుపరిచిన అంశాన్ని గుర్తుచేశారు. సత్వరమే పరిష్కార మార్గం చూపించి న్యాయం చేయాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా బీసీ జాబితాలోకి చేర్చే విధంగా తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై.ఎఫ్.సి.ఎ.జంట నగరాల అధ్యక్ష, కార్యదర్శులు దంపనబోయిన శ్రీనివాస్, చెల్లిబోయిన ప్రసాద్, పూర్వపు అధ్యక్షులు దొమ్మేటి సత్యనారాయణ, లీగల్ కమిటీ సభ్యులు పివి. సత్యనారాయణ, కే.ఎల్.బి. కుమార్, పంపన సత్యనారాయణ, పితాని శ్రీనివాస్, దొమ్మేటి శ్రీనివాస్, పెచ్చెట్టి మురళి, రామకృష్ణారెడ్డి, కుడుపూడి భాస్కర్, రాయుడు గణపతి, గంగారపు పద్మ, గంగారపు రాజకుమార్, పిల్లి సత్తిరాజు, త దితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ప్రమాదాలకు నిలయంగా ఆర్‌కేపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలో ఉన్న రామక్రిష్ణా పురం ఫ్లైవర్‌బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. నేరేడ్ మెట్, వినాయక్ నగర్, ఓల్డ్ నేరేడ్ మెట్, కాప్రా,ఏఎస్ రావు నగర్, ఇసిఐఎల్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రయాణీ కులు తమ తమ గమ్య స్థానాలకు చేరడానికి ఇది అనువైన, దగ్గర మార్గం కావడంతో అనునిత్యం రాకపోకలతో ఆర్ కెపురం బ్రిడ్జి వాహనాల రాక పోకలతో రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా ఈ ఫ్లైవర్‌బ్రిడ్జిపై ఉదయం గం 8.00, సాయంత్రం 6.00 గంటలు దాటితే రద్దీతో ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. అయితే రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల ట్రాఫిక్ కు సరిపోయే విధంగా బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో ఇరుకుగా మారిన బ్రిడ్జి పై ప్రయాణం అంటే వాహనచోధకులు హడలెత్తి పోతున్నారు. అసౌకర్యంగా మారిన ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి వెళ్లాలంటే బిక్కు బిక్కు మంటూ తమ ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని భయం భయంగా బ్రిడ్జిని దాటాల్సి వస్తుందిని పలువురు వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఇరుకుగా ఉన్న ఈ ఫ్లై ఓవర్ మీద వాహన ప్రమాదాలు రోజు రోజుకు అధికమవుతున్నాయి. వేగం అదుపు తప్పి పలువురు మృత్యువాతన పడిన సంఘటన లు కోకొల్లలుగా ఉన్నాయి. ఈ ఫ్లవర్ పైన రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ఇక్కడ రోజు రోజుకు ఆక్సిడెంట్స్ ఎన్నో జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని స్థానికులు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మంత్రులు మారుతున్ని, ఇక్కడికి వచ్చి పోతున్నా, ఈ సమస్య మాత్రం పరి ష్కారం కావడం లేదు. ఇకనైనా, ఎమ్మెల్యే, అధికారులు, కార్పొరేటర్లు స్పందించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని, ఈ రోడ్డు మార్గం అభివృద్ధి చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

డ్రయినేజీ పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్, సంతోష్ నగర్‌లలో భూగర్భ డ్రయినేజీ పనులను సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ స్థానికులతో కలిసి గురువారం ప్రారంభించారు. ప్రగతే లక్ష్యం...సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు..సుభాష్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సాయిబాబా నగర్, సంతోష్ నగర్ లలో రూ.34 లక్షల వ్యయంతో భూగర్భ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. కాలనీలలో సమస్యలు గుర్తించి, తగిన పరిష్కార చర్యలు చేపడుతు న్నామన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని, కాలనీలలో రోడ్డు డ్రయినేజీ, మంచి నీటి సమస్యలు లేకుండా చూస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బండి రమేష్‌ను కలిసిన నాగిరెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి/బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా బండి రమేష్‌కు, బాధ్యతలు అప్పగించిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోల్ల నాగిరెడ్డి, బండి ఆఫీస్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరా లుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు, నిస్వార్థంగా సమయం కేటాయించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లకు పార్టీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందన్నారు. అలాగే వారందరి నీ కంటికి రెప్పలా కాపాడే బాధ్యత మీ మీద ఉందని, ఏ పార్టీ అధికారంలో ఉంటె ఆ పార్టీలో ఉండే అవకాశ వాదులను దూరం పెట్టడం మంచిదని తెలిపారు. కేవలం పార్టీ అధికారములోకి వచ్చిన తరువాత అధికార పార్టీ పంచన చేరే వారు నమ్మకస్తులు కాదని, 2014 లో పార్టీ అధికారము కోల్పోయిన తర్వాత, అంతకు ముందు తెలంగాణ ఉద్యమ సమయములో కనపడని వారంతా కూడా, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాదే నని చిలుక పలుకులు పలుకుతారని, పేర్కొన్నారు. ఎవరు కలెక్షన్ కోసం పనిచేశారో, మీకు తెలుసు కాబట్టి అలాంటి వారితో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సెయింట్ అంథోనీ హై స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లి, సూచిత్రలలోనీ సెయింట్ అంథోనీ హై స్కూల్ లలో క్రిస్మస్ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్ డేవిడ్ రాజు హాజరై విద్యార్థులుకు క్రీస్తు పుట్టుక గురించి చక్కటి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. జీసస్ ఈ లోకానికి ప్రేమ, శాంతి, సంతోషంను పంచేందుకు వచ్చారని ఆయన పుట్టుక ద్వారా లోకానికి రక్షణ వచ్చిందని, క్రీస్తు పుట్టుకను ప్రపంచవ్యాప్తంగా పండుగల జరుపుకుంటారని తెలిపారు. క్రీస్తు పుట్టుక సందర్భంగా కేక్ కట్ చేశారు. క్రీస్తు పుట్టుక గురించి విద్యార్థులు చేసిన నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థుల పాటలు, నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ ఎన్‌పి. సుందర రాజు, అకాడెమీ డైరెక్టర్ సరితా, ప్రిన్సిపాల్ షర్మిళ క్రిస్టీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు గురుదేవా !

- గురువు దైవంతో సమానం
- అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించేది గురువు
- గురు శిష్యుల బంధం వెలకట్టలేనిది



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ మోడల్ హై స్కూలలో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ శ్రీ టి.కోటి రెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకొని యూకేజీ విద్యార్థులకు గేమ్స్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలలో బచ్చన్ సూరారం, బచ్చన్ చింతల్, టీవీఆర్ మోడల్ స్కూల్ చింతల్, టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యా నికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్, టీవీఆర్ గీతాంజలి పద్మ నగర్ చింతల్ స్కూల్స్ పాల్గొన్నారు. టీవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టీ. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో యూకేజీ విద్యార్థులకు కాంపిటీషన్ నిర్వహించారు. గెలిచిన విద్యార్థులకు మెడల్స్ "ట్రోఫీ " లను అందజేశారు. చైర్మెన్ టీ. కోటి రెడ్డి 67వ పుట్టినరోజును ఇటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించి పూర్తి చేశారు. "నువ్వు ధర్మాన్ని కాపాడు ఆ ధర్మం నిన్ను కాపాడుతుంది " అని దృఢంగా సంకల్పించిన " కోటి రెడ్డి " వంద మందితో పాఠశాలను ప్రారంభించి " టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ " చైర్మెన్ వందల మందికి ఉపాధి కల్పించే స్థాయికి వారు ఎదిగారు. వారు జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగిని కుటుంబ సభ్యులు భావించే వారి గొప్పమనసుకి తార్కాణం. గురుదేవునికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రిస్మస్ సందర్భంగా దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, పలువురు పాస్టర్ల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చేతులమీదుగా దుస్తులను పంపిణీ చేశారు. సుమారు 200 మంది పాస్టర్లకు తన సొంత నిధులతో దుస్తులను అందజేశారు. క్రిస్టియన్ మైనారిటీలకు పవిత్రమైన క్రిస్మస్ వేడుకలను అందరూ సుఖ సంతోషాలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహ గౌసుద్దిన్, ముద్దం నరసింగ్ యాదవ్, డేవిడ్, రత్నం, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట సర్కిల్ ఫతే నగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ పెస్ స్టోన్ ఫెలోషిప్ పాస్టర్ లాల్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ ప్రభువును ఆయన ప్రార్థించారు.
నవతెలంగాణ-బాలానగర్





దాస్పల్ల యజమాని శరత్‌బాబు కుమార్తే నిశ్చితార్థానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ హాజరైనట్లు తెలిపారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రజావాణిలో సమస్యలు తెలపండి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అమీర్‌పేట డివిజన్ పరిధిలోని శుక్రవారం ప్రజా వాణి కార్యక్రమం చేసినట్లు వినియోగదారులు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమీర్‌పేట విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వెంగళరావు నగర్, మధుర నగర్‌లోని సాగిరామలింగరాజు కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి విద్యుత్ అధికారులు హాజరవుతున్నారన్నారు. ప్రజలు తమ సమస్యలు తెలిపేందుకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ప్రజావాణి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పరిష్కారం చేస్తామని, అమీర్‌పేట విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజన్ మీడియాకు తెలిపారు.

సుభాష్‌రోడ్డు డెకరేషన్ షాపులో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-బేగంపేట్

డెకరేషన్ షాపులో షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించిన ఘటన సికింద్రాబాద్ సుభాష్ రోడ్డులో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోయిగుడకు చెందిన రాజేశ్వరరావు గత 70 సంవత్సరాలుగా సుభాష్ రోడ్డు లో వివాహాలకు సంబంధించిన అలంకార సామాగ్రిని విక్రయిస్తూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కాగా బుధవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తన షాప్ నుండి పొగలు వస్తున్నాయని స్థానికుల సమాచారం తెలపగా షాప్ వద్దకు వెళ్లి చూడగా అప్పటికే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. షాప్‌లోని దాదాపు రూ.3లక్షల విలువ గల డెకరేషన్ సామగ్రి అగ్ని ప్రమాదంలో ఆహుతయ్యినట్లు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని రాజేశ్వర్‌రావు తన ఆవేదనను వ్యక్తం చేశారు.

నిరుద్యోగ భృతి వద్దు..ఉద్యోగమే ముద్దు

- సీఎం, డిప్యూటీ సీఎంపై దురుసు మాటలు హాస్యాస్పదం
- ఓయూ జేఏసీ చైర్మెన్ ఓరుగంటి కృష్ణ



నవతెలంగాణ-ఓయూ

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ల, నిధులు, నియామకాలు ఈ నియామకాల అంశాన్ని పక్క కు పెట్టి మాజీ సీఎం కేసీఆర్ 10ఏండ్లు పట్టుమని 30 వేల ఉద్యోగాలు నింప కుం డా నిరుద్యోగులను ముంచిన ఘనత కేసీఆర్‌దేనని ఓయూ జేఏసీ చైర్మెన్ ఒరుగంటి కృష్ణ అన్నా రు. గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మంది రాజకీయ నిరు ద్యోగులు వాళ్ల సొంత లబ్ది కోసమే నిరుద్యోగ భృతి కావాలని కపట ప్రేమ చూపిస్తూ మళ్ళీ నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్నారని, నిరుద్యోగులకు కావాల్సిందే ఉద్యోగాలు అని నిరుద్యోగ భృతి కాదన్నారు.ఒక నాయకుడు పదే పదే బెదిరింపులకు పాల్పడుతున్నాని అన్నారు. ఈ బెదిరింపు రాజకీయాలు చేస్తే నిరుఉద్యోగ ఆ ప్యాకేజి రాయున్ని ఓయూకు రాకుండా తన్ని తరిమి కొడతామని, ఖబర్దార్ ప్యాకేజి రాయుడా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడలన్నారు. కార్య క్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు యేసు బాబు, ఝాన్సీ, అనిల్ కుమార్ , ప్రమోద్, లక్ష్మణ్, మహాదేవ్, సింహాద్రి, అనిల్,సతీష్, పాల్గొన్నారు.

24న ప్రవాసి తెలంగాణ దీవస్



నవతెలంగాణ-బంజారాహిల్స్

తమ దేశానికి తమవంతు పాత్ర పోషించి సేవే పరమావధిగా ప్రతి ఏటా నిర్వహించే ప్రవాసి తెలంగాణ దీవస్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా (పీటీ ఎఫ్) యుఎస్ఎ, అధ్యక్షులు దివేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్, మాజీ అధ్యక్షులు చెల్లా కవితలు తదితరులు పాల్గొని బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సహ కారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రా యాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం తరపున 7వ ప్రవాస్ దినోత్సవ వేడుకల కూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఇతర ఉన్నత అధికారులకూ డిసెంబర్ 24 హైదరాబాద్ రవీంద్ర భార తిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆహ్వానించామని తెలిపారు. ప్రతి ఏటా సామాజిక సేవ ధయంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలంగాణ డెవల ప్‌మెంట్ ఫోరం సభ్యుల తరపునుండి వివిధ సంఘాలను భాగస్వామ్యం చేసుకొని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వినీల్ రెడ్డి కన్వీనర్, నరేందర్ జై కిసాన్ చైర్మెన్, మహేష్ ఎల్ల, అడ్వైజర్ డీపీ రెడ్డి, రణధీర్ బద్దం, అంజన, స్వాతిరావు, ప్రియాంక, సత్య శ్రీ,కృష్ణవేణి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కోరారు. ఈ సందర్భంగా గురువారం కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురు వారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కలిసి రామ్‌రెడ్డినగర్‌లో ట్రంక్ లైన్ పెం డింగ్ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ పనులు ప్రారంభించి 8నెలలు కావ స్తుందని, ఇంతవరకు పూర్తి కాలేదని, అలాగే ఎస్ఎన్‌డీపీ ప్రా జెక్టు పనులు స్టోన్ ఇనాగ్రేషన్‌లో ఆరు నెలల్లో పూర్తి అవు తాయని చెప్పి రెండు సంవత్సరాల ఆయన పూర్తి కాలేదని,యూజీడీ సాయి చిత్ర నగర్ పెండింగ్ పనులను మూ సి సుం దరికర్ణ పనులను త్వరితగతిన పూర్తి చేయా లని మేయర్‌ని కోరారు. కార్పొరేటర్ చేతన డివిజన్ సమ స్యలు త్వరలో పూర్తి చేస్తామని మేయర్ తెలియ జేసినట్లు తెలిపారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు అండగా 'నవతెలంగాణ'

నవతెలంగాణ కథనానికి స్పందన


పెద్దల కక్షసాధింపు చర్యలు..
అయోమయంలో ఆచార్యులు

నవతెలంగాణ-ఓయూ

మంగళవారం నవ తెలంగాణ దినపత్రికలో ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, ఐయూటీ నిధులు విడుదల చేయాలని "పెద్దల కక్షసాధింపు చర్యలు.. అయోమయంలో ఆచార్యులు " అనే కథనానికి స్పందించారు. గురువారం సాయంత్రం రూ 26 లక్షల ఐయూటీ నిధులు విడుదల చేశారు. దీనితో కళాశాల ఆచార్యులు, విద్యార్థులు, హర్షం వ్యక్తం చేశారు. వీరు ఓయూ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కూడా ఈ కళశాల వసతి గృహం స్వాధీనం కోసంఓయూ అధికారులు ప్రయత్నాలు చేసినా సందర్భంగా నవ తెలంగాణ మా వసతి గృహం జోలికి వస్తే సహించేది లేదు అన్న ఆర్టికల్ ప్రచురించినట్లు తెలిపారు. ఓయూకు అండగా నిలిచిన విషయం తెల్సిందే.

గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణగీ-బడంగ్ పేట్



గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రఘునందన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 2024-2 5సంత్సరానికి 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 18-2-2023 నుండి 6-2-2024 వరకు ఆన్‌లై న్‌లో రూ.100 రూపాయల రుసుం చెల్లించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అర్హత పరీక్ష ఫిబ్రవరి,11, 2024న ఉంటుందని తెలిపారు.గురుకుల పాఠశాలలో సిటీ సాధించిన విద్యా ర్థులకు ప్రభుత్వం అన్ని విధాలా సదుపాయాలతో పాటు ఉచితంగా పుస్తకాలు, నోటు పుస్తకాలు, బెడ్ షీట్స్,ట్రంకు పెట్టెలు, యూనిఫాం, అందిస్తామన్నారు విద్యార్థులకు కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఉచిత విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నెలలు గడుస్తున్నా..వసతులు కరువు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ అధికారులు అనాలోచిత ముందు చూపు అవగాహన లేని నిర్ణయాలతో గ్రామీణ విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా నిజాంకాలేజ్ విద్యార్థినీలు నానా అవస్థలకు గురువుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులును అధిగమిం చడానికి అనేక నిరసనలు, ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులే కాకుండా నిజాం, సైఫాబాద్, సికింద్రాబాద్ కళాశాలలాల ప్రిన్సిపాల్స్, అధికారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది.

వసతి కోసం నిజాం కళాశాల విద్యార్థినీల నిత్యపోరు







ఈ విద్యా సంవత్సరంలో మహిళా కళాశాలలో అక్కడే వసతి గృహాలు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయంతో అది నిజాం కాలేజ్ పీజీ మెదటి సంవత్సరం విద్యార్థినీల పాలిట శాపంగా మారింది. ఇక్క డ విద్యార్థినీలకు తగిన సంఖ్యలో వసతి గృహాలు లేక పోవడంతో గత్యంతరం లేక ఇక్కడి సైన్సు విద్యార్థులు, సైఫాబాద్ కాలేజ్, ఆర్ట్స్ విద్యారులను సికింద్రాబాద్ కాలేజ్ తాత్కాలికంగా సర్దు బాటు చేశారు. ఇంకా విద్యార్థులు వస్తుండడంతో వారికి రూమ్స్ ఇవ్వడం నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్‌కు తలకు మించిన భారంగా మారింది. దీనితో మరికొన్ని హాస్టల్స్ రూమ్స్ కోసం సు మారు 46 మంది మహిళా విద్యార్థులు గత్యంతరం లేక నిత్యం ఆందోళన చేస్తు ప్రిన్సిపాల్ ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ఆరంభం అయిన నెలలు గడుస్తున్న మరొక వైపు 2వ, ఇంటర్నల్స్ నడుస్తున్న విద్యార్థినీలకు వసతి లేక నగరంలో బంధు వుల, మిత్రుల వద్ద, ప్రయివేట్ వసతి గృహల్లో ఉంటూ తరగతులకు హాజరవుతు న్నారు. ఇక తెలంగాణ మహిళ యూనివర్సిటీగా ఏర్పాడి 2022సం,లోనే గెజిట్‌గా వచ్చిన ఆ యూనివర్సిటీ విద్యార్థినీలకు ఓయూ క్యాంపస్‌లోని ప్రధాన లేడీస్ హాస్టల్2వ, బ్లాక్‌లో సుమారు 700 విద్యార్థులకు వసతి గృహ సౌకర్యాలు కల్పించడం పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సౌకర్యాల కోసం ఉ ద్యమిస్తున్న తరుణంలో తెలంగాణ మహిళ యూనివర్సిటీ విద్యార్థులకు ఓయూలో ఎలా వసతి సౌక ర్యాలు కల్పి స్తారు? అన్నది ప్రశ్నర్ధకంగా మారింది. ఇటీవలే నిజాం కాలేజీ పీజీ విద్యా ర్థులు వసతి గృహం కోసం పోరాడుతున్న వేళా స్థానికి పోలీసులు ఒక్కవారం రోజులు ఆగండి అధికారులతో మాట్లా డుతాము అన్న హామీ మేరకు " విద్యార్థులు ఉద్య మాని కి తాత్కాలికంగా విర మిం చు కున్నారు. మరొక వైపు ఓయూలో సెంటి నరి వసతి గృహం లో 2వ, ఫ్లోర్ కేవలం బెడ్స్ లేవని మొత్తం ఫ్లోర్‌ను ఖాళీ గా ఉంచినట్లు తెలి పారు. ఓ యూ లేడీస్ హాస్టల్‌లో కూడా నిజాం బ్లాక్‌ను ఖాళీగా ఉందని విద్యార్థులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.అలా ఖాళీ గా ఉంచే బదులుగా పలువురు విద్యా ర్థినీలకు ఇస్తే బాగుంటుందని వాపోతు న్నారు. ఇలా ఓయూ అధికారులు అవగాహన లేని నిర్ణయలతో ఓయూకు సంబంధం లేని మహిళ యూనివర్సిటీ విద్యార్థులను వసతి గృహాలకు ఇస్తూ, ఇంకా వసతి గృహాల్లో పలు బ్లాక్స్ ఖాళీగా ఉంచుతూ, గ్రామీణ విద్యా ర్థునీలను మెదటి లోనే ఇలా సౌకర్యాలు కల్పిం చక పోవడం శోచనీయం. ఈ విషయంలో ప్రిన్సిపాల్స్ ఇబ్బంది పడుతున్నారని పెద్దలకు మొర పెట్టుకుందాం అంటే ఓయూ పెద్ద అపాయి ంట్ మెంట్ దొరకట్లే దని, అయినకింది వాళ్ళు మాత్రం సర్దుకో వాలని చెప్త న్నార న్నారు. ఇక నిజాం కాలేజ్ విద్యార్థినీలపరి స్థితిని దృష్టిలో పెట్టు కుని కనీసం ఓయూ ప్రధాన క్యాంపస్‌లో వస తి విన్వాలని, అక్కడి అధికారులు మొరపెట్టుకు న్నారు. ఇక ఓయూ లో ఒక అధికారివారికి విద్యార్థు లకు కాలేజ్‌లో సీటు వస్తే హాస్టల్స్ సౌకర్యాలు కల్పించాలని ఏమైనా రూల్ ఉందా అని అనడం అయినకు విద్యార్థుల పట్ల ఆయ నకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని పలువురు తెలియజేశారు.

విద్యాశాఖ సెక్రటరీని కలిసిన ఓయూ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మెన్, రీసెర్చ్ స్కాలర్ కాంపాటి వెంకట్‌లు గురువారం తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బూర వెంకటేశంని బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. పలు యూనివర్సిటీ సమస్యలు, రాష్ట్ర విద్యా సమ స్యలపై చర్చించారు. పీజీ పీహెచ్డీ, మేస్ చార్జీలపై మోపిన భారాన్ని తగ్గించాలని కోరారు. ఆయ న వీటిపై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంపాటి వెంకట్, రీసెర్చ్ స్కాలర్ రహీం, అంజనేయులు గౌడ్, పాల్గొన్నారు.

ఆలయంలో కార్పొరేటర్ దీపిక పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



150 డివిజన్ శివాజీ నగర్‌లో గురువారం జరిగిన పడిపూజ కార్యక్రమంలో కార్పొరేటర్ కే.దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కార్పొరేటర్ దీపికను సన్మానించారు.

గడువు పెంచాలి

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ 2017 అన్ని కళాశాలలో పరిశోధక విద్యార్థులు, బుక్స్ సబ్మిషన్ సమయాన్ని మరొక మూడు నెలలు పొడిగించాలని విద్యార్థులు కోరారు. విద్యార్థుల అందరికీ న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ రాజేందర్ నాయక్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు.

క్రిటికల్ డుయ్యాల్ లోబ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతం



నవతెలంగాణ-బంజారాహిల్స్

హృద్రోగ కాలేయ సమస్యలకు పరిష్కారానికి మారు పేరుగా నిలిచిన స్టార్ ఆస్పత్రిలో కాలే యతమ్మెల మార్పిడి శస్త్ర చికిత్సను డాక్టర్ రాఘవేంద్రబాబు ఆధ్వర్యంలో గురు వారం వైద్యుల బృందంతో కలిసి మొట్టమొదటిసారి తెలుగు రాష్ట్రాలలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ శాస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. ఈ వ్యాధితో బాధపడే ఎంతోమంది రోగులు వారి జీవితం పై ఆశలు వదులుకుంటున్న తరుణంలో భారతదేశంలోనే ప్రముఖ వైద్యు ల్లో ఒకరైన రాఘవేంద్ర బాబు ఇటువంటి రోగులకు ప్రత్యేక వైద్య చికిత్స అందించి వారి జీవి తాలకు ఆత్మవిశ్వాసం కలిగించడమే కాకుండా శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహిస్తూ అనేకమంది రోగుల ప్రాణాలను ఆసుపత్రి అందిస్తున్న సాంకేతిక సహకారంతో కాపాడుతున్నట్లు తెలిపారు. బంజారా హిల్స్ స్టార్ హాస్పిటల్‌తో పాటు గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న నూతన ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన వైద్య నిపుణుల బృందంతో కలిసి ఈ శస్త్ర చికిత్సను ఆరోగ్యంవంతమైన వాతావరణంలో పూర్తిచేసి రోగికి స ంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందిస్తున్నమన్నారు. రోగి నవీన్‌కు ఈ వ్యాధితో నిత్యం తాను జీవిస్తాను లేదో అన్నట్టు నిరాశ జనకంగా ఉండేవారు కాలేయ మార్పిడికి దాతగా మొదట ఆయన భార్య అంగీకరించగా 116 కేజీలున్న నవీన్ కాలేయానికి ఆమె కాలేయం మార్పిడి సరిపోదని వైద్యులు నిర్ధారించి ఆయన సోదరుడు కాలే మార్పిడికి పనికిరా వచ్చని వైద్య పరీక్షలు నిర్వహించగా గతంలో ధూమపానం మద్యపానం చేసిన ఆయన సోదరుడు కాలేయం కూడా పనికిరాదని తేలడంతో నవీన్ ఆశలు నిరాశలయ్యాయి. మరణించిన రోగులు ఎవరైనా దాతలుగా దొరికే వరకు వేచి ఉండాలని వైద్యులు సూచించడంతోపాటు ఇద్దరు కుటుంబ సభ్యుల నుండి కాలయ కణతిల మార్పిడి దీనిని అంగ్లంలో (డ్యూయల్ లోబ్ లివర్ ట్రాన్స్ ప్లాంట్) అంటారు. ఈ విధానంతో రోగికి శస్త్ర చికిత్స విజయ వంతంగా నిర్వహించగలిగామని స్టార్ ఆసుపత్రి సిఓఓ రాహుల్ మెడెక్కర్ తెలిపారు.ఈ శస్త్ర చికిత్సకు తనకు పూర్తి సహకారం అందించడంలో బాధ్యత వహించిన స్టార్ ఆసుపత్రి ఎండి డాక్టర్ గోపీచంద్ మన్నం, జాయింట్ మేనే జింగ్ డైరెక్టర్ రమేష్ గుడగాపాటి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు డాక్టర్ రాఘవేంద్రబాబు తెలిపారు.ఈ శాస్త్ర చికిత్సకూ సుమారు 16 గంటల పాటు నిర్వహించిన అనం తరం రోగి సంపూర్ణ ఆరోగ్యంగా జీవితాన్ని గడిపెలా అన్ని రకాల కార్యక్రమాలు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు.

విద్యార్థుల హెచ్చరికతో ముళ్ల కంచెల తొలగింపు



నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు, విద్యార్థి సంఘాల పోరాటంతో ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలనా భవన్‌కు చుట్టు ఉన్న ముళ్ల కంచెలను గురువారం ఉదయం తొలగించినట్లు తెలిపారు. దీనితో విద్యా ర్థులు హర్షం వ్యక్తం చేశారు. ఒప్పుకున్న ఓయూ అధికారులు దగ్గరుండి ముండ్లకంచెలు ఓయూ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, ఎస్ఐ మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఇన్స్‌పెక్టర్‌కు సత్కారం



ఓయూ ఉన్న ముళ్ల కంచెలు బారి కేడ్లు తొలగిం చాలని పోరాటం చేసిన విద్యార్థులు విద్యా ర్థి సంఘాల నాయకులకు, ఓయూ అడ్మినిస్ట్రేషన్ అధికారుల మధ్య వారధిగా ఉండి ముళ్ల కంచెలు తీసివేయించడంలో, ముఖ్య భూమిక పోషించిన ఓ యూ సీఐ ఆంజనేయులుకి పోలీస్ అధికారులకి సిబ్బం దికి, విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అనం తరం టీఎస్సీ జేఏసీ స్టేట్ ప్రెసి డెంట్ ఓయూ కాంగ్రెస్ నాయకులు వలిగొండ నర సింహ, పల్లెఅర్జున్, పార్థు, మనోహర్ సాగర్ పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవితాన్ని కోరుకుంటున్న ప్రజలు

ఆనంద్ నిచాని



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రస్తుత జీవనశైలికి అనుగుణమైన వాటిని అందుబాటులోకి తేవటం ప్రజలు కోరుకుంటున్న నాణ్యత ఆరోగ్య సంరక్షణను అందించే వాటిని అందుబాటు ధరల్లో అందించడమే లక్ష్యమని నాగ్ని ఫిక్స్ ఇండియా సంస్థ ఎండి ఆనంద్ నిజాని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బంజారా హిల్స్‌లోనిని తాజ్ డెక్కన్‌లో ఏర్గో ట్రై ఎలక్ట్రికల్ బెడ్‌ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఏర్గో ట్రై ఎలక్ట్రికల్ బెడ్ను సిల్వర్ బీచ్‌వుడ్ తో దృఢంగా నిర్మిం చడంతో పాటు తెలుగు రాష్ట్రాలలో 89 మంది డీలర్లతో నగరంలోని హిల్స్ ప్రాంతాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక డిస్కౌ ంట్లు 40 శాతం వృద్ధి 21 కోట్ల మార్కెట్ షేర్ కలిగి ఉందన్నారు. ఈసందర్భంగా తాము నూతనంగా ఈఎంఐ 35-35ను నెల వారీగా ప్రజలకు అందు బాటులోకి తీసుకు వచ్చామని ఈ అవకాశాన్ని ప్రజలం దరూ సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు.



ఘంటసాల ఆపాత మధుర గీతాల విభావరి

నవతెలంగాణ-కల్చరల్

మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 101వ జయంతి ని పురస్కరించుకొని గత ఇరవై రోజుల పైగా వివిధ వేదికల పై అయన పాటలను జంట నగరాలకు చెందిన గాయనీగాయకులు గానం చేయగా సంగీత ప్రియులైన శ్రోతలు ఆస్వాదిస్తున్నారు. ఇందులో భాగంగానే శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై సద్గురు ఘంటసాల గాన కళా ప్రవంతి నిర్వహణలో దాసరి శ్రీహరి సహా గాయకులు సురేఖ శ్రీదేవి,లక్ష్మీ గాయత్రిలతో కలసి పలు పాటలను ఆలపించి శ్రోతలను రంజింప జేశారు. అమెరికాలో ఉన్న దాసరి శ్రీహరి కుమారులు వారి కుటుంబ సభ్యులు మాధవ్, మనో దివ్య,మౌనిక,దిరెన్,అఖిలేష్,స్వర్ణలత లు కూడా అలనాటి పాటలను పాడటం విశేషం. ఈ సందర్భంగా జరిగిన సభలో వంశీ సంస్థల అధినేత వంశీ రామ రాజు పాల్గొని గాయనీ గాయకులను సత్కరించి మాట్లాడారు. దాసరి శ్రీహరి కుటుంబ సభ్యులు ప్రత్యేకించి నేటి తరం వారు కూడా ఘంటసాల పాటలను పాడటం ప్రశంసనీయం అన్నారు. గాయకుడు పీ.వీ.ఎస్.ఎన్.శర్మ, కళాభిమని నర్సింగ్ రావు లు పాల్గొన్నారు



అన్నా మధుసూదన రావు గానంలో మాధుర్యం

నవతెలంగాణ-కల్చరల్

వృత్తి రీత్యా అమెరికాలో స్థిరపడినా తెలుగు మాటను పాటను ఆరాధించే అన్నా మధుసూదన రావు ఘంటసాల పాటలను తన గళ మాధుర్యంతో ఆలపించారని పలువురు ప్రముఖులు కొనియాడారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ఘంటసాల ఆర్ట్స్ అకాడెమీ నిర్వహణలో ఘంటసాల స్వర పట్టాభిషేకం పేరిట సినీ గాన విభావరి జరిగింది. అన్నా మధుసూదన రావు పీ. నాగేశ్వరరావు ,ప్రణీత చంద్రలతో పాటు అకాడెమీ లో శిక్షణ పొందిన గాయనీ గాయకులు పలు పాటలను ఆలపించారు అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న కళా పోషకులు అశ్వనీ సుబ్బారావు, పీ.వీ. రంగా రావు, మహబూబ్ నగర్ ఘంటసాల సంగీత కళాశాల అధ్యక్షుడు జగదీశ్వర్ లు అన్న మధుసూదన రావును సత్కరించారు.అకాడెమీ స్థాపకుడు ప్రముఖ గాయకుడు శరత్ చంద్ర మాట్లాడుతూ ఘంటసాల సంగీత కళాశాల ఇంటర్నేషనల్‌కు అన్నా మధుసూదన్ రావు అధ్యక్షులుగా నియుక్తుల చేశామని ఆయన ఘంటసాల పాటలను విశ్వవ్యాప్తం చేస్తున్నారని వివ రించారు. ఈల పాట గాయకుడు రామ మోహన్, లక్ష్మణా చార్య, పాల్గొన్నారు. శివ రమ్య వ్యాఖ్యానంతో జరిగిన కార్యక్రమంలో ఐడల్ గాంధర్వ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. గాంధీ వ్యాఖ్యానం సందర్భోచితంగా ఉంది.

ఇంజినీర్లు, ఉద్యోగుల సహకారంతోనే జలమండలి ఘనతలు

- జలమండలి మాజీ ఎండీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్





నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఇన్ని ఘనతలు సాధించిందంటే.. అది ఇంజినీర్లు, ఉద్యోగుల సహకారం వల్లే సాధ్యమైందని జలమండలి మాజీ ఎండీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ అన్నారు. జలమండలి ఇంజినీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఖైరతాబాద్‌లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ భవన్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయనను.. జేఈఏ సభ్యులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలమండలి ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వాళ్లందరి సహకారం వల్లే ప్రజలకు మంచి సేవలు అందించగలిగామన్నారు. హైదరాబాద్‌లో వచ్చే 40 ఏండ్ల వరకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా మంచి ప్రణాళిక రూపొందించామన్నారు. ఇలాంటి ప్రణాళిక దేశంలో మరే నగరంలో లేదని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జలమండలి అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడే స్థాయికి చేరుకోవాలన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా పనిచేసి ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ.. జలమండలి ఉన్నంత కాలం.. ఆయన పేరు నిలిచే ఉంటుందని తెలిపారు. బోర్డులో అధిక కాలం పనిచేసిన ఎండీగానే కాకుండా.. సాధించిన విజయాల్లోనే ఆయన రికార్డు సృష్టించారని కొని యాడారు. బోర్డులో ఎన్నో ఏండ్లుగా ప్రమోషన్ రాని ఉద్యోగు లకు.. పదోన్నతి కల్పించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.

ఆయన హయాంలో దాదాపు 80 శాతం మంది ఉద్యోగులు ప్రమో షన్లు పొందారని గుర్తు చేశారు. తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, అధునాతన సాంకేతికత వినియోగంలో జలమండలిని దేశంలో ఇతర బోర్డుల కంటే ఉన్నతంగా నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా. సత్యనారాయణతో పాటు ఇతర డైరెక్టర్లు, ఈస్కీ ఛైర్మెన్ రామేశ్వర్ రావు, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, జనరల్ సెక్రటరీ హరిశంకర్, ఇతర సభ్యులు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జనరల్ సెక్రటరీ జయరాజ్, జలమండలి ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, ఇతర సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మేనేజింగ్ డైరెక్టర్ గా.. జలమండలిపై దానకిశోర్ చెరగని ముద్ర

జలమండలి ఎండీగా పనిచేసిన పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గా పదోన్నతిపై వెళ్లారు. హెచ్ఎండీఏ, సీఎండీఏ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన స్థానంలో సీ. సుదర్శన్ రెడ్డి నూతన ఎండీగా నియమితులయ్యారు.

1996 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన దానకిశోర్ 2016 ఏప్రిల్ 7న జలమండలి ఎండీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఏకధాటిగా 2023 డిసెంబరు 17 వరకు ఎండీగా కొనసాగారు. జలమండలి చరిత్రలో సుదీర్ఘకాలం పనిచేసిన మేనేజింగ్ డైరెక్టర్ గా రికార్డు సృష్టించారు. ఐటీ, రెవెన్యూ పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చారు. నగర ప్రజలకు వేసవిలోనూ తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకున్నారు. నగరంలో 100 శాతం మురుగు శుద్ధి చేయాలనే సంకల్పంతో ఎస్టీపీలు, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

'ఉద్యమ పాత్రికేయుల పాత్రను చరిత్రలో లిఖించాలి'

- ఉద్యమ జర్నలిస్టుల కార్యాచరణ సమావేశంలో పలువురు వక్తలు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ఎస్.వేణుగోపాల్, కందుకూరి రమేష్ బాబు, సీనియర్ రిపోర్టర్ మల్లయ్య గౌడ్, సుదర్శన్, పీఎస్ రవీంద్ర, రఫీ, పసునూరి రవీందర్, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల కోసం దశాబ్దకాలం తర్వాత ఓ వేదిక రూపొందడం చారిత్రక సన్నివేశమని, ఈ సందర్భం తెలంగాణ స్ఫూర్తిని చాటడంతో పాటు భవిష్యత్ తరాలకు ఓ దిక్సూచిగా మారాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు.ఉద్యమ జర్నలిస్టుల పాత్రను చరిత్రలో నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.ఉద్యమ అనుభవాలు, సాధించుకున్న విషయాలపై సమగ్ర చర్చ జరగాలని, అందుకు జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని అభిలాషించారు.తెలంగాణ ఉద్యమ సాధనలో ఎన్నో విధాలుగా సమస్యలు ఎదుర్కొన్న జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకొచ్చే లక్ష్యంతో 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కార్యాచరణ సమావేశం' హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలిరాగా అందెశ్రీ విరచిత 'జయ జయహే తెలంగాణ'తో సమావేశం మొదలైంది. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు.జనంసాక్షి ఎడిటర్ ఎంఎం.రహమాన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పూర్వ లోకాయుక్త, సుప్రీంకోర్టు న్యాయమూర్తి (రిటైర్డ్) జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, సింగరేణి సకలజనుల సమ్మె కన్వీనర్ ఎండి.మునీర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల్లో అనేక మంది చేదు అనుభవాలు చవి చూశారని, ఈ విషయం జర్నలిస్టు రఫీ కన్నీళ్లలో కనబడిందన్నారు.అవి భావోద్వేగంతో వచ్చినవే కాదు ఎన్నో అంశాలు మనల్ని తడుముతున్నాయన్నారు. సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఒక్కో గాథ ఉందన్నారు.ఎవ్వరైనా స్వేచ్ఛను సమర్థించకూడదని, సమర్థిస్తే అది నిరంకుశానికి దారితీస్తుందని హెచ్చరించారు.డిపిప్లేన్డ్ పొలిటికల్ పార్టీ పేరిట మంత్రులను సైతం బొమ్మలుగా మార్చేశారని విమర్శించారు.సంస్కారం, నమ్రత కావాలని కోరుకున్నారు కాబట్టే ప్రభుత్వాన్ని మార్చేశారని వ్యాఖ్యానించారు.ఫలితాలు వెలువడిన రోజే తెలంగాణ ప్రజల మీది నుంచి బరువు దిగిపోయిందని కోదండరాం అనడం గత పాలనకు అద్దం పడుతోందని వివరించారు.స్వేచ్ఛకు ఉండే ప్రాముఖ్యతను గుర్తించినందుకే జర్నలిస్టులంతా ఇక్కడికొచ్చి మాట్లాడుతున్నారని, ఈ వేదికను బలోపేతం చేసుకుని కమిటీని రూపొందించుకోవాలని సూచించారు. ప్రతిసారి 70 ఏండ్ల చరిత్ర చెప్పుకోవాల్సిన అవసరం లేదని, 2014 తర్వాత జరిగినదే చర్చలోకి తీసుకోవాలని చెప్పారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఈ సమావేశాన్ని చూస్తే నిరంకుశత్వం ఇంత మందిలో ఉన్నదా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు.ఈ నిరంకు శత్వాన్ని పోగొట్టడం కోసం కీలకమైన పాత్ర ఇప్పుడే మొదల్కైందన్నారు.సమిష్టి వనరులను ఎవరు కొల్లగొట్టారో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రత్యామ్నాయ మార్గాలపై అధ్యయనం చేయాలని సూచించారు.ఇప్పటి వరకు సర్కారు వద్దకు ఫైళ్లకు సరైన పరిష్కారం లేదని, వాటి గురించి అడిగే ధైర్యమూ ఎవరికీ లేకపోయిందని చెప్పారు.ఇన్ని రకాల నియంతృత్వంపై గ్రంథస్థం చేయాలని, ఒక వ్యక్తి ఆధిపత్యానికి దారి తీసిన పరిస్థితులను మననం చేయాలని చెప్పారు. అనంతరం తాటికొండ రమేష్ బాబు తీర్మానాలను ప్రవేశపెట్టగా జర్నలిస్టులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.ఉద్యమ జర్నలిస్టుల కార్యాచ రణలో భాగంగా తాతాల్కిక కన్వీనర్‌గా ఎంఎం.రహమాన్‌ను ఎన్నుకున్నారు. వీక్షణం ఎడిటర్

జియాగూడలో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ - ధూల్ పేట్



జియాగూడ లో దారుణం చోటుచేసుకుంది. ఓ గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి వ్యక్తిని గుర్తుపట్టకుండా బేడ్ షీట్ లో చుట్టి పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఈ దారుణ ఘటన కుల్సుం పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జియాగూడ హిమాం పుర ప్రాంతం చెత్తకుండీ వద్ద బుధవారం అర్ధ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. గురువారం తెల్లవారుజామున స్థానికులు చూసి పోలీసులకు.సమాచారం అందించడంతో పోలీసుల వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. హత్యపై స్థానికంగా పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. హత్యకు పాల్పడిన నిందితులు ఒకరా లేక గ్యాంగ్‌తో చేశారా అనే అనుమానాలతో స్థానికంగా సీసీ ఫుటేజ్ లను పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి గుర్తుపట్ట కుండా కాలిపోవడంతో ఎలాంటి ఆధారాలు లేని కారణంగా ఎవరా వ్యక్తి అనే కోణంలో, హత్య చేసిన వారి ఆచూకీ కోసం విచారణ చేపట్టారు. విచారణ అనంతరం బాధితుల వివరాలు వెల్లడిస్తామని పోలీసులు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that of **PINNITI VIJAYA W/O.PRABHAKAR** aged about 42 years, R/o. No. 8-245, Ramalingeswara Swamy Colony, Medchal-Malkajgiri Dist., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **PINNITI VIJAYA W/O. PRABHAKAR** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY-A

First Legal Opinion in respect of all that the to land an extent of 80 Sq.Yds., in 15 Sy.No. House No.8-245, Premises No. situated at Ramalingeswara Swamy Nagar,Locality Kundanpalle Villge, Keesara Mandal, Medchal-Malkajgiri Dist., 750 Sft., and
bounded by:-NORTH: Plot No.244
SOUTH: Plot No.246
EAST: 20' Feet Road
WEST: Plot No242

By
R. VENKATESHWAR RAO
ADVOCATE
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.,
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad – 72.
Cell.:9391093566 / 8519985749 Email Id: Venkateshwarraoadv@gmail.com

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.Meda Laxmaiah, S/o. M.Mallaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property ie. All that the piece and parcel of the Open land bearing Plot No.18 (South Part), admeasuring 155.55 Sq.yards or 130.03 Sq.mtrs, in Survey Nos.254 and 261, Situated at Kuntloor Village, Abdullapurmet Revenue Mandal, under Pedda Amberpet Munici pality, Ranga Reddy Dist and Bounded as follows:- **NORTH**:Plot No.18 (North Part), **SOUTH**:Plot No.17, **EAST**:25 ft Wide Road, **WEST**:Plot No.21

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No. 2-19-79/A/10/A. Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-39,
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public are hereby informed **Sri. Nacharam Paravathalu S/o Sri Nacharam Yadaiah** aged about 45 years, Occ: Business, R/o.H.No:5-42. Bowrampet village. Dundigal Gandimaisamma Mandal, Medchal Malkajgiri District approached my client /s Shriram Finance Ltd. Himayathnagar Branch. Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 1774/2022, dated **20.1.2022,** regd., by S.R.O., Quthbullapur in his favour with my client towards secure the loan amount

If any person's or Financial institutions have any objection claim or interest or Right in the below mentioned property may approach the undersigned within **seven days** from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the plot No: 220 admeasuring 220 sq., yards or 183 92 sq., mtrs., in sy No 252/part. 267/parf, 267/a, 268/aa, 26B/7, 269, 246/1, 246/2, 246/3 & 250/3, situated at Bowrampet village, Dundigal Gandi maisamma Mandal, Medchal Malkajgiri District, & bounded by
North -30 wide road
South plot No 227
East plot No. 221
West- plot No: 219

(N.V.RAMANA MURTHY)
Advocate
1-2-215/15/2 DOMALGUDA HYDERABAD, Cell:9440142424

PUBLIC NOTICE

The general public are hereby informed that **MR. MAHMOOD AHMED S/o GULAM JEELANI,** aged about 48 Years Occ:- BUSSINESS R/o. H.NO.2-3-510/36, OWaisi Nagar, Amberpet, Hyderabad, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Attapur Branch, Hyderabad for depositing his title deeds Doct. No. 5676/2016 dated 23-11-2016 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned at **MR. MAHMOOD AHMED, S/O GULAM JEELANI** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that The Southern Portion of House Bearing Municipal NO.18-12-419/463, Admeasuring 80 Sq.Yards equivalent to 66.88 Sq.Meters,Out of Total Area 160 Sq.Yards, situated at Hafez Baba Nagar, Kanchan Bagh,HYDERABAD, Telangana State, and Bounded by:
North : Portion of House No.18-12-419/463. South : Road 15'.0 Wide
East : House On Plot Nos.465 &464.
West : House On Plot Nos.462 &461.

For **NomosVistas, The Lawyers,**
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29
Mob:-9849091266

IN THE COURT OF HON'BLE PRL DISTRICT AND SESSIONS JUDGE AT : BHONGIR
AS.No.58 OF 2022

Between:
C.G.Srinivas ...Petitioner/Appellant
AND
Vakiti Ram Reddy and others ...Respondent

NOTICE

To,
4. Thota Deshwantha Rao S/o. Kurma Rao R/o.Rahimkhanguda, Bibinagar (M), Yadadri Bhongir.
5.M.Surender Reddy S/o.Rama subba Reddy, R/o.H.No.213/1, HMT Nagar,Nacharam,Hyd.

Please take notice that the above named Appellant filed above suit against the Respondent No 4 and 5, and the said suit is posted to 22.01.2024 for appearance of Respondent No.4 & 5, Inspite at this notice if you the above named Respondent, fails to appear before the above mentioned court on 22.01.2024 at 10.30 A.M., either in personal or through an Advocate otherwise you will be set exparte and the Hon'ble court will be passed appropriate Order's on merites.

// BY ORDER OF THE COURT//
CH.NARENDRA PRASAD
P.SREEDHAR,I.KISTAIAH,
N.MAHENDRA,
Advocates,Bhongir.
Cell:9247121003.

IN THE COURT OF THE HON'BEL PRINCIPAL JUNIOR CIVIL JUDGE IBRAHIMPATNAM RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAMI
O.S.No. 91 OF 2023

BETWEEN
Nakka Yadamma & Others .....Plaintif
AND
Nakkanamoni Srisailary & another .....Defendants

To,
D2.Sirsanagandla Raghavendra Rao S/o.Jaipal Rao, aged about 32 years, Occ: Business, R/o.1-4-423/4, SRL Colony, Kothapet Hyd

NOTICE

Please take notice that the above-mentioned case plaintiffs fest Partition and separate possession: The case is coming for your appearance i.e., Defendant No.2 The Hon'ble Court was directed me to serve Notice to D2, and you are hereby directed to appear before this Hon ble court **at.10:30.am 27.12.2023** otherwise the suit will be heard in your absence

// BY ORDER OF THE COURT
M/s.MOHD GULAM HYDER,
ADVOCATE
Plot.No.57, Thirumala Hills colony, Ibrahimpatnam, Municipality, Ranga Reddy dist-501506
Cell:9912546709

బహిరంగ ప్రకటన
పత్రాలు పోయినవి

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఎస్.రుక్మయ్య, తండ్రి ఎస్.రాజయ్య, వయసు దాదావు 52 సం॥లు, వృత్తి: లేబర్, నివాసం:ఇ.నెం.2-3-603/49/21, పటేల్‌నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్-12 వారు చెంగిచెర్ల గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఘట్కేసర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల 336చ.గ.లకుగాను 112చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.76/0లోని ప్లాట్ నెం.91 (సదరన్ సైడ్ పార్ట్) కలిగిన అస్తి యొక్క నిజమైన యజమాని. తేది.15.12. 2022న ఎస్.రుక్మయ్య పటేల్‌నగర్ వద్ద అతని ఇంటి ఖాళీచేస్తున్న సమయంలో ఎస్ఆర్‌ఓ. నారపల్లి వద్ద రిజిస్టర్డుగల పత్రం నెం.2342/2010 తేది.09.11.2010 ఆధారంగా చెంగిచెర్ల వద్దగల పై సదరు అస్తి యొక్క ఒరిజినల్ రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ పోయినది. తదుపరిగా, అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ సదరు పత్రాలను కనుగొనబడలేదు, రికవరీకాలేదు. సదరు ఆస్తికి సంబంధించి పై పేర్కొన్న ఒరిజినల్ రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ ఎవరైనా వ్యక్తికి కనిపిస్తే దానిని దిగువ పేర్కొన్న చిరునామాలో అందజేసి బహుమతి పొందగలరు.

మెసర్స్ వినోద్ సింగ్
అడ్వకేట్: 3-4-841, ఫ్లాట్ నెం.001, క్యాస్టిల్ హోమ్స్, బర్కత్‌పుర, హైదరాబాద్-27.
సెల్ నెం: 9291300606.

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT AND SESSIONS JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A. No.154 OF 2022
In
O.S.No.884 OF 2011

Between:
Mohd.Naheem& 2 others All R/o Narsingi Village, Gandipet Mandal, R.R.Dist.
...Petitioners/ Defendants 7,8,9
AND
R.10.Mohammed Chand Pasha, S/o Late Mohd. Gulam Rasool, Aged about 56 years, Occ: Private Service, R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R. District.
.....Respondent No.10

Please take notice that petitioner Naheem & 2 others has filed petition of I.A. No. 154 of 2022 in OS No. 884 of 2011 the notices sent to you were not served. Hence the Hon'ble Court has ordered substituted service of summons by way of paper publication therefore your hereby ordered to appear before the Hon'ble Court either in person or duly authorized advocate on **12-01-2024.**

//BY ORDER OF THE COURT//
D.SHARAT CHANDER,
Advocate,
Flat No.101, Sai Sannidhi Apts, Lane No. 44C, Phanigiri Colony, Kothapet, RR. Dist Cell No. 9573159730, Council for Petitioner

NOTICE TO SHOW CAUSE IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE AT ARMOOR
O.S.No 04 of 2023

Between
Jarupula Ramulu alias Ramreddy S/o Jarupula Hariji Age:52 Years, Occu: Govt Employee, R/o H.No 6-23-671/10,Bangaru Maisamma colony, Goutham Nagar, Nizamabad.
Petitioners
And
Jarupula Govindhu S/o Hariji Age: 57 Years Occu: Govt Employee R/o 1-3, Pandimadugu Village Sirikonda, Nizamabad.
Respondents/defendants

To
Jarupula Govindhu S/o Hariji, Age: 57 Years, Occu: Govt Employee R/o 1-3, Pandimadugu Village Sirikonda, Nizamabad.presently residing at Hyderabad

Whereas above named petitioners/plaintiffs has made an application under 39 Rule 1 and 2 of C.P.C. seeking perpeutual injunction against you to not to interfere into the peacefull possession of the suit schedule party.You are hereby warned to appear in this court in person by a Pleader duly instructed on this 29th day of Dec 2023 at 10.30'o clock in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you lead to rely in support ofyour defence.

Take notice that in default of your appearance on the day above mentioned the suit will be determined EX- PARTE in your absence

"BY THE ORDER OF THE COURT"
Sd/-
M.Shanker
BA, LLB
0/0 H.NO. 6-43/1 V.V Nagar Colony, Mubharaknagar, Nizamabad 503003.
Mob. No. 9441154031

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT :HYDERABAD
O.S.No. 5983 of 2023

Between:-
Borra Venkat Reddy and another ..Plaintiffs
And
1. Y.Govardhan Reddy
2. All Concerned ..Defendants
To
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs and Successors of Late Borra Satyanarayana Reddy S/o. Venkat Ram Reddy was died on 02-12-2020 and similarly their mother Smt.Bora Premalatha w/o. Borra Satyanarayana Reddy was also died intestate on 15-05-2021 and the suit is stands posted to 10/01/2024. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 10/01/2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)
Sd/-
M/s.K.Raja Reddy,
A.V.Sujith Kumar,
Advocates,
Hyd. Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT :: AT MALKAJGJRI
GWOP No. 102 of 2023

Between:-
Smt.N.Ramalaxmi Veena & others .. Petitioners
And
All Concenred .. Respondents
To
All Concenred

Please take notice that the above named Petitioners filed the above G.W.O.P. No. 102 of 2023 to appoint the Petitioner No.1 Smt.Bhattiprolu Rama Lakshmi Veena as guardian of her minor children namely Bhattiprolu Sai Shiva Krithika and Bhattiprolu Sai Shiva Akshaj, as well as seeking permission to alienate the below mentioned petition schedule property including the shares of minor petitioners, against All Concerned and the matter is posted to 28-12-2023 for your appearance and counter, if any. Hence if any person/s is/are having any objection/s, they may appear before this Court on 28-12-2023 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by any concerned along with relevant documentary evidence, failing which the matter will be decided on merits. Schedule of Property All that part and parcel of Flat No.102, H.No.25- 40/19/2A/F102, M.R. Residency,on Plot No.1, in Sy.Nos.546 to 549, 551 & 573, situated at Anantha Saraswathi Nagar, Malkajgiri Mandal, bounded by North : Corridor East : Corridor, South : Unit No.101, West : Unit No.103,

// **By order of the Court** //
AJAY KUMAR BOBBALA
Advocate
30-57/5, Ganesh Nagar, Old Safilguda Malkajgiri, Hyderabad.
Cell : 9246156248, 9550703060

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, SANGAREDDY DISTRICT, AT :: SANGAREDDY
O.S.No. 69 OF 2023

Between :-
Smt. R.Kavitha Devi & others .... Petitioners/Plaintiffs
AND
Smt. Bondili Pentu Bai & Others ....Resp/Defendant no.8

To,
Smt. Gudur Sandhya Rani, W/o. G.Pratish Reddy, Aged about 28 Years, Occ: Housewife, R/o. H.No. 1-7-71/10/202, S.V.Nilayam, Maheshwari Nagar, Habsiguda, Hyderabad- 500007

Please take notice that the above named plaintiffs have filed the above O.S. for Partition in respect of suit schedule property under mentioned Schedule property. The above said matter stands posted to-10-01-2024 for filing of your counter and documents.

Therefore, you have got any sort of claim or interest over the schedule described property be make it convenient to present before the Hon'ble Senior Civil Judge, Sangareddy District at Sangareddy on 10-01-2024 with your objections if any at 10-30 A.M. either personally or through your Advocates. Failing which it will be treated as no claims or objections and matter will be decided as per the material available on record. Hence this Notice.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of agriculture land in Sy.No. 124/AA, admeasuring Ac.0.13 % guntas and land in Sy.No.125/E to an extent of Ac 0.06 guntas thus the total extent of Ac.0.19 % guntas situated Tellapur Village, Ramachandrapuram Mandal, Sangareddy District bounded by:
North: Agriculture land of B.Hanuman Singh
South: Agriculture land of B.Hanuman singh
East: Agriculture land of Veeraiah
West: Agriculture land of B.Narsimha Reddy

//BY ORDER OF THE COURT//
M/S
LADE UDAY (B.com.,L.L.B.)
Advocate (Ts/2710/2007
Off: H.No. 4073, Road. No.11, Vidya Nagar, MIG Phasse-II
R.C.Puram (M), Sangareddy Dist.
Ph.9985987601

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT AND SESSIONS JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.No.153 OF 2022
IN
O.S.No. 884 OF 2011

Between:
Mohd.Naheem & 2 others
All R/o.Narsingi Village, Gandipet Mandal, R.R.Dist.
...Petitioners/ Defendants 7,8,9
AND
R.10.Mohammed Chand Pasha, S/o.Late Mohd.Gulam Rasool, Aged about 56 years, Occ: Private Service, R/o.H.No.5-18, Narsingi Village, Rajendra Nagar Mandal, R.R. District.
...Respondent No.10

Please take notice that petitioner Naheem & others has filed petition of I.A.No.153 of 2022 in OS No. 884 of 2011 the notices sent to you were not served. Hence the Hon'ble Court has ordered substituted service of summons by way of paper publication therefore your hereby ordered to appear before the Hon'ble Court either in person or duly authorized advocate on **12-01-2024.**

//BY ORDER OF THE COURT//
D.SHARAT CHANDER,
Advocate,
Flat No.101, Sai Sannidhi Apts, Lane No.44C, Phanigiri Colony, Kothapet, RR. Dist. Cell No. 9573159730, Council for Petitioner

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DIST AT. MEDCHAL
E.P. No. 07 of 2023

Between:
Smt. Manthri Durga Rani ... Decree Holder
AND
Banda Nagesh and another ... Judgment Debtor

To,1. Banda Nagesh (JDR No.1) S/o. B. Veeraiah Aged about 62 years Occ: Agriculture
2. Banda Bharathi (JDR No.2) W/o. B. Nagesh Aged about 48 years Occ: Household Both are R/o. H. No. 5-62 (Old H. No. 3-96) Pet Basheerabad, Quthubullapur Municipal Circle, Quthubullapur Mandal, Medchal- Malkajgiri.

Please take notices in the above case as the Decree Holder has filed a execution petition for Delivery of Possession in respect of the E.P schedule property against both of you before the Hon'ble Prl Senior Civil Judge, Medchal Malkajgiri Dist at Medchal and the same is coming up for your appearance, for which the Decree Holder has deposited the process in several times against both of you in the above case, but where as you are intentionally and deliberately avoided to receive the notices in the above case, as such in view of the same the said Hon'ble court pleased to order notices in the paper publication by way of substituting service of notices against you in this paper publication and posted the matter for your appearance on 29.12.2023 at 10.30 AM either in persons or through counsels on the said date, place and time, failing which the matter will be decided accordingly.

// **By Order of the Court** //
M/S. S.BHASKER REDDY
Advocate
H.No. 3-5-1089/1H
Metro Pillar 1155, Narayanaguda,Hyd-29
Cell.No.9848060997

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, COURT NOTICE SANGAREDDY DISTRICT AT: SANGA REDDY
O.S.NO. 65 OF 2023

Between: -
Seri Sudhakar Reddy and others .... PlaintiffsSmt. Seri Laxmamma and others ....Defendants
And

To.
D-8. P. Devender Rao S/o: P. Rajeshwar Rao, aged about: 66 Years, Occ: Business, R/o: Plot No.322, Kamalapuri Colony, Hyderabad.
D-10. P. Vasudeva Reddy S/o: Late P. Joga Reddy, aged about: 65 Years, Occ: Business, R/o: H.No.2-19-90, Kalyanpuri Colony, Uppal, Hyderabad.
D-11. K. Narahari S/o: Late Lakshminarayana, aged about: 75 Years, Occ: Business, R/o: Flat No.2, Venkat Residency, Huda Colony, Chandanagar, Hyderabad.
D-18. M/s. Snigdha Infra Office# Plot No.296, Ravindra Co-operative Housing Society, Kakateeya Hills,Madhapur, Hyderabad. Represented by its Managing Partner, J. Jagadish S/o: JSR Das, aged about: 39 Years, Occ: Business, R/o: Plot No.45, H-Block, Madhura Nagar, Hyderabad. 500038.

Take notice that, the above named Plaintiffs filed the above suit for partition and Separate possession against you and others, and suit is stands posted to 29-01-2024 for your appearance.

Therefore you are hereby informed to be present on 29-01-2024 at 10-30 a.m., before the above said Court either in person or through an Advocate, failing which the matter will be decided against you as per the Law.

(BY ORDER OF THE COURT)
M. NARSINGH RAO
Advocate
Cell No. 9440017511

డీసీసీబీ ఛైర్మెన్ సత్తయ్యకు సన్మానం



నవతెలంగాణ - తుర్కయంజాల్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొత్తకుర్మ సత్తయ్యను ఆయన నివాసంలో తుర్కయంజాల్ కుర్మసంఘం నాయకులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సత్తయ్య మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బొడ్డు శ్రీను, కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి బాబయ్య, జనరల్ సెక్రెటరీ గుండ నర్సింహ, డైరెక్టర్‌లు గుండ రాజు, బంగిలక్ష్మమ్మ యూత్ అధ్యక్షులు కలకొండ రవీందర్, గుండ లింగమయ్య, గుండ శ్రీశైలం, గుండ రాములు, గుండ కృష్ణ, కొత్తకుర్మ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



నవతెలంగాణ - హయత్ నగర్

దివ్యాంగుల సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా దివ్యాంగుల సోదరి సోదరీమణులకు గురువారం ఫౌండేషన్ ఛైర్మన్ కందికంటి వెంకన్న దుప్పట్లు అందజేశారు. తర్వాత కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎస్ఐ నరసింహ, ఎంపీడీవో నల్గొండ శీనన్న, డాక్టరేట్ నాగేశ్వరావు, జర్నలిజం పూల నాగరాజు, శిరిడి సాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ డాక్టర్ నరసింహ యాదవ్, డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి, ఎర్ర రవీందర్, రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్, శివ, పాండు, వైస్ ప్రెసిడెంట్ దాసరి బాబు, సిహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఒంటిగంటే... డెడ్‌లైన్



- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు
- కస్టమర్లు ఇంటికి వెళ్లేందుకు క్యాబ్‌లు, డ్రైవర్లను ఏర్పాటు చేయాలి
- డీజేలకు అనుమతి లేదు
- ఆకస్మిక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫుల్ జోష్‌ను ఆస్వాదించాలని నగర వాసులు ఓవైపు వేడుకలకు సిద్ధంగాకా, మరో పక్క నూతన సంవత్సర వేడుకలపై పోలీస్ యంత్రాగం దృష్టి సారించింది. కొత్త సంవత్సర వేడుకలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రతలు తీసుకుంటున్నారు. డిసెంబర్ 31న అర్ధరాత్రి 1గంటలోపు పబ్‌లు స్టార్‌హెూటెళ్లు, మద్యం దుకాణాలు, వైన్స్‌లు, రెస్టారెంట్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

క్లబ్‌లు, పబ్బులు, రెస్టారెంట్లు, బార్లలో వేడుకలపై ఆంక్షలు విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కొరఢా ఝులించేందుకు రంగం సిద్ధం చేశారు. న్యూ ఇయర్‌పార్టీల్లో డీజేలకు అనుమతిని నిరాకరిం చారు. ఈవెంట్ల కోసం నిర్వాహకులు ముందే అనుమతి తీసుకోవాలని, పరిమితికి మించి పాసులు విక్రయిస్తే చర్యలు తప్పవు. ఈవెంట్లు నిర్వహించే వారు భద్ర చర్యలు తీసుకోవాలి. అవసరమైన సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలి.

అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. పార్టీల్లో డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ వెంట్లలో మద్యం సరఫరా చేసిన నిర్వాహకులే కస్టమర్లు ఇంటి వెళ్లేందుకు క్యాబ్‌లు, డ్రైవర్లను ఏర్పాటు చేయాలి. నగరంలో ఆకస్మికంగా డ్రం కెన్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించనున్నారు. మ ద్యం తాగి వాహనాలు నడిపిస్తే పోలీసులు కేసు లు నమోదు చేస్తారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా రాత్రి 11 నుంచి మరుసటి రోజు ఉద యం 5 గంటల వరకు అన్ని ఫ్లైఓవర్లు మూసివే యనున్నారు. మారుణాయుధాలు తీసుకెళ్లడం నిషేధించారు. స్థానికులను ఇబ్బందులకు గురి చేసినా, పోలీసుల నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్వాహకులు సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను నిలుపాలి. రోడ్లపై వాహనాలు పార్క్‌చేసినా, అడ్డదిడ్డంగా వాహనాలను నడిపిస్తూ హంగామా సృష్టించినా కేసులు నమోదు చేస్తామని వాహనదారులను పోలీసులు హెచ్చరించారు.

డ్రగ్స్ సరఫరాపై ప్రత్యేక నిఘా

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించే విందులు, వినోదాల్లో డ్రగ్స్ సరఫరా అవుతాయని అనుమానిస్తున్న పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక ముఠాలతో పాటు అంతర్‌రాష్ట్ర ముఠాలపై నిఘా పెంచారు. కొన్ని ముఠాలు ఈ వేడుకల్లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నాయని అందిన సమాచారంతో పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఇందులో భాగంగానే మూడు కమిషనరేట్ల పరిధిల్లో గత కొద్దిరోజులుగా వరుసగా దాడులు నిర్వహిస్తున్న పోలీసులు భారీ ఎత్తున గంజాయి, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంటున్న విషయం తెలిసిందే. గత సోమవారం నగరంలోని పలు పబ్‌లపై దాడులు నిర్వహించిన నార్కోటెక్ పోలీసులు పలువురిని అరెస్టు చేశారు.

మరోచోట పునరావాసం కల్పిస్తా



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హయత్ నగర్

కలెక్టర్‌తో మాట్లాడి మరో చోట పునరావాసం కల్పిస్తా అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గుడిసె వాసులను భరోసా ఇచ్చారు. నేషనల్ హైవే విస్తరణలో భాగంగా హయత్‌నగర్ రేడియో స్టేషన్ ప్రధాన రహదారిపై గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న వాళ్లవి కొన్ని గుడిసెలను అధికారులు తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గుడిసెవాసులు ఆకస్మాత్తుగా వెళ్ళాలి అంటే మేము ఎక్కడికి వెళ్ళాలి అని ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మీరందరు ఆటోనగర్ క్రీడా గోడను ఆనుకొని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో పలుమార్లు దొంగ కరెంటు అని అధికారులు మీ మీద కేసులు పెట్టినా నేనే దగ్గరుండి అధికారులతో మాట్లాడి.. మీ మీద కేసులు లేకుండా చేశానని గుర్తు చేశారు. ఆ ప్రదేశం నందు అంతర్జాతీయ బస్ టెర్మినల్ ప్రతిపాదనలో భాగంగా మిమ్మల్ని అక్కడ నుంచి తర లించి హయత్ నగర్ రేడియో స్టేషన్ దగ్గరకు తరలించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. మీకు కరెంటు మీటర్లు ఇప్పించడమే కాకుండా మంచినీరు, డ్రైనేజీ, మూత్రశాలలు, స్ట్రీట్ లైట్స్, వీది వ్యాపారుల లైసెన్స్ తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా గుడిసెలు తొలగించాలని అధికారులు తెలిపిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చే రెండు సార్లు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అనివార్య కారణాల వలన ఆ మీటింగ్ వాయిదా పడిందని తెలిపారు. మరోసారి కలెక్టర్‌తో మాట్లాడి మరొక్కచోట పునరావాసం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి అండగా నిలవాలని కోరారు.

పలు చోట్ల అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునుగనూర్ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను అబ్దుల్లాపూర్‌మెట్ రెవిన్యూ అధికారులు గురువారం కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు గత నెలలో జరిగిన ఎన్నికల్లో బిజీగా ఉన్నారన్నారు. ఇదే అదనుగా భావించి కొంతమంది అక్రమార్కులు మునుగనూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 38లో పక్క ఇండ్లు నిర్మించారన్నారు. మరి కొంతమంది గుడిసెలు వేశారన్నారు. స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన తహసీల్దార్ రవీందర్ దత్తు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిందిగా ఆర్ఐ భిక్షపతికి ఆదేశాలు జారీ చేశారన్నారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ పోలీసు బలగంతో అక్కడకు చేరుకొని అక్రమ నిర్మాణాలను కూల్చి వేసినట్లు తెలిపారు. అక్రమార్కులు రెవెన్యూ అధికారులతో కొంత సేపు వాగ్వివాదం చేశారు. దీంతో పోలీసులు అక్రమార్కులతో మాట్లాడి అక్కడినుండి పంపించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని బాలాపూర్ మండల తహసీల్దార్ మాధవి రెడ్డి హెచ్చరించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లిలో సర్వే నెంబర్ 99/1లో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని ఇండ్ల నిర్మాణం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం తహసీల్దారు మాధవి రెడ్డి ఆదేశం మేరకు ఆర్ ఐ.షేక్ జమిల్ పహడి షరీఫ్ పోలీసుల సహకరంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరూ ఆక్రమించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, వేలాది రూపాయలకు పేదలకు అమ్ముకొని లక్షలు గడిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఇక్కడ ఎవరూ అక్రమ నిర్మాణాలు చేయకూడదని బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బందిలు పాల్గొన్నారు.





వైన్స్‌ను వేరే చోటుకు మార్చాలి : కార్పొరేటర్ కళ్లెం



నవతెలంగాణ - హయత్ నగర్

కాలనీవాసులకు ఇబ్బంది కలిగిస్తున్న బార్, వైన్స్‌లను ఇక్కడి నుండి వేరే చోటుకు మార్చాలని కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. వీరభద్ర కాలనీవాసులు, బీజేపీ నాయకులతో కలిసి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న వీరభద్ర కాలనీకి నాలుగు ప్రధాన రోడ్ మార్గాలు ఉండగా.. ప్రతి మార్గంలోను వైన్స్ లేదా బార్ ఉండడంతో కాలనీ వాసులకు ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న హాస్పిటల్ సమీపంలోనే బార్ ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తూ బార్ ఎదుట బైఠాయించి, నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. రాత్రివేళలా మహిళలు, చిన్నపిల్లలు ఇళ్లలో నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారని అన్నారు. కాలనీ వీధుల్లోనూ ఎక్కడపడితే అక్కడ తాగి మందు సీసాలు, మూత్ర విసర్జన చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా తాగి ప్రతి రోజు పెద్ద పెద్ద అరుపులతో గొడవలు జరుగుతున్నాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఇక్కడ కేవలం మద్యం కాకుండా మత్తు పదార్థాలు కూడా తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో కాలనీవాసులు డాక్టర్ అజయ్, స్వామి గౌడ్, విజయ్ కుమార్, శ్రీధర్, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగాని శ్రీను, వస్పరి వెంకటేష్, జనార్దన్, శ్రీధర్, మధు, బాలు నాయక్, శంకర్ నాయక్, అరుణ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ జోన్‌లోని 9 స్టేషన్లలో.. 9500 కేసులు..



- ప్రధాన కేసుల్లో 58మందికి జైలు శిక్ష.. నలుగురికి జీవిత ఖైదు..
- 63.16 శాతం పెరిగిన రికవరీ
- 877 రోడ్డు ప్రమాదాల్లో 136 మంది మృతి

నవతెలంగాణ- హయత్ నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీ నగర్ జోన్‌లో గతంలో 17పోలీస్ స్టేషన్‌లు ఉండగా..ఈ ఏడాది మార్చిలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అందుబాటులో న్యాయం కోసం నూతనంగా మహేశ్వరం జోన్‌గా విడిపోయింది. ప్రస్తుతం ఎల్బీ నగర్ జోన్‌లో రెండు (వనస్థలిపురం, ఎల్బీనగర్) డివిజన్లు ఉన్నాయి. సరూర్‌నగర్, నాగోల్, ఎల్బీ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, మీర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్, చైతన్యపురి, సరూర్‌నగర్ మహిళా పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయి.

ఈ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఏడాది మొత్తం 9500కేసులు నమోదయ్యాయి. అందులో గంజాయి 76కేసులు నమోదు కాగా 2461కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 105మందిని అరెస్ట్ చేశారు. 99 రేప్ కేసులు, 22హత్య కేసులు, 146 కిడ్నాప్ కేసులు, వివిధ రకాల దొంగతనాల కేసులు 1465 నమోదయ్యాయి.

877 రోడ్డు ప్రమాదాలు జరుగగా.. అందులో చనిపోయిన వారు 136 మంది. పలు రకాల చీటింగ్ కేసులు 1152 నమోదయ్యాయి. మొత్తంగా జోన్‌లో ఈ ఏడాది సుమారు 5 కేసులు సంచలనం సృష్టించాయని పోలీసులు చెబుతున్నారు. 39 కేసుల్లో 58మందికి కోర్ట్ శిక్ష వేయడంతో పాటు అందులో నలుగురికి జీవిత ఖైదు విధించినట్లు డీసీపీ వెల్లడించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో స్వాధీనం చేసుకున్న సొత్తు..

ఈ ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఎల్బీనగర్ పరిధిలో రూ. 10కోట్ల 34లక్షల నగదు, రూ.6లక్షల 45వేలు విలువ చేసే మద్యం పట్టుకున్నారు. రూ. 95లక్షల 13వేల విలువ గల గంజాయిని, 769 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఏడాది సంచలన కేసులు..

మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాచ్‌మెన్‌గా ఉన్న మహిళ(40)ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఒంటిపై ఉన్న నగల కోసం కాల్చి చంపారు. అదే స్టేషన్ పరిధిలో ఒక రౌడీ షీటర్‌తో పాటుగా మరో ఇద్దరు కలిసి బాలికను రేప్ చేసి, అడ్డు వచ్చిన వారిని సైతం కత్తులతో దాడి చేసి బెదిరించారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఓ కానిస్టేబుల్ అతని భార్యను బిల్డింగ్‌పై నుండి తోసివేశాడు. అంతేకాదు వారి పిల్లలను సైతం చంపేందుకు ప్రయత్నాలు చేయగా..స్థానికుల సహాయంతో పిల్లలు బతికారు. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హిందూ అబ్బాయి, ముస్లిం అమ్మాయి ప్రేమించుకున్నారు. వారిద్దరు చెరువు కట్ట వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా ఆ అబ్బాయిని అతి కిరాతకంగా కత్తులతో హత్య చేశారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మహిళ అర్ధరాత్రి రోడ్డుపై ఉండగా ఆమెపై అనుమానం వచ్చిన పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చి ఆమెను చితకబాదారు. ఆ కేస్ ఎన్నికల సమయంలో ప్రతి పక్షాలకు ఆసరాగా మారింది. అందులో ఒక ఎస్ఐ, ఒక హెూమ్ గార్డ్‌ను బదిలీ చేసి, ముగ్గురుపై సస్పెన్షన్ వేటు వేశారు ఉన్నతాధికారులు.





సిబ్బంది, ప్రజల సహకారంతో నేరాలు తగ్గాయి

తమ సిబ్బంది, ప్రజల సహకారంతో గత ఏడాది కంటే ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గడంతో పాటు రికవరీ రేట్ 63.16 శాతం పెరిగింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. నిరంతరం ఉన్నతాధికారుల సూచనలతో విజయవంతం అయ్యాం. ఎల్బీనగర్ జోన్‌లో నేరాలకు ఎలాంటి తావు లేకుండా సీసీ కెమెరాల నిఘా, నిరంతరంగా పర్యవేక్షిస్తున్నాం. ఇబ్రాహీంపట్నం, ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో కూడా ప్రజలకు భరోసా కల్పించడంలో తమ సిబ్బంది కృషి అమోఘం. ప్రజలు సైతం మత్తు పదార్థాల నివారణ కోసం పోలీసులకు సహకరించాలి.

ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి శ్రీ



ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ - బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ సబితా ఇంద్రారెడ్డి కాలనీలో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జీ.కే. రూపస్ మాట్లాడుతూ క్రీస్తు జనన నాటకం, మహిళలు చేసిన కోలాటాలు అందర్నీ ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాందాస్, జీకే ఓనేసిపర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు భలే దానియల్, జీకే క్రిస్టఫర్, కె రామచంద్రయ్య, ప్రసాద్, కేఎం కుమార్, చందు, డేవిడ్, కిరణ్, శివాజీ, బబ్లు, జోయల్ మహిళలు పాల్గొన్నారు.





అమ్మ ఒడే మొదటి బడి. అందుకే ప్రతి ఒక్కరికి అమ్మే ఆది గురువు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తల్లి అడుగుజాడల్ని, కళనీ గమనిస్తూ, అనుసరిస్తూ పెరిగింది. అదే కళా పారంపర్యతో రెండవ తరం కథక్ డాన్సర్‌గా ఎంతో ప్రతిభను కనబరుస్తున్నది. ఆమె మరెవరో కాదు... కళా రంగానికే వన్నె తెచ్చిన భక్తి దేశ్ పాండే. పదేండ్ల వయసులోనే తల్లి ద్వారా నేర్చుకున్న కళను తనకంటే జూనియర్ విద్యార్థులకు బోధించి, వి హబ్ ఇంక్యుబేటర్ మద్దతుతో కూడా తన కళకు మరింతగా ఇనుమడించేలా చేశారు. కథక్ డాన్సర్ గానే కాకుండా నటిగా కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆమె పరిచయం నేటి మానవిలో..

కళను ప్రపంచానికి పరిచయం చేస్తూ...



తల్లి పండిట్ విద్యా దేశ్ పాండే కథక్ డాన్సర్ కావడంతో సహజంగానే భక్తి దేశ్ పాండే పదేండ్ల వయసులోనే తల్లి ద్వారా కథక్ నేర్చుకుంది. ఆ వయసులోనే తనకంటే చిన్నపిల్లలకు కథక్ నేర్పించేది. అలా నేర్పించడం మామూలు విషయం కాదు. తనలోని కళా నైపుణ్యంతో అందరినీ అబ్బురపరిచేది.

చదువుతో పాటు కళపై మక్కువ

భక్తి దేశ్ పాండే కాలేజీ చదువు కోసం 18 ఏంతడ్ల వయసులో ముంబాయికి మారారు. వీరు మాస్ మీడియాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివారు. చదువుతూనే తన కళను ఇతరులకు నేర్పించ సాగారు. ఇంతింతయి వటుడింతై... అన్నట్టుగా ఒక్కో మెట్టూ ఎక్కుతగా మంచి కళాకారురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తన జీవితాన్ని కళకే అంకితం చేయాలని భావించి తదనుగుణంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కథక్ డాన్సర్‌గా ఎదిగారు. అంతేకాకుండా మంచి నటిగా కూడా వివిధ భాషలలో గుర్తింపు పొందడం విశేషం. ఈ క్రమంలోనే కథక్ డాన్సర్‌గా థియేటర్ ఆర్టిస్టుగా ఎదుగుతూ మరాఠీ టీవీ సీరియల్స్‌లో ప్రధానమైన పాత్రను పోషించారు. ఆమె చేసిన టీవీ షోలు అత్యధిక టీఆర్పి రేటింగ్ అందుకుని ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. వృత్తిపరంగా కూడా అనేక షోలను ఎంచుకొని రాణించడం గర్వించదగ్గ విషయం.

వి హబ్ ప్రోత్సాహంతో...

నటిగా బిజీగా మారిన ఆమెకు సమయం సరిపోయేది కాదు. దాని వల్ల ఎక్కువ మంది విద్యార్థులకు కథక్ నేర్పించలేకపోతున్నారనే విషయంలో కొంత బాధపడేవారు. ఎంతో గొప్ప గొప్ప వారిగా చెప్పుకునే ప్రముఖులు కూడా నేర్చుకోలేని, ఆసక్తి చూపించని కథక్‌ను తాను నేర్చుకోవడం ఎంతో గర్వకారణం అని దేశ్ పాండే చెప్పే తీరు ఆ కళపై తనకున్న ఆసక్తిని తెలియజేస్తుంది. తను నేర్చుకున్న కథక్‌ని ఇంకా ఎంతోమందికి అందించడానికి, నేర్పించడానికి సాంకేతికపరంగా వచ్చిన ఆలోచనే దేశ్ పాండేను ఒక అడుగు ముందుకు వేసేలా చేసింది. ప్రణాళికకు అనుగుణంగా వి హబ్ వారి సహకారం తోడైంది. ఇండియన్ ఆర్ట్ లెర్నింగ్ కోసం వారు ఆమెను ముందుకు ప్రోత్సహించారు.

ఆన్‌లైన్ ద్వారా

వి హబ్ వారు పెట్టుబడి పెట్టడంతో మంచి సహకారం తోడై 2020 మార్చి 22వ తేదీ నుండి ఇప్పటి వరకు సాంకేతికంగా సుమారు 30 వేల మంది విద్యార్థులకు ఈ వేదిక ద్వారా కళను నేర్పించారు. ఆన్‌లైన్‌లో కళను నేర్చుకునేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ముందుకు వచ్చారు. దాంతో నేర్పించడానికి గురువులు అవసరం కాబట్టి భారతీయ కళాకారులతో సహా 35 మందితో కూడిన బృందంతో గురువులను దేశ్ పాండే ఆధ్వర్యంలో తీర్చిదిద్దడం ఊహించని సాంకేతిక విజయం అని చెప్పవచ్చు. ఈ ప్లాట్ఫారం ద్వారా ఈ కళ ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉన్నవారందరికీ అందుబాటులోకి రావడమే కాకుండా, మంచి ఆదాయ వనరుగా కూడా మారింది. దాంతో కళను నేర్చుకునే వారి సంఖ్య, నేర్పించే వారి సంఖ్య కూడా పెరిగి గొప్ప విజయం సాధించారు.

గొప్ప గొప్ప వేదికలపై...

ఇంత మంది కళా కారులను తయారు చేసిన దేశ్ పాండే భారత దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన గొప్ప గొప్ప వేదికలపై ప్రదర్శనలిచ్చారు. అంతేకాకుండా ఎన్నో బాలీవుడ్ సినిమాలకు తన కళను అందించారు. అలాగే అనేక రియాలిటీ షోలకు కొరియోగ్రఫీ కూడా చేశారు. అంతే కాకుండా గుర్తింపు పొందిన ఇండియన్ ఫస్ట్ ఆల్ గర్ల్స్, ఇండియన్ క్లాసికల్ బ్యాండ్, సఖి వంటి వాటిలో భాగం కావడం వీరి కళా ప్రేమకు తార్కాణం. తల్లి పండిట్ దేశ్ పాండే స్ఫూర్తి, లెజెండరీ గురువు పండిట్ శిక్షణలో నేర్చుకున్న కళను, ఇంకా బిర్జు మహారాజ్ పండిట్ సురేష్ తల్వాల్కర్ వంటి వారితో కలిసి సహ వ్యవస్థాపకురాలిగా కళా సాధన చేస్తూ, కథక్‌ను నేర్చుకోవాలనుకున్న వారి ఆసక్తికి అనుగుణంగా ఆర్ట్ ఫిల్స్ ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచడం విశేషం. ఇంతటి గొప్ప కళా ప్రతిభను కలిగి తనదైన శైలిలో కళా రంగంలో ప్రత్యేకతను దశదిశల చాటుకుంటున్న దేశ్ పాండే కథక్ కళాకారిణిగా ప్రతి ఒక్కరికి ఆదర్శం. ఆమె సాధిస్తున్న విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకం.

- డా ఓరుగంటి సరస్వతి



లివర్ సమస్య ఉందా?

లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలా ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. ప్రపంచ జనాభాలో సుమారు 38 శాతం మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

గ్రీన్ టీ.. : గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పని తీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.

సిట్రస్ పండ్లు.. : ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. లివర్ అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.

పసుపు.. : పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. అందుకే డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోవాలి.

క్రూసిఫరస్ కూరగాయలు.. : క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

బీట్‌రూట్.. : బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పని తీరును మెరుగుపరుస్తాయి.

ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్.. : ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికీ సహాయపడతాయి. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తుంది.

వాల్‌నట్స్.. : వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి.

నేడు వామపక్షాల నిరసనలు

(మొదటిపేజీ తరువాయి)

సాంబశివరావు, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చలపతిరావు, సీపీఐఎంఎల్(న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఎస్‌యూసీఐ(సి) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.మురహరి, ఆర్‌ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరాములు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి, సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు రాజేశ్, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు ప్రసాదన్న సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో చోటుచేసుకున్న పొగబాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలనీ, దోషులను కఠినంగా శిక్షించి దేశ భద్రతను కాపాడాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయని తెలిపారు. దీనిపై సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ వైఖరిని నిలదీసిన 141 మంది ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్రం కర్కశంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ నిరసనలకు పిలునిచ్చామని తెలిపారు.

విద్యుత్‌శాఖ తన అంతర్గత సామర్థ్యాన్ని పెంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

"శ్వేతపత్రం" ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెగ్యులేటరీ కమిషన్‌లో వినియోగదారులు చేసిన సూచనలను ప్రభుత్వం పాటించకపోవడంతో డిస్కంలు రూ.62,462 కోట్ల అప్పుల్లో కూరుకు పోయాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థల నుంచి రూ.28,842 కోట్ల బకాయిలు వసూలు కాలేదని పేర్కొన్నారు. ఒక్క సాగునీటి శాఖే రూ.14193 కోట్లు చెల్లించాల్సి ఉండటంతో 2018 నుంచి 2022 వరకు "విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్" ఫంక్షనింగ్ నిలిపివేసిందని తెలిపారు. విద్యుత్ సంస్థలు గత నాలుగేండ్లలో రూ.32వేల కోట్ల లోటు చూపాయనీ, దీనికి తోడు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూ.30,406కోట్లు బాకీ పడ్డాయని గుర్తు చేశారు. ప్రతేడాది ఆర్థిక సంవత్సరంలో లెక్కలను సరిచూసుకుని బాకీలను తగ్గించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. డిస్కంలు, ట్రాన్స్‌మిషన్ జనరేషన్ కేంద్రాలు తమ అంతర్గత సామర్థ్యం పెంచుకోవడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని తమ్మినేని ఆ ప్రకటనలో కోరారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టు, భద్రాద్రి ప్రాజెక్టులో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడకంపైన, చత్తీస్‌గడ్‌తో విద్యుత్ ఒప్పందంపైన అసెంబ్లీలో న్యాయ విచారణకు ఆదేశించడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

సంక్రాంతి తర్వాత ఓటాన్ అకౌంట్?

(మొదటిపేజీ తరువాయి)

బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏప్రిల్, మే, జూన్ త్రైమాసికానికి సరిపోయేంత బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశ పెట్టి ఆమోదించనుంది. ఆ తర్వాత తొమ్మిది నెలలకు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఈ లోపు రాష్ట్రానికి వస్తున్న ఆదాయ,వ్యయాలపై ఒక అంచనాకు రావచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

బీజేపీని గద్దె దించాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యూహాలు, బీజేపీని గద్దె దించడానికి ఇండియా కూటమితో కలిసి పనిచేయడం, దేశ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచార వ్యూహాలు, రాహుల్ గాంధీ రెండో విడత భారత్ జోడో యాత్ర జనవరిలో తూర్పు నుంచి పడమర వరకు చేపట్టాలనే ప్రతిపాదనపై కూడా చర్చించినట్టు తెలుస్తున్నది. ఈశాన్య రాష్ట్రాల నుంచి గుజరాత్ వరకు చేసే జోడో యాత్ర చాలా ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇండియా కూటమిలో భాగంగా కీలక రాష్ట్రాల్లో సీట్ల పంపకాల అంశంపైనా సీడబ్ల్యూసీలో చర్చ జరిగినట్టు తెలుస్తున్నది. పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నాగ్‌పూర్‌లో మెగా ర్యాలీ జరుపుకోవడానికి ముందు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత నిర్ణాయక కమిటీగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఉన్న విషయం తెలిసిందే.

ప్రమాదకర స్థాయికి భారత్ అప్పులు..!

(మొదటిపేజీ తరువాయి)

గణనీయమైన పెట్టుబడులు అవసరమని ఐఎంఎఫ్ పేర్కొన్నట్టు ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురించింది. ఏడాది కాలం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి సమానమైన అప్పులను 100 శాతంగా భావిస్తారు.'ప్రాధాన్యంగా రాయితీతో కూడిన ఫైనాన్సింగ్ వనరులు, అదే విధంగా ప్రయివేటురంగ పెట్టుబడులు, సమానమైన యంత్రాంగం అవసరం. అసాధారణమైన ఆర్థిక సహాయం లేకుండా లేదా డిఫాల్ట్‌కు వెళ్లకుండా ప్రభుత్వం దాని ప్రస్తుత, భవిష్యత్తు చెల్లింపు బాధ్యతలన్నింటినీ తీర్చగలిగితే దేశం రుణం స్థిరమైనదిగా పరిగణించబడుతుంది' అని ఐఎంఎఫ్ పేర్కొంది. 'అధిక మూలధన వ్యయం, ఉపాధి ఆధారంగా ఇటీవల భారత వృద్ధి రేటు అంచనాలను మధ్యస్థ కాలానికి 6 శాతం నుంచి 6.3 శాతానికి పెంచినట్టు పేర్కొంది. భారత ఆర్థిక వృద్ధి సమతుల్యంగా ఉన్నప్పటికీ.. వచ్చే నష్టాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. సమీప కాలంలో ప్రపంచ వృద్ధి మందగమించడం ద్వారా భారత వాణిజ్యం ప్రభావితం కానుంది. సరఫరాలో లోపాలు తలెత్తడంతో కమోడిటీ ధరలు పెరుగొచ్చు.. దీంతో విత్త లోటులో ఒత్తిడి నెలకొనవచ్చు' అని ఐఎంఎఫ్ తెలిపింది.

'దేశీయంగా వాతావరణ ప్రతికూలాంశాలు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను మళ్లీ పెంచొచ్చు. ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు పెరగొచ్చు. అంచనాల కంటే వినియోగదారుల డిమాండ్ పెరగడంతో ప్రయివేటు పెట్టుబడుల్లోనూ వృద్ధి చోటు చేసుకోవచ్చు. భారత్ 7-8 శాతం మధ్య వృద్ధి రేటును నమోదు చేయవచ్చు' అని పేర్కొంది. 2005-06లో భారత జీడీపీలో అప్పులు 81 శాతంగా ఉండగా.. 2021-22 నాటికి 84 శాతానికి ఎగిశాయని.. ఆ తర్వాత 2022-23లో 81 వాతానికి తగ్గాయని ఫండ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవి సుబ్రమణ్యయన్ పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇటీవల అడ్డగోలుగా అప్పులు చేస్తోన్న విషయం తెలిసిందే. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి భారతదేశ మొత్తం అప్పులు రూ.205 లక్షల కోట్లకు చేరాయి. ఇంతక్రితం మార్చి త్రైమాసికం నాటికి రూ.200 లక్షల కోట్ల అప్పులున్నాయి.

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాసిన బ్యానర్, ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ అధికార బీజేపీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని విమర్శించారు. "భద్రతా వైఫల్యంపై చర్చించడానికి అనుమతి ఇవ్వాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మెన్‌ను కోరుతున్నాం. ప్రధాని మోడీ, హౌం మంత్రి అమిత్ షా దీనిపై పార్లమెంట్‌లో ప్రకటన చేయాలి. ప్రధాని లోక్‌సభ మినహా బయట మీడియాతో, సభల్లో దీని గురించి మాట్లాడారు. భద్రతా వైఫల్యం ఘటన ఎందుకు జరిగింది..? ఎవరు బాధ్యులు..?" అని ఖర్గే ప్రశ్నించారు. ప్రతిపక్షాల'ఇండియా' ఫోరం సభ్యులు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్నారని ఆయన చెప్పారు.

సీఈసీ, ఈసీ నియామకాల బిల్లు ఆమోదం

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకాలను నియంత్రించడంతోపాటు వారి సర్వీసులకు నిబంధనలు రూపొందించే బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం లభించింది. 'ది చీఫ్ ఎలక్షన్ కమిషనర్, అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ (అపాయింట్‌మెంట్, కండిషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టెర్మ్ ఆఫ్ ఆఫీస్) బిల్లు- 2023'ను గురువారం స్వల్పకాలిక చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించింది.

ఇదిలా ఉండగా.. ఈ బిల్లుకు రాజ్యసభ ఇప్పటికే పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు సీఈసీ, ఈసీలను ప్రభుత్వమే నియమించేది. కొత్త బిల్లు ప్రకారం.. ఇక నుంచి సెర్చ్, ఎంపిక కమిటీలు ఈ బాధ్యతలను నిర్వహించనున్నాయి. సీఈసీ, ఈసీల నియామక కమిటీ నుంచి ప్రధాన న్యాయమూర్తిని తొలగించింది. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించిన నిబంధనలు లేవని పేర్కొంటూ.. 1991 నాటి చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చింది. ప్రస్తుతమున్న చట్టంలోని లోపాలను సరిదిద్ది కొత్త బిల్లును తీసుకొచ్చామని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. ఈ ఏడాది మార్చిలో సీఈసీ, ఈసీల నియామకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా ఈ బిల్లు ఉందని వివరించారు. రాజ్యాంగంలో పేర్కొన్నట్టుగా అధికారాల విభజనకు అనుగుణంగా రూపొందించామని తెలిపారు. సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల హోదా, వేతనాలకు సంబంధించిన సవరణలూ ఇందులో పొందుపర్చారు.

గవర్నర్‌ను తక్షణమే వెనక్కి పిలవండి

(మొదటిపేజీ తరువాయి)

దీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. గవర్నరును రీకాల్ చేయాలన్న అసాధారణ స్థితికి ఆరిఫ్ మహ్మద్ ఖాన్ వైఖరే ముఖ్య కారణం. మిస్టర్ ఖాన్ ఈ మధ్య తీవ్ర పదజాలంతో ముఖ్యమంత్రిపై బహిరంగంగా దాడి చేశారు. గవర్నరు అనుచిత ప్రవర్తనపై రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు నిరసనలకు దిగారు.

'సావర్కర్ కాదు, గవర్నరు కావాలి', 'సంఘీ గవర్నరు గో బ్యాక్' 'మీ పప్పులు ఇక్కడ ఉడకవ్..దిస్ఈజ్ కేరళ' అన్న నినాదాలతో విశ్వవిద్యాలయ కేంపస్‌లు హోరెత్తాయి. రాష్ట్ర నిధులతో నడిచే విశ్వవిద్యాలయాల సెనేట్‌లను సంఘ్ పరివార్ నామినీలతో నింపుతూ ఛాన్సలర్ హోదాలో గవర్నరు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. .

డిసెంబర్ 11న తిరువనంతపురంలో తన అధికారిక కారు నుండి దిగిన మిస్టర్ ఖాన్‌కు నల్ల జెండాలతో నిరసన తెలిపిన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఎఫ్‌ఐ) కార్యకర్తలపై దురుసుగా వ్యవహరించారు. వారికి బహిరంగంగా సవాలు విసిరారు. ఆ తరువాత ముఖ్యమంత్రి విజయన్‌పై అవాకులు చవాకులు పేలారు. "నాకు భౌతికంగా" హాని కలిగించేలా ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలను ముఖ్యమంత్రి ప్రేరేపిస్తున్నారని బురదచల్లే యత్నం చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) క్రిమినల్స్ ఇష్టానుసారంగా చెలరేగిపోతున్నారని నిందించారు. డిసెంబర్ 16న, ఖాన్ మలప్పురంలోని కాలికట్ యూనివర్శిటీ క్యాంపస్ గెస్ట్ హౌస్ నుంచి ఎస్‌ఎఫ్ఐకి నేరుగా సవాల్ విసిరారు. దాంతో ఖాన్ "వెనక్కి వెళ్ళాలి" అని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళన చేపట్టింది. మిస్టర్ ఖాన్ సంఘ్ పరివార్ చేతిలో పావులా వ్యవహరిస్తున్నారని, గవర్నరుకు, హిందూత్వ మెజారిటీ జాతీయవాద సిద్ధాంతకర్త సావర్కర్‌కు మధ్య సైద్ధాంతిక సారూప్యతను తెలియజేస్తూ కార్యకర్తలు క్యాంపస్ అంతటా బ్యానర్లు,పోస్టర్లు ప్రదర్శించారు.

మిస్టర్ ఖాన్ ప్రోటోకాల్‌ను పదేపదే ఉల్లంఘిస్తున్నారు అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులను ఏళ్ల తరబడి తొక్కిపట్టడంపై సుప్రీం కోర్టు చీవాట్లు పెట్టిన తరువాత కూడా ఆయన తీరు మారలేదు. అసెంబ్లీ ఆమోదించిన ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపడం ద్వారా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టారు.

ప్రజలకు చేరువగా ఉండేందుకు కేబినెట్ నిర్ణయం మేరకు ప్రభుత్వం చేపట్టిన నవకేరళ సదస్సు హేతుబద్ధతను ప్రశ్నించే దాకా వెళ్లారు.

రాష్ట్రాన్ని కించపరిచేలా అనుచిత భాష ఉపయోగించడంపై నిరసన తెలిపిన విద్యార్థులను నేరస్థులుగా చిత్రీకరించడం, కేరళలో శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే చర్యలకు పదే పదే పాల్పడుతుండడం వంటి గవర్నరు చర్యలను ముఖ్యమంత్రి ఆ లేఖలో సోదాహరణంగా వివరించారు. అంతకుముందు విజయన్ మాట్లాడుతూ, గవర్నరు ఖాన్ "బహిరంగ పోకడలు, విధ్వంసకర ప్రకటనలు, రెచ్చగొట్టే చర్యలు రోజురోజుకీ మితిమీరుతుండడంతో ఆయనను రీకాల్ చేయాలని కోరడం మినహా మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

బీడీ కార్మికుల బతుకుల్లో చీకటి నింపిన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునివ్వడంతో ప్రభుత్వం తమపై అణచివేత చర్యలకు పూనుకుంటోందని చెప్పారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ పాల్గొని.. ఆ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీడీ పరిశ్రమలపై జీఎస్టీలాంటి విధానాలకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 80 లక్షల మంది కార్మికుల నోట్లో మట్టికొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేస్తున్నదన్నారు. బీడీ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన నిధులను కొల్లగొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ కార్మికుల సంక్షేమానికి కేటాయించిన సెస్సును ఎత్తేసిందని, పెన్షన్ పెంచాలని పెన్షన్ ట్రస్ట్‌బోర్డు సిఫారస్ చేసినా 10 సంవత్సరాల నుంచి నిర్లక్ష్యం చేస్తోందన్నారు. బీడీ పరిశ్రమను కాపాడుకుందామని.. ప్రధాని మోడీ విధానాలను ప్రతిఘటిద్దామని పిలుపునిచ్చారు. అంతకు ముందు జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాలస్వామి, ప్రధాన కార్యదర్శి ఎస్.రమ, నూర్జహాన్, ఓబుల్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

బియ్యం పిరమాయే...!

(మొదటిపేజీ తరువాయి)

దాకా ప్రజలు సన్నరకం ధాన్యం వినియోగిస్తున్నారు. పెరిగిన ధరలతో పోలిస్తే క్వింటాల్‌కు రూ.1000 నుంచి రూ.1500 భారం పడుతోంది. మొత్తంగా మండల ప్రజలపై దాదాపు రూ. కోటి భారం పడుతున్న పరిస్థితి. దీంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసి మిల్లింగ్ అనంతరం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారు. దీన్ని అరికట్టడంలో పౌరసరఫరాల అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఫలితంగానే ఈ ఏడాదిలో బియ్యం ధరలు పెరిగాయని, ఇతర రాష్ట్రాలకు ఎగుమతిని నిరోదిస్తే ఈ పరిస్థితి ఉండదని పలువురు అంటున్నారు

విచారణ అంటూనే బీఆర్ఎస్‌పై జాలెందుకు?

- బీజేపీ సభ్యులు పాయల శంకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలపై విచారణ జరిపిస్తామంటూనే మళ్లీ ఆ పార్టీ జాలి చూపించడమెందుకని బీజేపీ సభ్యులు పాయల శంకర్ అధికార కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. విద్యుత్ శ్వేతపత్రంపై శాసనసభలో గురువారం జరిగిన లఘు చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, గత ఒప్పందాలపై విచారించి శిక్షిస్తామంటూనే మరోవైపు తమకు బీఆర్ఎస్ సభ్యులపై జాలి కలుగతుందని పదే పదే అనడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆనాటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు గృహ వినియోగానికి నెలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామని మాట తప్పిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో 200 యూనిట్ల కరెంటుకు సంబంధించి కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మోటర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేయాలంటూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఆదేశించిందని బీఆర్ఎస్ సర్కార్ చేసిన ప్రచారమంతా ఒట్టిదేనని కొట్టిపారేశారు. విద్యుత్ ప్రగతిలో కేంద్రం చేసిన సాయం కూడా ఉన్నప్పటికీ శ్వేతపత్రంలో ఆ విషయాలను ప్రస్తావించలేదని తెలిపారు.

అంతకు ముందు కాంగ్రెస్ సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సభ్యులు కౌశిక్ రెడ్డిల మధ్య వ్యక్తిగత ఆరోపణల నేపథ్యంలో... వాటిని రికార్డుల నుంచి తొలగించాలని హరీశ్ రావు, ఇతర సభ్యులు కోరారు. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాటిని పరిశీలించి తొలగించనున్నట్టు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ సభ్యులు చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం కాంగ్రెస్ హయంలోనే ఎక్కువగా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేవలం 1,880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి మూడు పనులు ప్రారంభించారనీ, రెండింటి నుంచి ఉత్పత్తి ప్రారంభం కాగా, మూడోది ఇంకా ప్రారంభం కావాల్సి ఉందన్నారు.

బ్రిజ్ భూషణ్ చేతిలోనే డబ్ల్యుఎఫ్ఐ



ఎన్నికల్లో ఆయన సన్నిహితుడు సంజయ్ సింగ్ గెలుపు
నిరసనగా రెజ్లర్ల రాజీనామా

న్యూఢిల్లీ : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపి, డబ్ల్యుఎఫ్ఐ మాజీ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ ఇండియా(డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందారు. రెజ్లింగ్ ఫెడరేషన్‌కు ఇటీవల ఎన్నికలు జరగ్గా.. గురువారం జరిగిన ఓట్ల లెక్కింపులో సంజయ్ సింగ్ 40 ఓట్లు రాగా.. ప్రత్యర్థి అనితా షెరాన్‌కు కేవలం 7 ఓట్లు మాత్రమే దక్కాయి.

రెజ్లింగ్‌కు గుడ్‌బై: సాక్షి

బ్రిజ్ భూషణ్ సన్నిహితుని గెలుపుతో ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్ రెజ్లింగ్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించారు. సంజయ్ సింగ్ గెలుపుతో మహిళా రెజ్లర్లు మళ్లీ వేధింపులకు గురవుతారని, ఈ ఫెడరేషన్‌కి ఓ మహిళ అధ్యక్షురాలు కావాలనుకున్నామని, కానీ అది జరగలేదని, దేశంలో న్యాయం ఎక్కడ దొరుకుతుందో అర్థం కావడం మీడియాముందు భోరున విలపించారు.



సంజయ్ సింగ్ గెలుపుతో డబ్ల్యుఎఫ్ఐపై బ్రిజ్ ఉక్కుపాదం ఎంత బలంగా ఉందో ఈ ఎన్నికల స్పష్టం చేశాయని స్టార్ మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్ విమర్శించారు. తమ కెరీర్ అంధకారంలోకి వెళ్లడం ఖాయమని, తాము ఎక్కడికి వెళ్లాలో కూడా తెలియడం లేదని బజరంగ్ పూనియా ఆవేదన వ్యక్తం చేశారు.

సంజయ్‌సింగ్ గతంలో ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ సంస్థకు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. డబ్ల్యుఎఫ్ఐ చివరి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా, 2019 నుండి జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. డబ్ల్యుఎఫ్ఐ ఉపాధ్యక్ష పదవి రేసులో ఉన్న ప్రస్తుత మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా ఈ ఎన్నికల్లో ఓడిపోయారు. అధ్యక్ష పదవితో పాటు సీనియర్ వైస్ ప్రెసిడెంట్, నలుగురు ఉపాధ్యక్షులు, సెక్రటరీ జనరల్, కోశాధికారి, ఇద్దరు జాయింట్ సెక్రటరీలు, ఐదుగురు కార్యనిర్వాహక సభ్యుల భర్తీకి ఎన్నికలు జరిగాయి. డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికల ప్రక్రియ జులైలో ప్రారంభం కాగా.. కోర్టు కేసుల కారణంగా ఎన్నికలు ఆలస్యమయ్యాయి. దీంతో అంతర్జాతీయ రెజ్లింగ్ సంస్థ డబ్ల్యుఎఫ్ఐని సస్పెండ్ చేసింది. ఎన్నికలపై పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు విధించిన స్టేను ఇటీవల సుప్రీంకోర్టు రద్దు చేయడంతో ఎన్నికలకు లైన్ క్లియరైంది.

కమ్యూనిస్టుల ఉద్యమం వల్లే విద్యుత్ చార్జీలు పెంచలేదు

రూ.81 వేల కోట్ల అప్పులను కాంగ్రెస్ గుణపాఠం తీసుకోవాలి

- సింగరేణిలో రూ.60 వేల కోట్ల కుంభకోణం
- ఈ సంస్థనూ న్యాయవిచారణ పరిధిలోకి తేవాలి : అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉమ్మడి రాష్ట్రంలో కమ్యూనిస్టులతోపాటు ప్రజాతంత్రవాదులు చేపట్టిన ఉద్యమం వల్లే ఇప్పటి వరకు విద్యుత్ చార్జీలను ఏ ప్రభుత్వమూ పెంచేందుకు సాహసం చేయలేదని సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా సీపీఐ, సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఇతర ప్రజాతంత్ర పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన జరిగిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో గురువారం 'తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగం-శ్వేతపత్రం'అనే అంశంపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్‌ను కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఐదు గంటల ఉచిత విద్యుత్ ఇచ్చారని చెప్పారు. 2004 నుంచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్‌ను అమలు చేశారని అన్నారు. కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చారని చెప్పారు. కేసీఆర్ పట్టుదలతో కార్యక్రమాలు చేపట్టినా కొన్ని పొరపాట్లు జరిగాయన్నారు. విద్యుత్ సంస్థల అప్పులు రూ.81,516 కోట్లకు చేరాయని వివరించారు. దీన్నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోవాలని సూచించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కారణంగా పెరిగిపోయిన భారం ఏటా రూ.10 వేల నుంచి రూ.12 వేల కోట్లు విద్యుత్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఆ బకాయిలను సకాలంలో ఇవ్వకపోవడం వల్ల విద్యుత్ సంస్థలు బలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో రూ.12 వేల కోట్ల నష్టం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇందులో క్విడ్‌ప్రోకో జరిగిందని విమర్శించారు. న్యాయ విచారణలో వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.

అప్పుడే అధికారులది తప్పా, గత ప్రభుత్వ తప్పా తెలుస్తుందన్నారు. సింగరేణి సీఎండీగా తొమ్మిదేండ్ల నుంచి ఒకరే ఉన్నారని అన్నారు. ట్రాన్స్‌కో, జెన్‌కోకు అలాగే ఉన్నారని గుర్తు చేశారు. రూ.50 వేల నుంచి రూ.60 వేల కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయనీ, సింగరేణిలో కుంభకోణం జరిగిందని చెప్పారు. న్యాయవిచారణ పరిధిలోకి సింగరేణిని తేవాలని కోరారు. కోల్ ఇండియా తరహాలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ సాలరీలు చెల్లించాలని అన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంటులో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చేపట్టాలని సూచించారు. ఇంటింటికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌కు సోలార్ పవర్‌ను ప్రవేశపెట్టాలని కోరారు.

మెరిసిన పూజ, స్నేహ్ రాణా

- ఆస్ట్రేలియాను కట్టడి చేసిన మహిళా బౌలర్లు
- ఆస్ట్రేలియా 219ఆలౌట్ • భారత్ 98/1



ముంబయి: ఆస్ట్రేలియా మహిళలతో జరుగుతున్న ఏకైక టెస్ట్‌లో భారత మహిళలు సత్తా చాటారు. వాంఖడే వేదికగా గురువారం నుంచి ప్రారంభమైన టెస్ట్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాను కేవలం 219పరుగులకే టీమిండియా బౌలర్లు ఆలౌట్ చేశారు. బౌలింగ్‌లో పూజ వస్త్రాకర్(4/53), స్నేహ్ రాణా(3/56), దీప్తి శర్మ(2/45) రాణించి ఆస్ట్రేలియాను కట్టడి చేశారు. ఇంగ్లండ్‌ను 347 పరుగులతో చిత్తు చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆస్ట్రేలియాపైనే రాణించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా ఆది నుంచి తడబడింది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ఫొబే లిచ్‌ఫీల్డ్(0) రనౌటయ్యింది. ఆ తర్వాతి ఓవర్లోనే డేంజరస్ ఎలిసా పెర్రీ(4)ని పూజా వస్త్రాకర్ వెనక్కి పంపింది. బేత్ మూనీని(40), సథర్‌లాండ్(16) ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు.

కానీ వరుస విరామాల్లో భారత బౌలర్లు వికెట్లు తీస్తూ కంగారూలను ఒత్తిడిలోకి నెట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ వికెట్ నష్టపోయి 98 పరుగులు చేసింది. షెఫాలీ వర్మ(40) ఔట్ కాగా.. స్మృతి మంధానా(43), స్నేహ్ రాణా(4) క్రీజ్‌లో ఉన్నారు. మంధాన-షెఫాలీ కలిసి తొలి వికెట్‌కు 90పరుగులు జతచేశారు. భారతజట్టు ఇంకా 121పరుగులు వెనుకబడి ఉంది.

మహబూబాబాద్‌లో ప్రభుత్వ భూమిని కాపాడండి.. పేదలకు పంచండి...

రెవెన్యూ మంత్రి పొంగులేటికి సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సర్వే నెంబర్ 255/1లో ఉన్న 220 ఎకరాల ప్రభుత్వ భూమిని రియల్టర్ల నుంచి కాపాడి పేదలకు పంచాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డితో కలిసి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జి నాగయ్య రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గురువారం కలిసి వినతి పత్రం సమర్పించారు. సదరు సర్వే నెంబర్‌లోని 130 ఎకరాలకు వివిధ సందర్భాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చాయని, అయితే కాలక్రమంలో లబ్ధిదారులు 70 ఎకరాలు అమ్ముకున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బినామీలు అసైన్డ్ పట్టాదారుల నుంచి భూములను తీసుకుని అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వారు మంత్రికి వివరించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గత 10 నెలల నుంచి పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే వారి ఇండ్లను కూల్చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సర్వే నెంబర్ 551లోని 50 ఎకరాల ప్రభుత్వ భూమికి అక్రమంగా తన కుటుంబీకుల పేరున శంకర్ నాయక్ పట్టాదారు పాసు పుస్తకాలు పొందారని తెలిపారు. అలాగే గుమ్ముడూరు శివారులోని సర్వే నెంబర్ 287/1లో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమించారని అన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డీవో, ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. వీటన్నింటిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు. సర్వే నెంబర్ 255/1లోని 220 ఎకరాల ప్రభుత్వ భూమని అక్కడ 10 నెలలుగా గుడిసెలు వేసుకుని ఉంటున్న పేదలకు ఇవ్వాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

విందు భోజనంలాంటి సినిమా



శివ కంఠమనేని, రాశి

శివ కంఠమనేని హీరోగా, రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'రాఘవ రెడ్డి'. స్పేస్ విజన్ నరసింహా రెడ్డి సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కె.ఎస్.శంకర్ రావ్, జి. రాంబాబు యాదవ్, ఆర్. వెంకటేశ్వర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా ట్రైలర్‌ను గురువారం మేకర్స్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా నటుడు మురళీ మోహన్ మాట్లాడుతూ, 'ఈ ట్రైలర్ చూడగానే మసాలాలు అన్ని దట్టించి తయారు చేసిన హైదరాబాద్ బిర్యానీలాగా అనిపించింది. ట్రైలర్ చూడగానే కథ, బ్యాగ్రౌండ్ ఏంటనేది అర్థమవుతుంది. హీరో శివ కంఠమనేని చాలా చక్కగా ఉన్నారు. మంచి పేరు వస్తుంది. ఆయన గత చిత్రం 'మధురపూడి గ్రామం అనే నేను' సినిమా చాలా పెద్ద హిట్టయ్యింది. రాజస్థాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కి ఎంపికైంది. దానికి బెస్ట్ మూవీ అవార్డు రావాలని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

'ఇందులో సిన్సియర్, స్ట్రిక్ట్ ప్రొఫెసర్‌గా నటించాను. రాశి, నందితా శ్వేత కీలక పాత్రల్లో నటించారు. చక్కటి విందు భోజనంలా నవ రసాలున్న సినిమా. తప్పకుండా సినిమా అందరినీ మెప్పిస్తుందని నమ్ముతున్నాను' హీరో శివ కంఠమనేని అన్నారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, 'ఇది ఫ్యాక్షన్ కథ కాదు..ఇందులో క్రిమినాలజీ ప్రొఫెసర్‌గా శివ కంఠమనేని నటించారు. యాక్షన్, డ్రామా, థ్రిల్లర్ అంశాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సినిమాను తెరకెక్కించాం' అని చెప్పారు. "మా లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ నుంచి వస్తున్న మూడో సినిమా ఇది. జనవరి 4న రిలీజ్ చేయటానికి సిద్ధమవుతున్నాం' అని నిర్మాత వెంకటేశ్వరరావు అన్నారు.

నవచిత్రం

భారీ సెట్‌లో టైటిల్ సాంగ్



నాగార్జున

నాగార్జున నటిస్తున్న మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రానికి విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం స్టూడియోలో వేసిన భారీ సెట్‌లో నా సామిరంగ టైటిల్ సాంగ్‌ని చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఎంఎం కీరవాణి ఫుట్ ట్యాపింగ్ ట్యూన్ కంపోజ్ చేయగా, చంద్రబోస్ లిరిక్స్ అందించారు. ఈ మాస్ నంబర్‌లో నాగార్జునతో పాటు అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కూడా అలరించనున్నారు. సినిమాకే పెద్ద ఆకర్షణగా నిలవనున్న ఈ పాట చిత్రీకరణలో 300 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. నాగార్జున సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి పవన్ కుమార్ సమర్పకుడు. ఈ చిత్రం సంక్రాంతికి థియేట్రికల్ రిలీజ్ అవుతుంది.

డెవిల్ రిలీజ్‌కి రెడీ



కళ్యాణ్ రామ్

నందమూరి కళ్యాణ్ రామ్ నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్ లైన్. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్స్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు.

ఈనెల 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలవుతుంది. రీసెంట్‌గా విడుదలైన ఈ చిత్ర మూవీ ట్రైలర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. పీరియాడిక్ జోనర్‌లో రిలీజ్ అవుతున్న ఈ చిత్రం ఆడియెన్స్‌కి ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది. లేటెస్ట్‌గా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 26 నిమిషాలుగా రన్ టైమ్‌ను ఫిక్స్ చేశారు.

ఈ సినిమాపై పాజిటివ్ టాక్ రావటంతో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

కళ్యాణ్ రామ్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులను మెప్పించనున్నాయి. దీంతో పాటు డ్రామా, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌ని అలరించనున్నాయి.

తెలుగులో అద్భుతమైన చిత్రాలను రూపొందించిన అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ మూవీ రానుంది. ప్రొడక్షన్ డిజైనర్ గాంధీ నడికుడికర్ ఆధ్వర్యంలో డెవిల్ సినిమా కోసం ఓ ప్రత్యేకమైన లోకాన్ని క్రియేట్ చేశారు. దీనికి సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ తోడు కావటంతో విజువల్స్ నెక్స్ట్ రేంజ్‌లో మెస్మరైజ్ చేయనున్నాయి. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేసిన ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా కథ, స్క్రీన్ ప్లే, మాటలను అందించారు.

రివర్స్ ప్రేమకథ..



జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్, రామ్ యోగి

సూర్య శ్రీనివాస్, శివ బొడ్డు రాజు, జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ నాయకానాయికలుగా తేడా బ్యాచ్ సినిమా, నక్షత్ర ఫిలిం ల్యాబ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా %జుఎఉా. (ాఉఎజు%) ని రివర్స్లో చూస్తే %జుఎఉా%. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్‌కి వస్తున్న అనూహ్య స్పందన నేపథ్యంలో ప్రొడ్యూసర్, డైరెక్టర్ రామ్ యోగి వెలగపూడి మాట్లాడుతూ, 'ఇదొక రివర్స్ లవ్ స్టోరీ. ఇద్దరు స్నేహితులు మధ్య జరిగిన రహస్య ఒప్పందం ఏంటి? అనేదానితోపాటు ఈ కాలంలో జరుగుతున్న యదార్థ సంఘటనల ఆధారంగా బోల్డ్ సీన్స్‌తో అత్యంత సహజంగా సినిమాని రూపొందిస్తున్నాం. ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటూ సినిమా పైన అందరిలోనూ ఆసక్తిని పెంచడం ఆనందంగా ఉంది' అని తెలిపారు. ఈ చిత్రానికి మ్యూజిక్ : సునీల్ కశ్యప్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్

మంచి సందేశాత్మక చిత్రం



అమేజింగ్ గ్లోబల్ మూవీ మేకర్స్ పతాకంపై 'విక్టర్ ది నెక్స్ట్ గాడ్' టైటిల్ లోగో లాంచ్ వేడుక గురువారం ఫిల్మ్ ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నటుడు సుమన్ ఈ చిత్ర టైటిల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రీతమ్ మాట్లాడుతూ, 'ఇదొక మెసేజ్ ఓరియంటెడ్ మూవీ. ఏడు దేశాల్లో షూటింగ్ నిర్వహిస్తాం. 200 నటీనటులను అన్నీ దేశాల నుంచి తీసుకుంటాం' అని తెలిపారు.

'హిట్ అయితే పెద్ద సినిమా, ఫట్ అయితే చిన్న సినిమా.. అంతే కానీ పెద్ద చిన్న సినిమాలనేవి ఉండవు. ఈ సినిమాలో 200 మందికి అవకాశం ఉందన్నారు. చాలా సంతోషం. నూతన టెక్నీషియన్స్‌కు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నా. సినిమా మంచి విజయాన్ని అందుకోవాలి' అని సుమన్ చెప్పారు. ఈ చిత్రానికి డి ఓ పి: జాకీ, మ్యూజిక్: రమేష్ ముక్కెర, స్క్రిప్ట్: జి. సంతోష్ కుమార్, సినిమాటోగ్రఫీ: రవి, ఫైట్స్ : హరి, ఆర్ట్: వర్మ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బి.ఎ.వర్మ.

భైరవకోనలో ఏం జరిగింది?



సందీప్ కిషన్

సందీప్ కిషన్, డైరెక్టర్ విఐ ఆనంద్ రెండవ సారి కలిసి చేస్తున్న ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత.

ఈ సినిమా ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో సందీప్ కిషన్ మంత్రదండం పట్టు కుని కనిపించిన యాక్షన్ సీక్వెన్స్ చాలా క్యూరియాసిటీని పెంచింది. రెండు నెలల్లో సినిమా రానుం డటంతో మేకర్స్ త్వరలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ చివరి దశలో ఉంది. ప్రస్తుతం హైదరా బాద్‌లో షూటింగ్ జరుగుతోంది.

'ఈ సినిమా సూపర్ నేచురల్ ఎలిమెంట్స్‌తో ఉండబోతుంది. సినిమా ప్రిమైజ్‌ని టీజర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందించారు. మొదటి రెండు పాటలు- నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మా ఇప్పటికే చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. సందీప్ కిషన్ క్యారెక్టర్‌తోపాటు కథ,కథనాన్ని దర్శకుడు ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. ఇందులో ఉండే గ్రాఫిక్ ఎలిమెంట్స్ అందర్నీ మెస్మరైజ్ చేస్తాయి. నూతన ఏడాదిలో వస్తున్న చిత్రాల్లో ఈ సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది' అని చిత్ర యూనిట్ తెలిపింది.

వర్ష బొల్లమ్మ, కావ్యా థాపర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రాజ్ తోట ఎడిటింగ్ : ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్ : ఎ రామాంజనేయులు.

ఘనంగా తృతీయ వార్షికోత్సవం



వినోద్ ఫిల్మ్ అకాడమీ దిన దిన ప్రవర్ధమానమై మరింతగా ఎదగాలని నిర్మాత, కృష్ణాజిల్లా లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ అన్నారు.

ఇటీవల జరిగిన వినోద్ ఫిల్మ్ అకాడమీ తృతీయ వార్షికోత్సవంలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. దర్శకుడు శివ నాగేశ్వరరావు అకాడమీతో తనకిఉన్న అనుబంధాన్ని వివరించారు.

'తమ సంస్థ అందరికీ అందుబాటులో ఉంటుందని, సరైన శిక్షణతో నూతన ప్రతిభను పరిశ్రమకు అందజేస్తాం' అని అకాడమీ వ్యవస్థాపకుడు వినోద్ చెప్పారు. అకాడమీ ప్రిన్సిపాల్ కిషోర్ దాస్ వందన సమర్పణ చేశారు. ఇందులో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సర్టిఫికెట్లు అందజేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కేసీఆర్‌పై ఎన్నికల కేసు కొట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఆర్ఎస్ చీఫ్, గజ్వేల్ ఎమ్మెల్యే కె.చంద్రశేఖర్‌రావుపై 2019లో దాఖలైన ఎన్నికల పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టేసింది. 2018లో జరిగిన ఎన్నికల గడువు ముగిసిన కారణంగా పిటిషన్‌పై విచారణ అవసరం లేదని జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి తీర్పులో పేర్కొన్నారు. చంద్రశేఖర్‌రావు తనపై ఉన్న కేసుల వివరాల సంఖ్య తగ్గించి ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనడం నిబంధనలకు విరుద్ధమనీ, కాబట్టి ఆయన ఎన్నిక రద్దుకు ఉత్తర్వులివ్వాలని సిద్దిపేట జిల్లా మామిడ్యాలకు చెందిన టి.శ్రీనివాస్ వేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. అసెంబ్లీకి తిరిగి ఎన్నికలు కూడా జరిగినందున గత అసెంబ్లీ ఎన్నికలకు చెందిన కేసు విచారణ అవసరం లేదని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

వైద్యవిధాన పరిషత్‌నుడైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలి

- టీవీవీపీ ఎంప్లాయిస్ జేఏసీ వినతి

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

రాష్ట్ర వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి ఆ సంస్థను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలని తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయిస్ జేఏసీ కోరింది. ఈ మేరకు జేఏసీ చైర్మెన్ డాక్టర్ టి.వినయ్ కుమార్, కో చైర్‌పర్సన్లు ఎస్.సోమ మల్లయ్య, మరియమ్మ, కో కన్వీనర్ బి.శ్రీనివాస్ తదితరులు గురువారం టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంతో పాటు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా చొంగ్తూకు వినతిపత్రం సమర్పించారు. 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలివ్వాలనీ, మెడికల్ కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన టీవీవీపీ వైద్యశాలల్లోని ప్రమోషన్ పోస్టులను యధావిధిగా ఉంచి పదోన్నతులు ఇవ్వాలని సూచించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోను అమలు చేసి పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.


ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

- రెండోసారి పంపిన నోటీసులనూ పట్టించుకోని ఢిల్లీ సీఎం
- నోటీసులు రాజకీయ ప్రేరేపితం, అక్రమం : కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో వాంగ్మూలం నమోదు చేయటానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జారీ చేసిన రెండో సమన్లనూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత దాటవేశారు. గురువారం కేంద్ర ఏజెన్సీ ముందు హాజరు కావాలని అధికారులు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేశారు. అయితే, వీటిని మాత్రం ఆయన పట్టించుకోలేదు. ఈడీ నోటీసులపై కేజ్రీవాల్ స్పందించారు. ఇది రాజకీయ ప్రేరేపితం, అక్రమమని అన్నారు. సమన్లను ఉపసంహరించుకోవాలవని తెలిపారు. తాను జీవితాన్ని నిజాయితీగా, పారదర్శకంగా గడిపాననీ, తాను దాచడానికి ఏమీ లేదు అని కేజ్రీవాల్ చెప్పారు. కేజ్రీవాల్ ఈడీ నుంచి అందిన సమన్లను దాటవేయడం ఇది రెండోసారి. నవంబర్ 2న విచారణాధికారుల ముందు హాజరుకావాలని గతంలో కోరగా, ఆ సమయంలోనూ ఆయన సమన్లను పట్టించుకోలేదు. మధ్యప్రదేశ్ ఎన్నికలకు ముందు ప్రచారానికి వెళ్లినందున తాను హాజరు కాలేనని కేజ్రీవాల్ అప్పట్లో ఈడీకి తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం ఇప్పుడు రద్దు చేసిన ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదైన విషయం విదితమే. ఈ కేసులో ఇద్దరు ఆప్ సీనియర్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ ప్రస్తుతం జైలులో ఉన్నారు.

చురచంద్‌పూర్‌లో 87 కుకీ-జో మృతదేహాల సామూహిక ఖననం



ఇంఫాల్ : మణిపూర్‌లో జాతి హింసలో మరణించిన కుకీ-జో కమ్యూనిటీకి చెందిన 87 మంది మృతదేహాలను చురచంద్‌పూర్ జిల్లాలో సామూహిక ఖననం చేశారు. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లాలోని సెహ్కెన్ గ్రామంలో అంత్యక్రియలు జరిగాయని రాష్ట్ర కుకీ-జో కమ్యూనిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరం తెలిపింది. అంతకుముందు రోజు, ట్యూబాంగ్ ప్రాంతంలోని పీస్ గ్రౌండ్‌లో మరణించిన వారికి వీడ్కోలు కార్యక్రమానికి వేలాది మంది హాజరయ్యారు.

ఇంఫాల్ నుంచి 41 మృతదేహాలను విమానంలో తరలించారు. మిగిలిన 46 మృతదేహాలను చురాచంద్‌పూర్ సివిల్ హాస్పిటల్‌లోని మార్చురీ నుంచి ఖననం చేసిన ప్రదేశానికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ ప్రతినిధి తెలిపారు. సామూహిక ఖననం వద్ద, సంతాపకులు "ఇగం హిలౌ హమ్(ఇది నా భూమి కాదా?)" వంటి పాటలు పాడారు. ఈనెల 15న ఇదే విధమైన సామూహిక ఖననం కాంగ్‌పోక్పి జిల్లాలో జరిగింది. ఇందులో కుకీ-జో కమ్యూనిటీకి చెందిన 19 మంది సభ్యుల మృతదేహాలకు అంత్యక్రియలు జరిగాయి. మణిపూర్‌లో మెయిటీ, కుకీ వర్గాల మధ్య ఈ ఏడాది మే ప్రారంభం నుంచి జాతి ఘర్షణలు జరుగుతున్నాయి. పోలీసు రికార్డుల ప్రకారం.. ఈ ఘర్షణలో 175 మంది మరణించారు. దాదాపు 60,000 మంది ప్రజలు తమ ఇండ్లను విడిచిపెట్టాల్సి వచ్చింది. మణిపూర్‌లో జరిగిన జాతి హింసలో మరణించిన వారందరికీ గౌరవప్రదమైన ఖననం, దహన సంస్కారాలు నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలనుసారం మణిపూర్ ప్రభుత్వం ఈ విధమైన సామూహిక అంత్యక్రియలను జరిపింది.

జీవో నుంచి కోడ్ నెంబర్ 24 మినహాయించాలి

- మంత్రులకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగాల భర్తీలో జీవో నెం.46పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు వినతిపత్రం సమర్పించారు. జీవో నుంచి కోడ్ నెం.24 టీఎస్ఎస్ పీ(5000) మినహాయించాలని కోరారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి స్థానిక నిరుద్యోగుల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సీడీ1, సీడీ2 ప్రకారం ఫలితాలు ప్రకటించి మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తప్పుడు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు ఇవ్వాలన్న హైకోర్టు తీర్పును అమలు జరిగేలా చూడాలని వారు కోరారు. చాలా జిల్లాల్లో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాల్లోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సంతకం చేసిన లేఖను ముఖ్యమంత్రికి అందించారు. సీఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కుందూరు జై వీర్ రెడ్డి, పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, మందుల సామ్యూల్, బత్తుల లక్ష్మారెడ్డి ఉన్నారు.

జీటీఏ ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారికి డాక్టరేట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మాచారికి ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) డాక్టరేట్ వచ్చింది. పాలమూరు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ చవ్వా వెంకటరెడ్డి పర్యవేక్షణలో, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మెన్ అజ్మీరా సిల్మానాయక్ ఆశీస్సులతో 'వట్టికోట ఆళ్వారుస్వామి రచనలు-సామాజిక దృక్పథం'అనే అంశం మీద పరిశోధనకు పీహెచ్‌డీ పట్టాను గురువారం ప్రదానం చేశారు. తెలుగు శాఖాధిపతి ఖాసీం, అధ్యాపకులు రాజారత్నం, శ్రీనివాస్‌కు బ్రహ్మాచారి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు ప్రకటించారు.

అసెంబ్లీలో కరెంటు మంటలు..

- సవాళ్లు.. ప్రతి సవాళ్లు
- అధికార, ప్రతిపక్ష సభ్యులవాగ్వాదాలతో దద్దరిల్లిన సభ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీలో కరెంటు మంటలు చెలరేగాయి. అధికార, ప్రతిపక్ష సభ్యుల విమర్శలు, ప్రతి విమర్శలు, వాద, ప్రతివాదాలతో శాసనసభ దద్దరిల్లింది. 'విద్యుత్ రంగంపై శ్వేతపత్రం'పై చర్చ సందర్భంగా గురువారం అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభ్యులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకున్నారు. బీఆర్ఎస్ సభ్యుడు, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి... గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై న్యాయ విచారణ జరుపుకోవచ్చంటూ ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేశారు. ప్రతిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి, యాదాద్రి పవర్‌ప్లాంట్లతోపాటు ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంపైనా న్యాయ విచారణకు ఆదేశిస్తున్నామంటూ ప్రకటించటం ద్వారా ప్రధాన ప్రతిపక్షానికి చురకలంటించారు. బీఆర్ఎస్ సభ్యుడు, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సైతం కరెంటుపై కాంగ్రెస్ వైఖరిని తప్పుబట్టారు. మధ్యలో ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీకి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఆ తర్వాత మంత్రి పొంగులేటి, కేటీఆర్ మధ్య కూడా వాగ్వాదం చోటు చేసుకుంది. ఒకానొక దశలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన ప్రతిపక్షం సభ నుంచి పారిపోయిందంటూ ఎద్దేవా చేశారు. ఆ సమయంలో ఒకరిద్దరు మినహా మిగతా బీఆర్ఎస్ సభ్యులందరూ బయటకు వెళ్లిపోవటంతో ఆయన ఈ కామెంట్ చేశారు. సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు సభ జరుగుతున్న తీరుపై తీవ్ర ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రెండు పెద్ద పార్టీలను (కాంగ్రెస్, బీఆర్ఎస్) మందలించండంటూ ఆయన స్పీకర్‌ను అభ్యర్థించారు. అధికార ప్రధాన ప్రతిపక్ష సభ్యుల దూషణ భాషణల వల్ల తమలాంటి వారికి ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశమే దొరకటం లేదని ఆయన వాపోయారు. మొత్తం మీద ఆరు రోజులపాటు కొనసాగిన రాష్ట్ర మూడో శాసనసభ శీతాకాల సమావేశాలు... తొలుత ప్రశాంతంగా ప్రారంభమై, ఆ తర్వాత హీటెక్కాయి. ఆర్థిక, విద్యుత్ రంగాలపై శ్వేతపత్రాలపై చర్చతో ఆ వేడి తారాస్థాయికి చేరింది. మున్ముందు సభ ఎలా కొనసాగుతుందనే దానికి ప్రస్తుత సమావేశాలు సంకేతాలుగా నిలిచాయనటంలో ఎలాంటి సందేహం లేదు.

టీచర్లకు టెట్ నిర్వహించండి

- మల్టీజోన్-2 జీహెచ్ఎం పదోన్నతులివ్వండి
- మల్టీజోన్-1లో బదిలీ అయిన ఎస్ఏలను రిలీవ్ చేయండి: విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టీఎస్‌యూటీఎఫ్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదోన్నతులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష తప్పనిసరి అని ఎన్‌సీటీఈ స్పష్టం చేసినందున, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు వీలైనంత త్వరగా టెట్‌ను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. మల్టీ జోన్-2లో నిలిచిపోయిన హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల (జీహెచ్ఎం) పదోన్నతులు వెంటనే చేపట్టాలని కోరారు. మల్టీ జోన్-1 పరిధిలో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ) అందరినీ విడుదల చేసి ఖాళీల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించటానికి అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులను స్వేచ్ఛగా పాఠాలు చెప్పనిస్తే నిర్దేశించిన అభ్యసనా సామర్థ్యాలు సాధించగలుగుతారని వివరించారు. రిపోర్టులు, రాతపని పేరుతో బోధనా సమయం కుదించుకుపోయి విద్యార్థులకు నష్టం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై దృష్టిసారించాలని సూచించారు. ఎస్‌సీఈఆర్టీ అధికారులతో చర్చిస్తానంటూ ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. మిగిలిన ప్రాతినిధ్యాలపై డీఎస్ఈ అధికారులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయండి: టీపీటీఎఫ్

ఎస్‌సీఈఆర్టీలో అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. పాఠశాల విద్యాశాఖలో ఎస్‌ఈఈఆర్టీ ముఖ్యపాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. అక్కడ ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, పుస్తక రచయితలుండాల్సిన చోట ఎలాంటి రాత పరీక్ష లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫారిన్ సర్వీస్, వర్క్ డిప్యూటేషన్, ఓరల్ డిప్యూటేషన్ పేరుతో అర్హతలేని కొంత మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యావ్యవస్థను వారు పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు.

ముగిసిన పార్లమెంట్

- షెడ్యూల్ కన్నా ఒక రోజు ముందే ముగింపు
- లోక్‌సభలో 74 శాతం ఉత్పాదకత 18 బిల్లులు ఆమోదం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభలో భద్రత ఉల్లంఘన ఘటన... ఈ అంశంపై ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళన... రికార్డు స్థాయిలో ఇరు సభల నుంచి ఎంపీల సస్పెన్షన్... పలు కీలక బిల్లులకు ఆమోదం, వాడి వేడి చర్చల మధ్య నిర్ణయించిన షెడ్యూల్ కన్నా ముందే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిశాయి. ఈనెల 4న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు మొత్తం 14 రోజులు భేటీ అయ్యాయి. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ సమావేశాలను కీలకంగా భావించిన కేంద్రం... సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కీలక బిల్లులను పాస్ చేసుకుంది. కొత్తగా తీసుకువచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, సెంట్రల్ యూనివర్సిటీల సవరణ బిల్లు(తెలంగాణ సమ్మక్క, సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు బిల్లు), చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకం తదితర బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ముఖ్యంగా చివరి రోజు లోక్‌సభలో ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు -2023, సీఈసీ నియామకాల బిల్లుకు మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపారు. అనంతరం సభను స్పీకర్ ఓం బిర్లా నిరవధికంగా వాయిదా వేశారు.

లోక్‌సభలో 18 బిల్లులు ఆమోదం

మొత్తం 14 రోజుల పాటు సమావేశమైన లోక్‌సభలో... 61.50 గంటలు సభ సాగినట్లు స్పీకర్ ఓంబిర్లా తెలిపారు. దిగువ సభలో 74 శాతం ఉత్పాదకత నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ సెషన్‌లో కొత్తగా 12 బిల్లులను సభలో ప్రవేశ పెట్టగా... 18 బిల్లులు పాసైనట్లు వెల్లడించారు. ఇందులో తెలంగాణ గిరిజన యూనివర్శిటీ బిల్లు, టెలికమ్యూనికేషన్, ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు-2023, సిఈసి నియామకాల బిల్లు, భారతీయ న్యాయ సన్ హిత -2023, భారతీయ నాగరిక్ సురక్ష సన్హిత, భారతీయ సక్ష బిల్లు, సీజీఎస్టీ రెండో సవరణ వంటి బిల్లులు ఉన్నట్లు తెలిపారు. అలాగే జీరో అవర్‌లో 182 పబ్లిక్ ఇంపార్టెన్స్ అంశాలను సభ్యులు లేవనెత్తినట్లు తెలిపారు. పలు స్టాండింగ్ కమిటీలు 35 రిపోర్ట్‌లను సభకు సమర్పించినట్లు వెల్లడించారు.

రాజ్యసభలో 17 బిల్లులు ఆమోదం

రాజ్యసభలో 17 బిల్లులు పాసైనట్లు చైర్మెన్ జగదీప్ ధన్కర్ వెల్లడించారు. ఇందులో జమ్మూ కాశ్మీర్, ఎన్నికల కమిషనర్ల నియామకం, పోస్టాఫీసు బిల్లు, టెలికమ్యూనికేషన్స్ బిల్లులతో పాటూ భారతీయ సాక్ష్య బిల్లు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్లులు ఈ సెషన్‌లో ఆమోదించబడ్డాయన్నారు. 14 సిట్టింగ్‌ల్లో 65 గంటలు సభ సాగినట్లు తెలిపారు. అయితే మరో 22 గంటల విలువైన సమయం వృథా కావడం బాధించిందన్నారు. దీంతో 79 శాతంగా ఉత్పాదకత నమోదైందన్నారు. కాగా అధికార, ప్రతిపక్షాల నుంచి 2,300 ప్రశ్నలు అడిగారు.

సింగరేణి ఎన్నికల వ్యాజ్యం కొట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సింగరేణి కాలరీస్ కార్మిక గుర్తింపు సంఘ ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ సింగరేణి యాజమాన్యం దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేస్తూ గురువారం తీర్పు చెప్పింది. ఎన్నికల వాయిదా కోసం రెండోసారి హైకోర్టుకు వచ్చిన యాజమాన్య ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికలను నిర్వహించాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. కేంద్ర కార్మిక శాఖ ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసి ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించిందని గుర్తు చేసింది. ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయనీ, ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా రెడీ చేయడంతోపాటు నామినేషన్ల ప్రక్రియ కూడా జరిగిందని చెప్పింది. గతంలో హైకోర్టు ఆదేశించిన మేరకు ఈ నెల 27 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ యాజమాన్యం దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానాలకు ఆస్కారం ఉందని గుర్తు చేసింది. హైకోర్టు గత అక్టోబర్‌లో జారీ చేసిన ఆదేశాల తర్వాత కేంద్ర కార్మిక శాఖ ముసాయిదా ఓటర్ల జాబితా, ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించి విషయం విదితమే.

టాయిలెట్స్ నిర్మాణాలు విధానపరమైనవి కాదు

జూనియర్ కళాశాలల్లో టాయిలెట్ల నిర్మాణం, శానిటరీ నాప్కిన్ల వెండింగ్ మిషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం మార్పునకు సంబంధం ఏంటని ప్రభుత్వాన్ని హైకోర్టు నిలదీసింది. భారీ ప్రాజెక్టులకు సంబంధించిన వ్యవహారం కాదని గుర్తు చేసింది. మరుగుదొడ్ల నిర్మాణానికి, ప్రభుత్వ మార్పునకు ఎలాంటి సంబంధం లేదని చెప్పింది. మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంత సమయం తీసుకుంటారని ప్రశ్నించింది. ఏకంగా 20 ఏండ్లు కావాలా? అని నిలదీసింది. మూడు మాసాల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించింది. విచారణను ఫిబ్రవరి 24కు వాయిదా వేస్తున్నట్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ప్రకటించింది. సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 700 మంది బాలికలకు ఒకటే టాయిలెట్ అని పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు పిల్‌గా పరిగణించి గురువారం విచారణ చేపట్టింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం ఏ దశలో ఉందని ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించగా, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందనీ, కొంత సమయం కావాలని కోరారు. ప్రభుత్వం మారిందని కోర్టు ఆదేశాలను పట్టించుకోరా? అని ప్రశ్నించింది. హిమాయత్‌సాగర్, హుస్సేన్‌సాగర్ రిజర్వాయర్లకు సంబంధించిన జీవో 111కు ప్రభుత్వం వెసులుబాటు కల్పన ఆదేశాలను సవాల్ చేసిన వ్యాజ్యంలో కూడా ప్రభుత్వం మారిందనీ, గడువు కావాలని ప్రభుత్వ ప్లీడర్ చెప్పారు. దీనిపై హైకోర్టు అసహనాన్ని వ్యక్తం చేసింది. అన్ని కేసులకు ఇదే తరహా అభ్యర్థన సరికాదని వ్యాఖ్యానించింది. .

కాళేశ్వరంపై విచారణ వాయిదా

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో దర్యాప్తు చేయించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లో వాదనలను హైకోర్టు వచ్చే వారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్ కుంగుబాటుకు కారకులెవరో తేల్చేందుకు.. సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును సీబీఐకి బదిలీ చేయాలని కోరుతూ కాంగ్రెస్ నేత జి.నిరంజన్ పిల్ వేశారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.86 వేల కోట్ల సేకరణ వ్యవహారంపై కూడా సీబీఐ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ)లతో దర్యాప్తునకు ఉత్తర్వులు ఇవ్వాలని కూడా కోరారు. వినతి పత్రం రాష్ట్రపతికి ఇవ్వడంలో ఔచిత్యం ఏమిటో చెప్పాలని పిటిషనర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

వాణిజ్య భవన నిర్మాణంపై వివరణ ఇవ్వండి

నందగిరి హిల్స్‌లోని ప్లాట్ నెం.ఒకటిలో వాణిజ్య భవన నిర్మాణ వ్యవహారానికి చెందిన వివరాలివ్వాలని జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. వారిద్దరితోపాటు నిర్మాణ సంస్థ నెట్ నెట్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్‌కు నోటీసులిచ్చింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. 'జూబ్లీహిల్స్‌లో భాగమైన నందగిరి హిల్స్‌లోని ప్లాట్ నంబర్ 1లో నెట్ నెట్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ అక్రమంగా భారీ బహుళ వాణిజ్య నిర్మాణాన్ని చేపడుతున్నారంటూ నందగిరిహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పిల్ దాఖలు చేసింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. పార్కు దగ్గర భారీ నిర్మాణాలు చేయడం వన్యప్రాణులకు ముప్పు ఉంటుందని పిటిషనర్ వాదన.


విదేశీ నిధుల కేసులో ఆమ్నెస్టీ ఇండియాపై సీబీఐ అనుబంధ చార్జిషీట్



న్యూఢిల్లీ : విదేశీ నిధుల నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలపై మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా, దాని మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకర్ పటేల్, మరో ఆరుగురు వ్యక్తులు, సంస్థలపై సీబీఐ అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ జాబితాలో పటేల్‌తో పాటు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, ఇండియన్స్ ఫర్ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ట్రస్ట్, ఏఐఐపీఎల్ మాజీ డైరెక్టర్లు శోభా మథాయ్, నందిని ఆనంద్ బసప్ప, మినార్ వాసుదేయో పింపుల్, ఏఐఐపీఎల్ ఆపరేషన్స్ హెడ్ మోహన్ ప్రేమానంద ముండ్కూర్, దాని అధీకృత సంతకందారు రాజ్ కిషలు ఉన్నారు. నిందితులపై ఐపీసీలోని సెక్షన్ 120బి, విదేశీ కాంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) చట్టం, 2010లోని నిబంధనల ప్రకారం సీబీఐ అభియోగాలు మోపింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్.. యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి విదేశీ విరాళాలను స్వీకరించడానికి ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా ఫౌండేషన్ ట్రస్ట్‌కు 2011-12లో అనుమతి లభించిందని సీబీఐ తెలిపింది. అయితే, భద్రతా ఏజెన్సీల నుంచి ప్రతికూల ఇన్‌పుట్‌ల కారణంగా అనుమతి రద్దయ్యింది. భారత్‌లోని లాభాపేక్ష లేని సంస్థలు విదేశీ నిధులను స్వీకరించాలంటే అవి తప్పనిసరిగా విదేశీ కాంట్రిబ్యూషన్ (నియంత్రణ) చట్టం కింద నమోదు చేయబడాలి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా.. భారత, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నిలుస్తుందని తెలిపింది.

ఎలాంటి ఆధారమూ లేదు

- గౌతమ్ నవ్‌లఖా ఉగ్రవాద చర్యకు పాల్పడ్డారన్న ఆరోపణలపై బాంబే హైకోర్టు



ముంబయి : చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (ఉపా) నిర్వచించిన విధంగా సామాజిక కార్యకర్త, పాత్రికేయుడు గౌతమ్ నవ్‌లఖా ఉగ్రవాద చర్యకు పాల్పడ్డారని సూచించడానికి ఎలాంటి ఆధారమూ లేదని బాంబే హైకోర్టు తెలిపింది. లక్ష రూపాయల పూచీకత్తుపై నవ్‌లఖా బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తులు జస్టిస్ ఎ.ఎస్ గడ్కరీ, జస్టిస్ ఎస్.జి డిగేలతో కూడిన డివిజన్ బెంచ్ అనుమతించింది. అయితే దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు జాతీయ దర్యాప్తు సంస్థను అనుమతించేందుకు కోర్టు మూడు వారాల పాటు బెయిల్ ఆర్డర్‌పై స్టే విధించింది. 2018లో పూణే సమీపంలోని ఒక గ్రామంలో జరిగిన కుల హింసకు సంబంధించిన భీమా కోరేగావ్ కేసులో నవ్‌లఖా ప్రమేయం ఉన్నదని ఆరోపణలు వచ్చాయి. హింసకు కుట్ర పన్నారన్న ఆరోపణలపై అరెస్టయిన 16 మందిలో ఆయన కూడా ఉన్నారు. నవ్‌లఖాకు సంబంధించినంత వరకు సహనిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న పత్రాలు, లేఖలు, ఇతర సాక్ష్యాలని హైకోర్టు బెయిల్ ఆర్డర్‌లో పేర్కొన్నది. ప్రాథమికంగా ఆయన (లవ్‌నఖా)కుట్రదారుడని చెప్పలేమని అందులో స్పష్టం చేసింది. 2018 ఆగస్టులో అరెస్టయిన నవ్‌లఖాను గతేడాది నవంబర్ 19న రిటైర్ అయిన జస్టిస్ కె. ఎం జోసెఫ్ నేతృత్వంలోని ధర్మాసనం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గృహనిర్బంధంలో ఉంచింది. అనారోగ్యం, జైలులో సౌకర్యాలు సరిగా లేకపోవడంతో జైలు నుంచి తరలించాలని కోరుతూ నవ్‌లఖా పిటిషన్ దాఖలు చేసిన తర్వాత కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

తమిళనాడు మంత్రికి మూడేండ్ల జైలు శిక్ష



- ఆయన భార్యకు కూడా..
- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మద్రాస్ హైకోర్టు ఆదేశాలు

చెన్నై : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తమిళనాడు మంత్రి కె.పొన్ముడి, ఆయన భార్య పి. విశాలాక్షికి మద్రాస్ హైకోర్టు మూడేండ్ల జైలు శిక్ష విధించింది. రూ. 50 లక్షల జరిమానా చెల్లించాలని కూడా ఆదేశించింది. ఆ మొత్తాన్ని చెల్లించకపోతే మరో ఆరు నెలలు జైలులో ఉండాల్సి ఉంటుందని జస్టిస్ జి. జయచంద్రన్ ఆదేశించారు. అయితే దోషులు సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకునేందుకు వీలుగా కోర్టు శిక్షను 30 రోజుల పాటు సస్పెండ్ చేసింది. పొన్ముడి దోషిగా నిర్ధారించబడిన కారణంగా శాసనసభ సభ్యునిగా అనర్హుడయ్యాడు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష పడిన శాసనసభ్యుడు దోషిగా నిర్ధారించబడిన తేదీ నుంచి శిక్షను పూర్తి చేసిన ఆరేండ్ల వరకు అనర్హుడిగా పరిగణించబడతాడు.

హైకోర్టు పొన్ముడి, విశాలాక్షిలను దోషులుగా నిర్ధారించింది. వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ ప్రత్యేక కోర్టు 2016లో ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. న్యాయమూర్తి జయచంద్రన్ నిర్దోషిగా విడుదల చేసిన ఉత్తర్వు స్పష్టంగా తప్పు అనీ, నిస్సందేహంగా నిలకడలేనిదని అన్నారు.

పొన్ముడి, విశాలాక్షిపై తమిళనాడు డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ 2011లో కేసు నమోదు చేసింది. ఈ ఆరోపణలు 2006 ఏప్రిల్ 13 నుంచి 2010, మే 13 మధ్య కాలంలో, పొన్ముడి రాష్ట్ర ఉన్నత విద్య, గనుల శాఖ మంత్రిగా ఉన్న కాలానికి సంబంధించినవి. మంత్రి, ఆయన భార్య రూ. 1.72 కోట్ల అక్రమాస్తులు కూడబెట్టారని దర్యాప్తు సంస్థ పేర్కొన్నది. మంత్రి అరెస్టు తమిళనాడు రాజకీయాల్లో చర్చకు దారి తీస్తున్నది. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో 'ఇండియా' కూటమి మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డీఎంకేను ఇరుకులో పెట్టే చర్యలో భాగమే మంత్రి అరెస్టని విశ్లేషకులు, డీఎంకే నాయకులు అంటున్నారు.

భాషాపండిత వ్యవస్థను రద్దు చేయాలి : ఆర్‌యూపీపీటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దశాబ్దాలుగా పదోన్నతుల్లేక ఒకే స్థాయిలో సేవలందిస్తున్న భాషా పండిత వ్యవస్థను రద్దు చేయాలని ఆర్‌యూపీపీటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి కాంతికృష్ణ కలిసి వినతిపత్రం సమర్పించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని కోరారు.